

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఒంగోలు : fb.com/vaartha
PUBLISHED FROM ONGOLE, VIJAYAWADA, NELLORE, TIRUPATHI, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, WARANGAL, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
22-4-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 81, పేజీలు : 12 వెల : 6.50


## గోద్రా రైలు దగ్ధం కేసులో 8మందికి బెయిలు
5లో

## బ్రిటన్ ఉప ప్రధాని డొమినిక్ రాబ్ రాజీనామా

# ఆ 40 కోట్లు.. ఎవరికెంత?



### దస్తగిరి చెబుతున్నది నిజమేనా అని అవినాష్‌ను ప్రశ్నించిన సిబిఐ
### మూడవ రోజు కొనసాగిన విచారణ
### భాస్కర్ రెడ్డి, ఉదయ్‌ల సమక్షంలో ఆరుగంటలు ప్రశ్నల వర్షం

**హైదరాబాద్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** ఉమ్మడి ఎపిలో సంచలనం రేపిన మాజీ మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో హైదరాబాద్ కేంద్రంగా సాగుతున్న సి బిఐ విచారణ వేగం పుంజుకుంది. ఈ కేసులో అనుమానితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డిని వరుసగా మూడవ రోజు సిబిఐ అధికారులు ఆరు గంటలపాటు విచారించారు. ఇప్పటికే బుధ, గురువారాల్లో అవినాష్ రెడ్డిని విచారించిన సిబిఐ తాజా విచారణలో భాగంగా ఉదయం పది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగించారు. ఇదే సమయంలో ఈ కేసులో ఇప్పటికే అరెస్టయి చంచల్‌గూడ జైల్లో రిమాండు ఖైదీలుగా వున్న అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి, వీరి ముఖ్యఅనుచరుడు ఉదయ్ కుమార్‌రెడ్డిలను సిబిఐ అధికారులు చంచల్ గూడ జైలు నుంచి కస్టడీలోకి తీసుకుని ఆరు గంటలకు పైగా విచారించారు. అవినాష్ రెడ్డిని ఈ నెల 25వ తేదీ వరకు నిత్యం విచారించేందుకు సిబిఐ అధికారులు హైకోర్టు నుంచి అనుమతి పొందడం తెలిసిందే. ఇదే ≫2

# ఆదాయ వృద్ధికి మెరుగైన చర్యలు



### గత ఆర్థిక సంవత్సరంలో వాణిజ్యపన్నుల ఆదాయం రూ.51,481 కోట్లు
### ఆదాయ రంగాల్లో మానవ ప్రమేయం తగ్గాలి: సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి ఆదాయాన్ని అందించే శాఖలల్లో మెరుగైన విధానాలను అమలు చేయాలని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు.ఆయా శాఖల్లో ఆదాయవృద్ధి విధానాలు పటిష్టంగా ఉండేందుకు వీలుగా మానవ ప్రమేయాన్ని తగ్గించి,అత్యాధునిక సాంకేతికపరిజ్ఞానం ద్వారా సేవలను వినియోగించాలన్నారు.ఏపీ సీఎం జగన్ తన క్యాంపు కార్యాలయంలో ఆదాయాన్ని అర్జించే శాఖలతో సమీక్షను శుక్రవారం నిర్వహించారు. వినూత్న విధానాలను అనుసరించడం ద్వారా గడిచిన ఆర్థిక సంవత్సరం(2022-23)లో ఎంత మేరకు లక్ష్యాలను సాధించామో వివిధ శాఖల అధికారుల నుంచి వివరాలు తీసుకున్నారు. ఈ ఆర్థిక సంవత్సరం(2023-24)లో నిర్దేశించుకున్న లక్ష్యాలను అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.గత ఏడాదితో పోలిస్తే వాణిజ్యపన్నుల ఆదాయ వృద్ధిలో ఏపీ మెరుగైన పనితీరు కన్పర్చినట్లు తెలిపారు. కర్ణాటక, మహారాష్ట్రల కంటే మెరుగైన స్థానంలో ఏపీ ఉందన్నారు,గత ఏడాదితో పోలిస్తే కర్ణాటకలో 27.51శాతం, మహారాష్ట్రలో 24.4శాతం,ఆంధ్రప్రదేశ్‌లో 25,29శాతం వృద్ధి సాధించిందన్నారు.2022-23లో రాష్ట్రంలో వాణిజ్యపన్నుల ఆదాయం రూ.51,481 కోట్లు,93.24 శాతం లక్ష్యాన్ని చేరుకున్నట్లు వెల్లడించారు.ఈ ఆర్థిక సంవత్సరంలో అంటే 2023-24లో రూ.60,191కోట్లు లక్ష్యంగా పెట్టుకున్నామని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.లీకేజీలను అరికట్టి, సమగ్ర పర్యవేక్షణల ద్వారా లక్ష్యాలను సాధించాలన్న సీఎం జగన్ ఆదేశాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.డేటా అనలిటిక్స్,ఆటోమేషన్‌శాఖలతో సమన్వయం, ఎగవేతల పట్ల అప్రమత్తత,సమర్ధత పెంచుకునే పద్ధతుల ద్వారా పనితీరును మెరుగుపర్చుకుంటున్నట్లు అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.యంత్రాంగంలో సరైన విధానాలను అమలు చేయడం ద్వారా సమర్ధత గణనీయంఆ పెరుగుతుందని ఈ సందర్భంగా సీఎం జగన్ వ్యాఖ్యానించారు.దీని వలన లీకేజీలు అరికట్టడమే కాకుండా పన్ను చెల్లింపుదారులకు చక్కటి సేవలు అందుతాయన్నారు.తద్వారా ఆదాయాలు పెరుగుతాయన్నారు. స్టాంపులు రిజిస్ట్రేషనుల ఆదాయం వృద్ధి చెందినట్లుగా అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు.2018-19లో ఈ శాఖ ఆదాయం రూ.4725కోట్లుగా ఉందన్నారు. ఇప్పుడు అంటే 2022-23ఆర్థిక సంవత్సరం పూర్తయ్యే నాటికి రూ.8071కోట్లుకు ఆదాయం చేరినట్లు తెలిపారు.రిజిస్ట్రేషన్లు ,టౌన్ ప్లానింగ్ విభాగాలు,మండలకార్యాలయాలు, గ్రామవార్డు సచివా లయాల సహా ఇతర చోట్లకూడా ఎక్కడా కుడా అవినీతికి ఆస్కారం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ ఆదేశించారు. సేవలు అందించడంలో అత్యంత పారదర్శకత ఉండాలన్నారు.ఎవరికి ఫిర్యాదు చేయాలన్న దానిపై ఏసీబీ నెంబర్లను ఆయా కార్యాలయాల్లో ప్రముఖంగా కనిపించేలా హోర్డింగ్స్ ఉంచాలన్నారు.మానవ ప్రమేయం తగ్గించి పారదర్శకతను పెంచే సాంకేతిక విధానాలపై అధ్యయనం చేసి వాటిని అమలులోకి తీసుకురావడంపై ≫2

# సిఫార్సు లేఖలతో ఓ ఎమ్మెల్సీ 'వ్యాపారం'

### ఆరు విఐపి బ్రేక్ టిక్కెట్లకు రూ.1.05 లక్షలు వసూలు
### ఏలూరు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, పిఎ, డ్రైవర్‌పై ఛీటింగ్ కేసు

**తిరుమల,ఏప్రిల్ 21 ప్రభాతవార్తప్రతినిధి:** బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధిగా ఉంటూ అనుచరులు, బంధువులు, ఇతరవర్గాల వారికి సేవాభావంతో ఏడు కొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి సిఫార్సు లేఖలు జారీచేయాల్సిన ఆయన ఏకంగా దేవుని పేరుతో వ్యాపారాలు చేస్తూ టిటిడి విజిలెన్స్‌కు అడ్డంగా దొరికిపోయారు. స్వయంగా తానే దర్శనానికి వస్తున్నట్లు తన పిఎ ద్వారా విఐపి బ్రేక్ దర్శనానికి 10మందికి సిఫార్సు లేఖ ఇచ్చి మంజూరైన టిక్కెట్లను ఆధార్‌కార్డు మార్ఫింగ్‌చేసి శుక్రవారం ఉదయం ప్రోటోకాల్ బ్రేక్‌లో వేరే భక్తులకు దర్శనం చేయించడంతో దొరికిపోయాడు. ఆయన ఏకంగా ఈనెలలోనే 19 సిఫార్సు లేఖలు ఇతర రాష్ట్రాలకు చెందిన భక్తులకు ఎక్కువగా జారీ అయిన లేఖలతో అనుచరులే దళారులుగా మారారనేది వెల్లడైంది. దీనికి సంబంధించి టిటిడి విజిలెన్స్ వింగ్, తిరుమల 2టౌన్ పోలీసులు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి.

తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలు చేయిస్తామని దళారులు భక్తులను ఏమార్చడం ఒకవైపు అయితే తమకు కావలసినవారికి, అనుచరులకు దేవుని దర్శనం చేయించాల్సిన ఎమ్మెల్సీ ఏకంగా దర్శనాలు దందా నడుపుతున్నాడు. ఒకనెల రోజుల్లోనే 19 సిఫార్సు లేఖలు ఆ ఎమ్మెల్సీ ఇతర రాష్ట్రాలకు చెందిన భక్తులకు ఇవ్వడం, తాజాగా శుక్రవారం ఉదయం పదిమంది భక్తులకు విఐపి బ్రేక్ దర్శనాల పేరుతో స్వయంగా వెంట తీసుకువచ్చిన ఎమ్మెల్సీ షేక్ షబ్జీ ఆధార్‌కార్డుల మార్ఫింగ్‌తో విఐపి బ్రేక్‌దర్శనం చేయించి 1.05లక్షల రూపాయలు తీసుకున్నట్లు టిటిడి విజిలెన్స్ వింగ్ అధికారులు గుర్తించారు. భక్తుల నుంచి ఫిర్యాదుతో విజిలెన్స్ వింగ్ అధికారులు ఎమ్మెల్సీని అదుపులోకి తీసుకుని తదుపరి సమగ్రదర్యాప్తునకు తిరుమల 2టౌన్ పోలీసులకు అప్పగించారు. సిఫార్సు లేఖలపై దర్శనాలు చేయించడం వెనుక అనుమానం రావడంతో తిరుమలలోని అదనపు ఇఒ కార్యాలయం సిబ్బంది ఫిర్యాదుపై విజిలెన్స్ వింగ్ అధికారులు ఈ అక్రమాల గుట్టును రట్టుచేశారు. 2021లో ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా షేక్‌షబ్జీ గెలిచారు. ఆయన ఏకంగా తిరుమల వెంకన్న దర్శనాలకు సంబంధించి కల్పించిన కోటాను వినియోగించుకునేందుకు తిరుపతిలో వేణుగోపాల్ అనే పిఎను, కారుడ్రైవర్ దేగరాజును నియమించుకున్నారు. ఆయనకు సంబంధించిన దర్శన సిఫార్సు లేఖలను వీరిద్దరే నిర్వహిస్తున్నారు. ఇలా ఏకంగా ఎమ్మెల్సీ షేక్‌షబ్జీ పేరున దర్శనాలకు సిఫార్సు లేఖలు వీరిద్దరే వ్యాపారం సాగించడం మొదలుపెట్టాడు. ఇప్పటికే నెలరోజుల వ్యవధిలో 19 సిఫార్సు లేఖులు భక్తులకు ఇచ్చినట్లు టిటిడి వద్ద సమాచారం ఉంది. ఇదే నేపథ్యంలో గురువారం ఉదయం కూడా తిరుమలకు చేరుకుని తనపేరుపై శుక్రవారం ప్రోటోకాల్ విఐపి బ్రేక్ దర్శనాలకు దరఖాస్తుచేశాడు. ఆయన వ్యక్తిగతంగా హాజరవుతుండటంతో టిటిడి అధికారులు కూడా విఐపి బ్రేక్ దర్శన టిక్కెట్లు జారీ చేశారు.ఈ టిక్కెట్లతో ఎమ్మెల్సీ కర్ణాటక బెంగుళూరుకు చెందిన భక్తులు రవీంద్ర మరో9మంది పేరున ఆధార్‌కార్డులతో విఐపి బ్రేక్ దర్శ ≫2

# పిఎస్ఎల్‌వి సి-55 రాకెట్ ప్రయోగం నేడే



రాకెట్ శీర్షభాగంలో అమర్చిన ఉపగ్రహాలు

### ఒక్క నిమిషం ఆలస్యంగా కౌంట్‌డౌన్ ప్రారంభం
### ఇక నెలకో పిఎస్ఎల్‌వి రాకెట్ ప్రయోగం : సోమనాథ్

**శ్రీహరికోట (తడ), ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో భారత శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు సరికొత్త పరిశోధనలు, ప్రయోగాలు చేస్తున్నారు. తాజాగా పిఎస్ఎల్‌వి రాకెట్‌ను వడివడిగా అనుసంధానం చేసి సమయం ఆదా చేసుకునేందుకు షార్‌లో మరో సౌకర్యాన్ని నిర్మించుకున్నారు. అక్కడ అనుసంధానం చేసిన రాకెట్‌లోని రెండు దశలను ప్రయోగ వేదికపైకి చేర్చి నాలుగు దశల పిఎస్ఎల్‌వి సి-55 రాకెట్‌ను రూపొందించుకున్నారు. ఈ రాకెట్ ప్రయోగం శనివారం మధ్యాహ్నం 2.20 గంటలకు జరగనుంది. శుక్రవారం మధ్యాహ్నం 12.50గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించారు. ముందుగా అనుకున్న దానికి ఒక్క నిమిషం ఆలస్యంగా కౌంట్‌డౌన్ ప్రారంభం కావడంతో ఇరవై ఐదున్నర గంటల కౌం ≫2

# 1 నుంచి రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ బంద్!

**విజయవాడ,ఏప్రిల్21,ప్రభాతవార్తప్రతినిధి:** బిల్లుల బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ ఏపీలో ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్‌లోని ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలు నిర్ణయించాయి.తమకు రావాల్సిన సుమారు రూ.2వేల కోట్లు బిల్లులు చెల్లించనిదే ఆరోగ్యశ్రీ సేవలు కొనసాగించమని నెట్‌వర్క్ ఆస్పత్రుల యాజమాన్యాలు ప్రభుత్వానికి తెలిపినట్లు సమాచారం.ఈ మాసాంతానికి కల్లా తమ బిల్లుల చెల్లింపు అంశాన్ని పరిష్కరించకుంటే సేవలు నిలిపివేస్తామని ప్రకటించాయి.మే 1 నుంచి సేవలను కొనసాగించలేమని నెట్‌వర్క్ ఆస్పత్రుల యాజమాన్యాల సంఘం ఆరోగ్యశ్రీ సీఈవోకు లేఖను పంపించింది.భారీగా బకాయిలు పేరుకుని పోవడం వలన తాము సేవలను అందించడం కష్టమవుతుందని యాజమాన్యాల సంఘం తన లేఖలో తెలిపింది. ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు ప్రభుత్వం ఉచిత సేవలు అందిస్తుంది. వారి కేన్సర,బోన్‌మ్యారో తదితర సంక్లిష్ట వ్యాధులతో సహా ఇబ్బందులు ఏర్పడిన సందర్భంలో నెట్‌వర్క్ ఆస్పత్రుల ద్వారా ప్రభుత్వం వారికి వైద్యం అందిస్తోంది.అందుకయ్యే ఖర్చును ప్రభుత్వం నెట్‌వర్క్ ఆస్పత్రులకు చెల్లిస్తోంది. అలా చెల్లించాల్సిన బిల్లులు భారీగా ప్రభుత్వం తమకు పడిందని నెట్‌వర్క్ ఆస్పత్రుల యాజమాన్యాల అభియోగం.

## బిజెపిలో చేరిన తులసి రామ చంద్ర ప్రభు
2లో

# రైతు ఉత్పత్తులకు అంతర్జాతీయ ఖ్యాతి తెస్తా

### పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతును రారాజు చేస్తా
### రైతుల ఆత్మీయ సమావేశంలో చంద్రబాబు




**ఒంగోలు, ప్రభాతవార్తప్రతినిధి:** రైతు బిడ్డగా రైతాంగం కోసం నిరంతరం శ్రమిస్తున్నానని, రైతును రారాజుగా చేసే సాకారం రానున్న రోజుల్లో సాఫల్యం కానుందని టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు తెలిపారు. చంద్రబాబునాయుడు మూడో రోజు పర్యటనలో భాగంగా రైతులతో శక్రవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. రైతులను ఉద్దేశించి చంద్రబాబు మాట్లాడుతూ గ్రామాన్ని ప్రప ంచానికి అనుసంధానం చేయడం ద్వారా రైతులు పండించే ఉత్పత్తులను ఈ ట్రేడింగ్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా అమ్ముకోవచ్చని అన్నారు. వ్యవ సాయ రంగంలో సాంకేతికను ఉపయోగించుకుని నాణ్యమైన ఉత్పత్తులను పండించే విధంగా చేస్తానని అన్నారు. భూసార పరీక్షల ద్వారా నేల స్వభావం ఆధారంగా పంటలు సాగు చేసి తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించే విధంగా పంటలను సాగు చేయడం జరుగుతుందన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని అమలు చేసేందుకు రాష్ట్రంలో రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించామని అన్నారు. మహారాష్ట్ర నుంచి సుభాష్‌పాలేకర్‌ను పిలిపించి రైతులకు ఉపయో గపడే సలహాలు, సూచనలు ఇప్పించామని అన్నారు. రైతు సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాను కాబట్టే నీటి వసతి కల్పించడమే ప్రధాన ఉద్దేశంగా భావించి నదుల అనుసంధానానికి శ్రీకారం చుట్టామన్నారు. వ్యవ సాయ రంగంలో ఆధునీకరణ కోసం స్ప్రింకర్లు, ట్రాక్టర్లు, ఇతరత్ర యంత్ర పరికరాలు సబ్సిడీపై అందించామని అన్నారు. రైతులు తమ ఉత్పత్తులను నిల్వ చేసుకోవడానికి కోల్డ్ స్టోరేజీలను ఏర్పాటు చేశామన్నారు. యాప్‌ల సాయంతో ట్యాక్సీలు, బైక్‌లను బుక్ చేసుకుని సురక్షితంగా గమ్యస్థానాలకు చేరినట్టే రైతులు కూడా వారు పండించే ఉత్పత్తులను మార్కెట్ చేసుకోవడానికి మంచి ధరకు అమ్ముకోవడానికి కొనుగోలు దారులతో నేరుగా కనెక్ట్ కావచ్చన్నారు. విచక్షణ రహితంగా పురుగుమందులను వాడకం వలన రైతులు నష్టపో తున్నారని,ఆవేదన వ్యక్తం చేశారు. 25ఏళ్లలోనే ప్రపంచంలోనే ఎక్కువ మంది కోటీశ్వరులు ఉండే నగరంగా హైద రబాద్ మారిందంటే టీడీపీ ముందుచూపేనని అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి ఆ నమ్మకాన్ని ఒమ్ము చేశారని అన్నారు. పంటల భీమా సొమ్ముకట్టకుండా కట్టానని అసెంబ్లీలోనే అబద్దాలు చెప్పాడని అన్నారు. మొట్టమొ దటి సారిగా రైతుల కోసం అసెంబ్లీలో పోడియం వద్ద నేలపై కూర్చున్నానని అన్నారు. పంటల భీమా సొమ్ము కట్టని ప్రభుత్వ డొల్లతనాన్ని బయటపెట్టానని అన్నారు. జగన్ నోరు విప్పితే అబ్దదమని, ఎవరైనా ప్రశ్నిస్తే దౌర్జన్యమేనని అన్నారు. రాష్ట్రంపై రూ.10లక్షల కోట్లు అప్పు ఉందని, అది అంతా జగన్‌మోహన్‌రెడ్డో, నేనో తీర్చమని, అదంతా మీపై భారం పడి తీర్చాల్సి ఉంటుందని అన్నారు. సమాజం, రాష్ట్రంశాశ్వితం అనే ఆలోచనలేనివ్యక్తి జగన్ అని అందుకే అన్ని వర్గాల ప్రజలు బాధపడుతున్నా రని అన్నారు. వివిధ రైతుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. తొలుత మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు చంద్రబాబుతో ఫొటో దిగే పక్రియ నిర్వహించారు.

## ఐఐటి మద్రాసులో మహారాష్ట్ర విద్యార్థి ఆత్మహత్య
5లో






రిజిస్ట్రేషన్‌శాఖలో నూతన విధానాల వివరణాత్మక పత్రాన్ని శుక్రవారం ఆవిష్కరిస్తున్న సీఎం జగన్. చిత్రంలో మంత్రులు, అధికారులు తదితరులు

# ఆ 40 కోట్లు..ఎవరికెంత?

>> సమంలో భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డి లను ఈ నెల 19వ తేదీ నుంచి 24వ తేదీ వరకు ఆరు రోజుల పాటు కస్టడీలోకి తీసుకుని విచారిం చేందుకు సిబిఐ హైకోర్టు నుంచి అనుమతి పొంద డం విదితమే. మూడవ రోజు విచారణ కూడా వై.ఎస్ వివేకా హత్యలో సాక్షాలు, ఆధారాలు ఎం దుకు చెరిపేశారు? వివేకా హత్యకు గురైతే గుండ పోటుగా ఎందుకు ప్రచారం చేశారు? దీనివల్ల మీకు కలిగిన ప్రయోజనం ఏమిటీ? ఈ కేసులో 40 కోట్ల రూపాయల సుఫారి ఇస్తానన్నది నిజమా కాదా? ఇందులో కొంతమేర నిందితులకు ముట్టిన విష యం అవునా? కాదా? అప్రూవర్‌గా మారిన దస్తగిరి చెబుతున్నదానిపై మీ వివరణ ఏమిటీ? దస్తగిరి చెబుతున్నదంతా అబద్ధమని ఎలా అంటారు? అని సిబిఐ అధికారులు ముగ్గురిని ప్రశ్నించారని సమా చారం. వివేకానంద రెడ్డిని హత్య చేసేందుకు 40 కోట్ల రూపాయల డీల్ కుదిరిందని దస్తగిరి చెబు తున్న దాంట్లో నిజాలు ఎంతవరకు వున్నాయి? ఈ నిధులు ఎవరు సమకూర్చారు ? ఇందులో ఎవరి వాటా ఎంత వరకు వుంది? అనే అంశాలపై సిబిఐ ముగ్గురిని ప్రశ్నిం చిందని తెలిసింది. వివేకా హత్య కేసులో కీలక నిందితుడైన సునీల్ యాదవ్‌కు కోటి రూపాయలు బదిలీ చేసింది ఎవరు? ఈ డబ్బులు అప్పటికప్పుడు ఎవరు సమ కూర్చారు? అని సిబిఐ అధికారులు అవినాష్ రెడ్డితో పాటు భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలను ప్రశ్నించారని సమా చారం. వివేకా హత్య జరిగిన రోజున భాస్కర్ రెడ్డి రెండు సెల్‌ఫోన్లు ఎందుకు స్విచాఫ్ చేశారు? దీని వెనుక గల కారణాలు ఏమిటీ? అని సిబిఐ అధికా రులు భాస్కర్ రెడ్డితో పాటు ఉదయ్ కుమార్ రెడ్డిని ప్రశ్నించినట్లు సమాచారం. దీంతో పాటు వివేకా హత్య జరిగిన ముందు రోజున శివశంకర్ రెడ్డి, ఎర్ర గంగిరెడ్డి, ఉమాశంకర్ రెడ్డిలు, సునీల్ యాదవ్‌లు మీ ఇంట్లో ఎందుకు వున్నారు...? అనే విషయాలపై అవినాష్ రెడ్డితో, భాస్కర్ రెడ్డిలను సిబిఐ అధికారులు ప్రశ్నించి నట్లు తెలిసింది. వివేకా హత్య కేసులో ఉదయ్ కుమార్ రెడ్డి తో మీకున్న సంబంధాలు ఏమిటీ? ఈ క్రమంలో అవినాష్ రెడ్డిని విచారించిన సమయంలో ఆయన వెల్లడిం చిన సమాచారం ఆధారంగా భాస్కర్ రెడ్డి, ఉదయ్ కు మార్ రెడ్డిలను సిబిఐ అధికారులు ప్రశ్నించారు. సిబిఐ అధికారుల విచారణలో వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడుగా అప్రూ వర్‌గా మారిన దస్తగిరి వాంగ్మూ లంపైనే అధికారులు ప్రశ్నలు సంధించినట్లు తెలిసింది. వివేకా హత్యకు గురికాగా ఆయన గుండెపోటుతో మరణించినట్లు ఎందుకు అబద్ధం చెప్పాల్సి వచ్చిందని అవినాష్ రెడ్డితో పాటు భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలను సిబిఐ అధికారులు పదే పదే ప్రశ్నించారని తెలిసింది.

కాగా విచారణ తరువాత అవినాష్ రెడ్డి సాయంత్రం నాలుగు గంటల తరువాత జూబ్లీహిల్స్‌లోని తన ఇంటికి వెళ్లిపోయారు. కాగా అప్పటి వరకు సిబిఐ కస్టడీలో వున్న భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలను వైద్య పరీక్షల తరువాత తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా అవినాష్ రెడ్డిని శనివారం నాడు సిబిఐ అధికారులు విచారణ చేస్తారా ? లేదా? అనేది తేలాల్సి వుంది. దీనిపై శుక్రవారం రాత్రి సమాచారం ఇస్తామని సిబిఐ అధికారులు అవినాష్ రెడ్డికి సమాచారం అందించారు. అయితే చంచల్‌గూడ జైల్లో వున్న భాస్కర్ రెడ్డి, ఉదయ్‌కుమార్ రెడ్డిల విచారణ మాత్రం యధావిధిగా కొనసాగుతుందని సిబిఐ అధికారులు చెబుతున్నారు.

# ఆదాయ వృద్ధికి మెరుగైన చర్యలు

>> అధికారులను ఆదేశించారు. 2018-19తో పోలిస్తే 2022-23లో 12.61శాతం లిక్కరు వినియోగం తగ్గినట్లు అధికారులు సీఎం జగన్ దృష్టికి తీసుకుని వెళ్ళారు. 2018-19లో 384.3 లక్షల కేసుల లిక్కర్‌ను రాష్ట్రంలో వినియోగిస్తే, 2022-23లో 335.9లక్షలు కేసుల లిక్కరు వినియోగిస్తున్నట్లు వెల్లడించారు. 2018-19లో 277.1లక్షల కేసుల బీరును వినియోగిస్తే, 2022-23లో 116.7లక్షల కేసుల బీరు మాత్రమే విని యోగించినట్లు తెలిపారు. 2018-19తో పోలిస్తే 2022-23లో 57.87శాతం తక్కువగా బీరు విని యోగించినట్లు అధికారులు సీఎం జగన్‌కు వివరిం చారు. ఇది మంచి ఫలితమని సీఎం వ్యాఖ్యానిస్తూ డ్రగ్స్, మత్తు పదార్థాలను నివారించడానికి, వాటి పం పిణీ అడ్డుకోవడానికి అధికారులు పూర్తి స్థా యిలో దృష్టి పెట్టాలన్నారు. విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, ఇతర విద్యాసంస్థల దగ్గర కచ్చితంగా టోల్‌ఫ్రీ నెంబరు ఉండేలా హోర్డింగ్‌లు పెట్టాలని సీఎం జగన్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. డ్రగ్స్ నివారణ కార్యక్రమాలు, టోల్ ఫ్రీనంబర్ పనితీరుపై ప్రతి జిల్లాలో ప్రతి 15 రోజులకు ఒక పర్యాయం మాక్‌డ్రిల్ చేపట్టాలన్నారు. గనులు, ఖనిజాల శాఖలో 2022-23 సంవత్సరంలో రూ.4500కోట్లు లక్ష్యంగా పెట్టుకోగా రూ.4,756 కోట్లు ఆదాయం లభించినట్లు వివరించారు. గత ఏడాదతో పోలిస్తే 26శాతం వృద్ధి సాధించా మన్నారు. ఈ ఏడాది రూ.6వేల కోట్ల మేర ఆదాయ లక్ష్యాన్ని పెట్టుకున్నామని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. ఈ ఏడాది రూ.6వేలకోట్లు మేర ఆదాయాన్ని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రవాణాశాఖలో 2018-19లో ఆదాయం రూ. 4294.12కోట్లు ఉందన్నారు. ఈ శాఖలో 95.42 శాతం లక్ష్యాన్ని చేరుకున్నట్లు అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. 2018-19లో ఈ ఆదాయం రూ.3224.98కోట్లు ఉందన్నారు. ఇప్పటికి రవాణా శాఖలో అనుహ్యంగా వృద్ధి ఉందన్నారు. తాజా ఆర్థిక సంవత్సరంలో రవాణాశాఖ ఆదాయ లక్ష్యం రూ.6999.42కోట్లు లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. నూరు శాతం లక్ష్యాలను సాధించే దిశలో రవాణాశాఖ పనితీరును మెరుగు పరా చ్చలని అధికారులకు సీఎం జగన్ ఆదేశాలు ఇచ్చారు. ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ధరా ్మన ప్రసాదరావు, స్పెషల్ సీఎస్‌లు నీరబ్‌కుమార్, రజత్‌భార్గవ, భూగర్భగనుల శాఖ ముఖ్యకార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది,. ముఖ్యకార్యదర్శి హరీష కుమార్ గుప్తా, రవాణాశాఖ కార్యదర్శి ప్రద్యుమ్న, పీసీసీఎఫ్ వై.మధుసూదన్‌రెడ్డి, వాణిజ్యపన్నుల శాఖ కార్యదర్శి గుల్జార్, రవాణాశాఖ కమీషనర మనీష్‌కుమార్ సిన్హా, పురపాలకశాఖ కమీషనర్ రామకృష్ణ, సేల్స్ టాక్స్ స్పెషల్ కమిషనర్ అభిషిక్త్ కిశోర్, అడిషనల్ డీజీలు ఎన్.సంజయ్, రవిశంకర్ అయ్యన్నార్, ఏపీ బెవరేజెస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డి, మైన్స్ డైరెక్టర్ విజి వెంకటరెడ్డి, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో



బిఎస్ఆర్ సంస్థ పరిసరాల్లో చెలరేగుతున్న మంటలు

# రాజధానిలో భారీ అగ్ని ప్రమాదం

## బూడిదైన రూ.కోట్లు విలువ చేసే నిర్మాణ సంస్థ సామాగ్రి

**తుళ్లూరు, ఏప్రిల్21, ప్రభాతవార్త:** రాజధాని అమరావతి ప్రాంతంలో శుక్రవారం భారీ అగ్ని ప్రమాదం జరిగింది. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం అనంతవరం రెవెన్యూ పరిధిలో బీఎస్ఆర్ నిర్మాణ సంస్థ రాజధాని 6వ ప్యాకేజీ పనులకు సంబంధించిన సామాగ్రిని నిల్వ చేసారు. 20 ఎకరాల విస్తీర్ణంలో ఆరు ప్యాకేజీల సరుకుకు గత నాలుగు సంవత్స రాలుగా అక్కడే నిల్వ ఉంచారు. తేనె సేకరించేం దుకు వచ్చిన వారు నిప్పంటించారని పలువురు చెబుతుంటే.. సంస్థ సెక్యూరిటీ సిబ్బందిలోని ఓ వ్యక్తే రహదారి పక్కన ఉన్న చెత్తాచెదారం పోగు చేసి నిప్పంటిచడం వల్ల చుట్టూ ఎండుగడ్డి ఉండడంతో ఊహించని ప్రమాదం జరిగిందని పలువురు చెబుతున్నారు. అయితే సదరు సంస్థ పరిసరాల్లోకి అనుమతి లేని వ్యక్తులు వెల్లకుండా సెక్యూరిటీ సిబ్బంది కూడా ఉంది. కారణాలేమైనా నిప్పు అంటుకున్న సమయంలో గాలి వేగం, ఎండ అధికంగా ఉండడంతో మంటలు చెలరేగాయి. దీంతో పరిసరాల్లో ఉన్న పైపులు, పవర్ కేబుల్స్, అండర్‌గ్రౌండ్ కేబుల్స్‌కు మంటలు వ్యాపించాయి. ప్రమాదం జరిగిన కొంత సేపు తరువాత ఫైర్ ఇంజన్ వచ్చినప్పటికీ అదుపు చేయలేని పరిస్థితి ఉంది. ఈ ప్రమాదంలో పరిసరాల్లో ఉన్న పైపులు దాదాపుగా అగ్నికి ఆహుతయ్యాయి. వాటి విలువ రూ.కోట్లలో ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. బిఎస్ఆర్ ప్రాజెక్టు డైరెక్టర్ నారాయణ మాట్లాడుతూ ప్రమాదం జరిగినట్టు ఉదయం 10.20కి సమాచారం రాగా అగ్నిమాపక అధికారు లకు సమాచారం ఇచ్చామని.. మధ్యాహ్నం 12.00 గంటలకు ఫైర్ ఇంజన్ వచ్చిందన్నారు. ఒక్కటే ఫైర్ ఇంజన్ అవడంతో మంటలు అదుపుచేయలేక పోయామన్నారు. 20 ఎకరాల విస్తీర్ణంలో పలు ప్యాకేజీల పనులసామాగ్రి నిల్వ చేసినట్టు తెలి పారు. ప్రమాదానికి కారణాలు..ఎంత మేర నష్టం జరిగిందనేది తెలియాల్సి ఉందని స్పష్టం చేశారు.



తులసి రామచంద్రప్రభుకు బొకే ఇచ్చి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సోము వీర్రాజు

# బిజెపిలో చేరిన తులసి రామచంద్ర ప్రభు

**గుంటూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రముఖ పారిశ్రామికవేత్త, తులసి సీడ్స్ అధినేత తులసి రామ చంద్రప్రభు, యువ పారిశ్రామికవేత్త తులసి యోగీష్ చంద్ర భాజపాలో చేరారు. రాజమహేంద్రవరం భాజపా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో భాజపా అగ్రనేతల సమక్షంలో పార్టీలో చేరారు.. రాష్ట్ర భాజపా అధ్యక్షుడు సోము వీర్రాజు తులసి రామచంద్ర ప్రభుకు పార్టీ జెండా కప్పి, పులబొకే ఇచ్చి పార్టీలోకి ఆహ్వా నించారు. కార్యక్రమంలో కోర్ కమిటీ సభుయలు, కేంద్ర మంత్రి మురళీధరన్, భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి పురంధేశ్వరి, పార్టీ నాయకులు తోట రామకృష్ణ, బైరిసెట్టి మల్లికార్జునరావు, చందు సాంబశివరావు, తోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా తులసి రామచంద్రప్రభు మాట్లాడుతూ, భాజపా పాలనలో మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధిరంగంలో దూసుకుపోతోందని అన్నారు. మోడీ ఆశయాలు, ఆలోచనలా విధానాలు నచ్చి పార్టీలో చేరటమైందన్నారు. ఈసందర్భంగా పార్టీలో చేరిన తులసి రామ చంద్రప్రభును పలువురు ఘనంగా కొనియాడుతూ అభినందించారు. తులసి రామచంద్ర ప్రభు పార్టీలో చేర టం శుభపరిణామం అని అన్నారు.

# పిఎస్ఎల్‌వి సి-55 రాకెట్ ప్రయోగం నేడే

>>ట్‌డౌన్ తర్వాత శనివారం మధ్యాహ్నం 2.20 గంటలకు ఈ రాకెట్ ప్రయోగం జరగనుంది. సింగపూర్ దేశానికి చెందిన రెండు ఉపగ్రహాలతో పాటు భారత శాస్త్రవేత్తలు అంతరిక్షంలో పరిశోధనలకు అవసరమైన పిఎస్ఎల్‌వి ఆర్బిటల్ ఎక్స్‌పెరిమెంటల్ మాడ్యూల్‌ను ప్రయోగిస్తున్నారు. శ్రీహరికోటలో ఇస్రోఛైర్మన్ ఎస్. సోమనాథ్ ఆధ్వర్యాన రాకెట్ ప్రయోగ తుదిఏర్పాట్లు జరుగుతున్నాయి. సింగపూర్ దేశానికి చెందిన శాస్త్రవే త్తలు, ఇస్రోశాస్త్రవేత్తలు, న్యూస్పేస్‌ఇండియాలిమిటెడ్ ప్రతినిధులు ఈ ఏర్పాట్లలో పాలుపంచుకుంటున్నారు.

**28 నిమిషాల వ్యవధిలో:** రాకెట్ ప్రయోగం జరిగిన తర్వాత 28 నిమిషాల 23 సెకన్లకు ఉపగ్రహాలు, పిఓఇఎం ఉపకరణాలను అంతరిక్షంలో నిర్దేశించిన కక్ష్యలోకి విడిచిపెట్టాల్సి ఉంది. మొదట 741 కిలోల బరువు ఉన్న సింగపూర్‌కు చెందిన టెలియోస్-2 ఉపగ్రహాన్ని, అనంతరం 16 కిలోల బరువు ఉన్న సింగపూర్ దేశానికే చెందిన లూమినైట్-4 ఉపగ్రహాన్ని అంతరిక్ష కక్ష్యలో జారవిడవవలసి ఉంది. భూమికి 586 కిలోమీటర్ల దూరంలో 20 నిమిషాల 35 సెకన్లకు ఈ రెండు ఉపగ్రహాలు విడిచిపెట్టేలా శాస్త్రవేత్తలు గమ్యాన్ని నిర్దేశించారు. అనంతరం పిఎస్ఎల్‌వి నాల్గవ దశ కొంతమేర ప్రయాణిస్తుంది. ఈ నాలుగో దశలో పిఎస్ఎల్‌వి ఆర్బిటల్ ఎక్స్‌పెరిమెంటల్ మాడ్యూల్-2 ఉండి అందులో అమర్చిన ఏడు ఉపకరణాలు ఒక్కోచోట విడిచిపెట్టేలా ఈ ప్రయోగాన్ని నిర్దేశించారు. వీటిని కొన్ని శాస్త్రీయ ప్రయోగాలు చేయడానికి ఉపయోగిస్తారు. ఇస్రో బెల్లాట్రిక్స్ ధ్రువా స్పేస్ మరియు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రో ఫిజిక్స్ సంస్థలు ఈ ఏడు ఉపకరణాలను రూపొందించాయి. ఇవన్నీ అంతరిక్షంలో చేరేటప్పటికి 1694 సెకన్ల సమయం పడు తుందని శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ ప్రయోగ విజయం తర్వాత పిఎస్ఎల్‌వి అనుసంధాన భవనం అందు బాటులోకి వచ్చిన కారణంగా నెలకొక్క పిఎస్ఎల్‌వి రాకెట్ రూపొందించి అనుసంధానం చేసి ప్రయోగిస్తామని ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ప్రకటించారు.

# గవర్నర్ అబ్దుల్ నజీర్ రంజాన్ శుభాకాంక్షలు

**విజయవాడ,ఏప్రిల్21 ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన రంజాన్ పండుగ(ఈద్-ఉల్ -ఫితర్) సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గవర్నర్ఏపీ అబ్దుల్ నజీర్ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. రాజ్‌భవన్ నుంచి విడుదల చేసిన ఒక ప్రకటనలో గవర్నర్ అబ్దుల్‌నశీర్ ముస్లిము సోదరులందరి రంజాన్ మంచి శుభాలను కలుగ చేయాలని ఆకాంక్షించారు. రంజాన్ ఒక మహత్తర సందేశాన్ని ప్రజలకు అందిస్తుందన్నారు. ఆ సర్వేశ్వ రుని ఆదేశాలకు అనుగుణంగా రంజాన్ మాసంలో కఠోర ఉపావాస దీక్షను సాగించే ముస్లిమ్‌సోదరులు, బీదసాదల పట్ల చూపించే ఆదరణ మరువలేనిదన్నారు. రంజాన్ క్షమాగుణాన్ని ప్రబోదిస్తోందన్నారు. తద్వారా ప్రతి ముస్లిము దేవుని సన్నిహితమవుతారన్నారు. ఈ సమాసంలో ఉపవాసం. భక్తి, ధానధర్మాలు సీ ్వయ నియంత్రణను గుర్తు చేస్తాయన్నారు. సమస్త జన శ్రేయస్సు ఆశిస్తూ సాగించే పవిత్ర ప్రార్ధనలు అందరికి మంచిని కలిగిస్తాయన్నారు. ఖురాన్ ప్రభోదాలు తరతరాలుగా సమాజాన్ని మంచి మార్గంలోకి నడిపెందుకు మార్గదర్శనం చేస్తున్నాయన్నారు. ఈ పవిత్ర రంజాన్(ఈద్ ఉల్‌ఫీతర్) రోజున ప్రతి ఒక్కరి విశ్వాసాలను గౌరవిస్తామని, స్వచ్ఛత సౌభాతృతను కలిగివుంటామని ప్రతిన చేయాలన్నారు., కరోనా నియమావళిని పాట ిస్తూ పండుగను జరుపుకోవాలని కోరారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన సిఎం జగన్

**విజయువాడ,ఏప్రిల్21,ప్రభాతవార్త ప్రతినిధి:** పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ట్వీటరు వేదికగాను, సీఎంవో కార్యాలయం నుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటన ద్వారాను అల్లావ్ దీవెనలతో రా ష్ట్ర ప్రజలకు, ప్రపంచ మానవాళికి సకల శుభాలు కలగాలన్నారు. కరోనా మహమ్మారి నుంచి బయటపడి ప్రతి ఒక్కరు ఆయురా రోగ్యా లలతో జీవించాలన్నారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతలన కలయికే రంజాన్ మాసం విశిష్టత అన్నారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ముస్లిం సోదరసోదరీమణులంతా నెల రోజుల పాటు కఠోర ఉపవాసదీక్షతో నిష్టగా అల్లా హును ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తా రన్నారు. సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకుంటారన్నారు.

## వారం - వర్జ్యం

22-4-2023 శనివారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం

వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కారి అశ్వని

విదియ ఉ.08-05; కృత్తిక రా.11-48

వర్జ్యం ఉ.11-33 ల 01-10

రా.కా.ఉ.9-00-10.30 వ

యమగండం మ.1-30 ల 3-00 వ

దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగులకు శుభ యోగం. అన్ని వ్యవహారాల్లో విజయం సాధిస్తారు.

**వృషభం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**మిథునం:** గృహ సౌఖ్యం. రుణాలు చేయాల్సి వస్తుంది. చర్చలు ఫలిస్తాయి.

**కర్కాటకం:** దేశాంతర ప్రయాణ సూచనలు న్నాయి. విలువైన వస్తువులు కొనుగోలు.

**సింహం:** ప్రతికూలతలుంటాయి. వృథా ఖర్చులుంటాయి. శుభ వార్తలు వింటారు.

**కన్య:** భాగస్వామ్య వ్యాపారులకు సామాన్యం. వస్త్రాభరణాలు కొనుగోలు.

**తుల:** శుభ కార్యాలకు హాజరవుతారు. అనుకోని ధన యోగం.

**వృశ్చికం:** రుణాలు తీరుస్తారు. సామాజిక న్యాయం కోసం కృషి చేస్తారు.

**ధనుస్సు:** కుటుంబ ఖర్చులు అధికం. సమస్యలు పరిష్కారమవుతాయి.

**మకరం:** శారీరక, మానసిక ఒత్తిడికి లోనవుతారు. ఉద్యోగులకు బాగుంటుంది.

**కుంభం:** మానసిక ప్రశాంతత లభిస్తుంది. ఆర్థికాభివృద్ధి సంతృప్తికరం.

**మీనం:** వృత్తి ఉద్యోగాల్లో వ్యతిరేకతలు. మనోధైర్యంతో ముఖ్యమైన పనులు పూర్తి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రిజిస్ట్రేషన్స్‌శాఖలో పలు సంస్కరణలు: సిఎం జగన్

విజయవాడ, ఏప్రిల్21, ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో రిజిస్ట్రేషన్స్ శాఖలో ప్రజలకు పూర్తి స్థాయి పారదర్శక విధానంతో సేవలందించేందుకు సాంకేతికంగా పలు సంస్కరణలను తీసుకుని వస్తున్నట్లు ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. రిజిస్ట్రేషన్స్ శాఖలో ఇ-స్టాంపింగ్ సేవలను క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వెఎస్ జగన్మోహనరెడ్డి శుక్రవారం వర్చువల్‌గా ప్రారంభించారు. నూతన విధానాల వివరణాత్మక పత్రాన్ని ఆవిష్కరించారు. దీంతో రిజిస్ట్రేషన్స్ సేవలు సులభతరం అయ్యాయి. సీఎస్‌సీ కేంద్రాలు, స్టాంప్ అమ్మకందారులు, స్టాక్ హోల్డింగ్ బ్రాంచ్‌లు కలిపి మొత్తం 1400కు పైగా కేంద్రాల వద్ద సదుపాయం అందుబాటులో ఉంటుంది. మరో 1000కిపైగా కేంద్రాల వద్ద త్వరలో ఈసేవలు అందుబాటులోకి రానున్నట్లు సీఎం జగన్ తెలిపారు. కార్యక్రమానికి డిప్యూటీ సీఎంలు నారాయణస్వామి, కొట్టు సత్యనారాయణ, బూడి ముత్యాలనాయుడు, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ధర్మాన ప్రసాదరావు, ఐటీ సలహాదారులు శేషిరెడ్డి, రెవెన్యూశాఖ స్పెషల్ సీఎస్ రజత్ భార్గవ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ కమిషనర్, ఐజీ రామకృష్ణ, స్టాంప్ ్, రిజిస్ట్రేషన్స్ డీఐజీ(గుంటూరు) జి.శ్రీనివాసరావు, స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# సిఫార్సు లేఖలతో ఓ ఎమ్మెల్సీ 'వ్యాపారం'

>> నాలు పొందాడు. ఈయన పేరున ఉన్న సిఫార్సు లేఖను తిరుపతిలో ఉంటున్న పిఎ వేణు, కారుడ్రైవర్ దేగరాజు సమర్పించారు. ఈ లేఖపై మంజూరైన విఐపి బ్రేక్ దర్శనాల టిక్కెట్ భక్తుల్లో ముగ్గురు రాలేదు. వారి పేరున ఇతరులను తనవెంట తీసుకెళ్ళాడు. వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్‌లో భక్తుల ఆధార్‌కార్డులు మార్ఫింగ్ చేసి ఈ అక్రమాలకు పాల్పడినట్లు గుర్తించారు. వెంటనే అక్కడే వున్న విజిలెన్స్ వింగ్ అధికారులు భక్తులను విచారణ చేశారు. విచారణలో 6విఐపి బ్రేక్ దర్శన టిక్కెట్లకు 1.05లక్షలు రూపాయలు వసూలు చేసినట్లు వెల్లడించారు. ఆ మొత్తాన్ని ఎమ్మెల్సీ కారుడ్రైవర్ దేగరాజుఅకౌంట్లో నగదు జమచేసినట్లు ఆధారాల తో తెలిపారు. ఈ సంఘటనతో ఎమ్మెల్సీ దర్శనాల దందా సంచలనంగా మారింది. తిరుమల 2టౌన్ పోలీ సులు ఎమ్మెల్సీ షేక్‌షబ్జీని అదుపులోకితీసుకుని విచారణ చేపట్టారు. దర్శనాల దందా వ్యాపారంలో మొదటి నిందితుడిగా ఆయన పిఎ వేణుగోపాల్, రెండవ నిందితుడుగా డ్రైవర్ దేగరాజు, మూడవ నిందితుడుగా ఎమ్మెల్సీ షేక్‌షబ్జీపై 420,468,472 రెడ్‌విత్ 34 సెక్షన్ల క్రింద తదుపరి కేసు నమోదు చేసి వీరందరికీ 41ఎ క్రింద నోటీసులిచ్చి పంపారు. కాగా ప్రజాప్రతినిధులుగా చలామణి అవుతున్న సిఫార్సు లేఖలు జారీ చేస్తూ వ్యాపారం చేస్తున్న మరో 16మంది వ్యవహారంపై టిటిడి విజిలెన్స్ వింగ్ దృష్టి సారించింది.

**శాసనమండలి సభ్యత్వం రద్దుచేయాలి:** తనకున్న విచక్షణా కోటాను దుర్వినియోగం చేసి, భక్తులకు అధిక ధరలకు వ్యాపారం చేసిన ఎమ్మెల్సీ షేక్‌షబ్జీ శాసనమండలి సభ్యత్వాన్ని రద్దుచేయాలని టిటిడి బోర్డు మాజీ సభ్యుడు, బిజెపి అధికారప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ ఘటనపై మండలి ఛైర్మన్ స్పం దించి ఆయన సభ్యత్వాన్ని రద్దుచేయాలన్నారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:21/04/23

DAY - SINGAM SERIES Dr No:183
1st Prize Rs.100000/- 846314
2nd Prize Rs.7000/- 70228
3rd Prize Rs.3500/-
24626 36073 37248 40120 46872
48623 58065 68786 74130 91282
4th Prize Rs.200/-
1830 1897 1946 4249 5263 5653 6027
7856 7900 9114
5th Prize Rs.100/-
2079 2110 2175 2772 3828 4627 7200
7275 7556 8995
6th Prize Rs.50/-
0050 1962 2926 4353 5289 7005 8974
0053 2016 2963 4406 5442 7383 9024
0134 2033 2994 4505 5493 7415 9209
0562 2046 3505 4538 5594 7499 9350
0889 2170 3537 4579 5680 7626 9440
0945 2177 3584 4676 5703 7696 9487
0962 2276 3585 4766 5955 7803 9516
1032 2377 3668 4770 6100 7910 9632
1038 2422 3924 4834 6264 8126 9833
1202 2493 3965 4866 6454 8188 9919
1583 2506 3974 4930 6679 8240
1606 2561 4007 4942 6720 8769
1780 2613 4023 4966 6762 8841
1818 2845 4194 5027 6776 8856
1843 2892 4241 5185 6823 8860

DAY - KUIL SERIES Dr No:183
1st Prize Rs.100000/- 138259
2nd Prize Rs.7000/- 38121
3rd Prize Rs.3500/-
03377 09571 12448 26453 26876
31778 37051 40285 41750 75186
4th Prize Rs.200/-
0968 1607 1913 2981 4177 4586 5235
5534 6473 7429
5th Prize Rs.100/-
0144 2608 2683 3421 3784 5192 5846
6169 6974 8972
6th Prize Rs.50/-
0016 1856 3116 4908 6520 7948 9214
0023 2057 3150 5170 6673 8016 9280
0134 2070 3253 5196 6824 8253 9419
0194 2129 3297 5463 6873 8288 9510
0202 2199 3378 5482 6897 8293 9521
0251 2366 3510 5654 7088 8373 9698
0335 2417 3823 5726 7110 8394 9800
0425 2583 3881 5744 7211 8481 9806
0497 2797 3987 5911 7225 8603 9834
0518 2866 4047 5952 7293 8771 9932
0622 2879 4346 6034 7396 8857
0891 2900 4536 6161 7445 9010
0896 2958 4573 6248 7470 9013
1342 2978 4668 6300 7551 9084
1376 3048 4863 6371 7796 9209

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:21/04/23

DAY - ROSA SERIES Dr No:183
1st Prize Rs.100000/- 214936
2nd Prize Rs.7000/- 83437
3rd Prize Rs.3500/-
00010 13492 43187 49503 51631
53497 84412 89807 92257 92834
4th Prize Rs.200/-
2297 2917 3120 3711 4598 5479 5884
7434 8328 9913
5th Prize Rs.100/-
1285 1332 3017 3702 3726 4207 4491
5580 6205 9648
6th Prize Rs.50/-
0335 1622 3049 4765 5890 7323 8910
0590 1641 3090 4773 5914 7612 8958
0656 1765 3118 4977 5932 7655 9090
0954 1887 3533 5032 5988 7700 9441
0956 1951 3936 5049 6183 7721 9495
0990 1966 4019 5057 6250 7850 9546
1113 2075 4061 5085 6580 7851 9607
1160 2111 4091 5137 6662 7949 9718
1170 2677 4137 5151 6701 8176 9844
1207 2709 4139 5210 6870 8247 9873
1283 2720 4250 5240 6956 8373
1316 2744 4339 5379 6991 8528
1452 2790 4454 5516 7072 8712
1474 2903 4483 5826 7094 8722
1499 2923 4588 5838 7194 8829

DAY - DEAR SERIES Dr No:183
1st Prize Rs.100000/- 459721
2nd Prize Rs.7000/- 99532
3rd Prize Rs.3500/-
05449 23461 25158 38329 45428
46584 52926 65148 65428 96775
4th Prize Rs.200/-
3095 3247 3695 4607 4903 5863 6149
7431 8335 8382
5th Prize Rs.100/-
2268 4952 5010 5783 5820 5897 6444
7478 8475 9071
6th Prize Rs.50/-
0036 0928 2822 4532 6082 7391 8623
0126 1157 2826 4537 6090 7499 8641
0176 1357 2908 4617 6201 7516 8787
0247 1413 2990 4652 6339 7545 9067
0353 1889 2992 4722 6438 7571 9113
0402 2004 3127 4843 6556 7628 9198
0489 2133 3279 4928 6577 7666 9431
0550 2174 3485 4957 6700 7672 9511
0616 2238 3644 4961 6876 7938 9569
0736 2397 3703 5416 6923 8060 9886
0775 2423 3746 5508 6999 8300
0869 2508 3836 5580 7095 8325
0897 2529 3838 5642 7150 8398
0902 2593 3984 5798 7364 8487
0918 2618 4141 5880 7369 8558

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:21/04/23

DAY - THANGAM SERIES Dr No:183
1st Prize Rs.100000/- 539287
2nd Prize Rs.7000/- 44881
3rd Prize Rs.3500/-
02409 07800 08656 10783 21666
26022 60718 77738 89116 91895
4th Prize Rs.200/-
0897 1049 1095 2182 3037 3072 3393
4639 4692 6971
5th Prize Rs.100/-
0296 2244 4053 4830 5045 7447 8425
9096 9105 9489
6th Prize Rs.50/-
0080 2098 4115 5731 6906 8317 9472
0171 2111 4245 6030 6931 8325 9585
0304 2216 4314 6039 6965 8348 9603
0819 2236 4513 6137 6986 8436 9609
0914 2466 4532 6251 7109 8684 9691
1126 2628 4676 6518 7206 8712 9706
1168 2718 4843 6540 7343 8755 9757
1477 2927 5053 6546 7423 8894 9835
1604 3081 5192 6584 7761 8900 9865
1734 3295 5231 6657 7951 8920 9891
1781 3364 5331 6782 7980 8926
1893 3493 5333 6802 8015 9078
1921 3841 5392 6856 8023 9123
1933 3849 5425 6882 8099 9210
1947 3926 5558 6899 8301 9261

DAY - VAIRAM SERIES Dr No:42
1st Prize Rs.50000/- 358492
2nd Prize Rs.7000/- 02805
3rd Prize Rs.3500/-
05414 19259 28539 28540 28886
40968 54011 54688 82539 89054
4th Prize Rs.200/-
0134 1258 2721 3472 3513 4844 5069
6122 6546 7910
5th Prize Rs.100/-
0445 1262 2480 3194 4308 5421 5435
6467 7091 7537
6th Prize Rs.50/-
0133 1784 3710 4753 6742 8194 9435
0310 1883 3815 5008 6872 8271 9453
0320 1924 3859 5065 6880 8275 9483
0384 1986 3864 5264 6944 8431 9563
0443 2009 4035 5402 7147 8529 9574
0668 2054 4146 5427 7155 8632 9593
0685 2418 4218 5953 7222 8760 9713
0792 2465 4304 6014 7299 8862 9826
0802 2604 4317 6105 7307 9070 9840
0960 2630 4338 6216 7417 9124 9848
1063 2750 4362 6240 7528 9138
1137 3019 4377 6509 7564 9235
1148 3048 4410 6532 7764 9254
1424 3072 4605 6570 7965 9295
1569 3431 4628 6655 8077 9335

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:21/04/23

DAY - NALLANERAM SERIES Dr No:183
1st Prize Rs.50000/- 637422
2nd Prize Rs.7000/- 90280
3rd Prize Rs.3500/-
09059 12276 25365 33823 51932
72055 73767 80025 83722 94915
4th Prize Rs.200/-
1286 4315 4488 4538 4653 5054 6452
6991 8483 9689
5th Prize Rs.100/-
0568 1179 1220 1467 1637 1742 2818
5632 5945 9166
6th Prize Rs.50/-
0017 1629 2608 4009 5658 7453 8565
0040 1648 2687 4124 5692 7488 8599
0163 1664 2700 4150 5817 7574 8756
0265 1833 2753 4261 5886 7778 8786
0315 1882 2803 4375 5900 7960 9036
0457 1993 2931 4528 5921 7993 9051
0481 2086 3144 4625 6241 7996 9376
0611 2190 3155 4839 6306 8066 9489
0695 2202 3359 5171 6344 8106 9691
0893 2217 3636 5284 6393 8143 9988
1143 2235 3701 5300 6487 8246
1289 2240 3714 5340 6607 8269
1385 2419 3817 5457 6686 8421
1507 2439 3828 5567 7024 8498
1555 2471 3998 5612 7223 8544

DAY - MANI SERIES Dr No:42
1st Prize Rs.50000/- 591863
2nd Prize Rs.7000/- 28288
3rd Prize Rs.3500/-
21465 37096 37214 40275 66992
68369 70353 73365 92521 92539
4th Prize Rs.200/-
0387 1729 2578 3234 3250 5706 5952
7320 9097 9874
5th Prize Rs.100/-
0475 2608 2916 2933 3399 5081 5932
7612 8994 9033
6th Prize Rs.50/-
0013 1569 3388 4635 6567 8130 9228
0052 1707 3483 4680 6722 8148 9242
0270 1708 3521 4748 6947 8176 9255
0365 1905 3590 4773 6998 8226 9384
0404 2011 3908 5292 7117 8341 9562
0573 2052 4003 5403 7158 8354 9573
0609 2065 4059 5410 7189 8443 9665
0661 2450 4069 5473 7255 8532 9691
0687 2583 4179 5713 7274 8578 9732
0689 2646 4286 5763 7353 8629 9997
0749 2935 4311 5786 7379 8773
1047 3023 4363 5787 7400 8938
1431 3193 4459 5997 7690 8943
1516 3212 4508 6477 7848 9004
1565 3378 4594 6527 7913 9109

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:21/04/23

DAY - KUMARAN SERIES Dr No:183
1st Prize Rs.50000/- 732500
2nd Prize Rs.7000/- 47247
3rd Prize Rs.3500/-
10681 12717 29940 38499 52146
55076 70943 78251 79803 82625
4th Prize Rs.200/-
0599 0876 1088 4835 4876 5451 5690
5720 9609 9816
5th Prize Rs.100/-
1261 2661 2810 2917 3784 3800 5692
6377 7196 8460
6th Prize Rs.50/-
0073 1681 3211 4621 6374 7968 9006
0248 1687 3225 4649 6660 8158 9129
0472 1724 3360 4859 6712 8170 9399
0712 1800 3372 4884 6849 8256 9482
0745 1801 3401 4951 7128 8260 9490
0923 1999 3548 5128 7157 8382 9497
0991 2250 3591 5182 7291 8485 9633
1089 2283 3604 5540 7376 8507 9787
1100 2314 3662 5642 7427 8516 9806
1157 2385 3732 5795 7469 8593 9860
1266 2414 3879 5965 7643 8690
1321 2585 4268 6035 7836 8703
1366 2883 4291 6051 7847 8786
1440 3049 4362 6140 7885 8802
1499 3190 4472 6288 7910 8876

DAY - VISHNU SERIES Dr No:183
1st Prize Rs.50000/- 145609
2nd Prize Rs.7000/- 62720
3rd Prize Rs.3500/-
22066 25357 41954 44651 46021
47499 62577 77144 82210 97952
4th Prize Rs.200/-
1908 2955 3716 3831 4575 4591 7313
7448 8859 9656
5th Prize Rs.100/-
0012 0451 1545 5282 5914 6025 6902
7191 7845 9178
6th Prize Rs.50/-
0037 1277 2654 3926 4895 6510 8835
0155 1383 2862 3995 4899 6623 8911
0288 1384 2931 4063 5032 6640 8932
0337 1388 2984 4115 5056 7065 8998
0373 1460 3026 4142 5237 7079 9022
0428 1741 3215 4181 5292 7178 9447
0490 1775 3258 4209 5746 7260 9521
0549 1873 3306 4234 5757 7335 9628
0560 1885 3386 4276 5782 7557 9880
0632 1955 3391 4291 5787 7700 9931
0673 2326 3394 4407 5859 7850
0839 2441 3460 4476 6129 7875
0852 2445 3586 4714 6177 7943
1060 2528 3749 4729 6369 8332
1257 2543 3879 4745 6409 8625

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:21/04/23

SWARNALAXMI SERIES Dr No:183
1st Prize Rs.50000/- 625737
2nd Prize Rs.7000/- 71580
3rd Prize Rs.3500/-
14559 25107 36441 47611 58308
58789 69541 71241 82110 93643
4th Prize Rs.200/-
0168 1960 3096 4435 6002 6500 6678
7261 8650 8800
5th Prize Rs.100/-
1810 2712 4875 5049 5966 6588 6812
6829 8099 8877
6th Prize Rs.50/-
0084 1366 2314 3252 5807 6965 8568
0196 1398 2315 3298 5830 7037 8589
0199 1417 2380 3418 5849 7175 9184
0234 1451 2482 3448 5880 7251 9290
0314 1458 2500 3473 5992 7605 9400
0415 1480 2651 3685 6053 7672 9562
0433 1586 2726 4054 6351 7840 9677
0447 1658 2877 4072 6380 7860 9850
0592 1837 2934 4085 6570 8090 9932
0622 1919 2970 4455 6638 8182 9963
0770 1957 3034 5403 6645 8205
0883 2088 3053 5466 6710 8258
1005 2094 3082 5685 6856 8532
1021 2211 3097 5713 6943 8536
1327 2302 3111 5773 6945 8539

DAY - LION SERIES Dr No:42
1st Prize Rs.50000/- 768598
2nd Prize Rs.7000/- 35986
3rd Prize Rs.3500/-
13405 24293 35238 46361 57920
68828 79608 81746 92136 92764
4th Prize Rs.200/-
0600 3568 3796 4440 4473 4491 5923
6118 8284 9360
5th Prize Rs.100/-
2633 3016 3397 4309 5171 5320 6031
7055 7699 8593
6th Prize Rs.50/-
0001 1297 2769 4240 6095 7871 8981
0043 1303 2804 4437 6238 7901 9416
0230 1306 2812 4508 6598 7964 9558
0266 1477 2877 4519 6779 8028 9659
0272 1630 2940 4702 6859 8126 9733
0302 2139 2992 5011 6903 8151 9800
0495 2351 3076 5111 6944 8452 9813
0645 2404 3083 5134 7002 8566 9893
0676 2429 3306 5140 7037 8575 9911
0726 2468 3555 5162 7075 8624 9974
0811 2546 3612 5166 7266 8661
0889 2594 3703 5176 7385 8803
1048 2612 3894 5570 7423 8819
1063 2677 3938 5685 7456 8830
1174 2707 4091 6044 7820 8962

# వేసవిరద్దీ నేపథ్యంలో వారాంతంలో బ్రేక్ దర్శనాల రద్దుపై సమాలోచన?

## అన్ని దర్శనాల కోటాకు 'కోత'

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడాది నుంచి కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి దేశ విదేశాల నుంచి అశేషంగా తరలివస్తున్న భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరిగింది. ముందెన్నడూ లేనివిధంగా వారాంతంలోనేకాక సాధారణరోజుల్లోనూ రోజుకు 80 వేలమంది వరకు భక్తులకు వెంకన్న దర్శనం కల్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో వరుసగా మూడునాలుగు రోజులు సెలవులు వస్తేనే తిరుమలకొండ భక్తజన సంద్రంగా మారిపోతోంది. సాధారణ సర్వదర్శనానికి 40గంటలపైగా సమయం వేచాయున్నన్న రోజులు చూస్తున్నాము. సర్వదర్శనమ్ టైమ్‌స్లాట్ టోకెన్లు, 300 రూపాయల ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు కలిగిన భక్తులకు ఏకంగా ఆరేడుగంటలపైగానే స్వామి వారి దర్శనానికి నిరీక్షిస్తున్నారు. ప్రస్తుతం ఉభయ తెలుగురాష్ట్రాల్లో పది,ఇంటర్ విద్యార్థుల పరీక్షలు ముగిశాయి. వేసవిసెలవులు కూడా మొదలుకానున్నాయి. ఇదే సమయంలో తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య కూడా పెరిగింది. ఆన్‌లైన్‌లో రోజువారీగా ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు 30వేలు, మరో 2వేల టిక్కెట్లు వర్చువల్ సేవలు, శ్రీవాణిసేవలకు సంబంధించి టిక్కెట్లు, ఆఫ్‌లైన్‌లో రోజుకు 25వేల సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు, మరో 15వేల వరకు కాలినడక భక్తులకు దివ్యదర్శనమ్ టోకెన్లు, వెయ్యి






వరకు శ్రీవాణి బ్రేక్ టిక్కెట్లు ,సిఫార్సులేఖలపై మరో 1,500నుండి 2వేల వరకు టిక్కెట్లు జారీ అవుతున్నాయి.ఇంతమంది భక్తులు కలిసి సరాసరి 80వేల మందికిపైగా ఇష్టదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు. గత పదిరోజులుగా తిరుమలకు చేరుకుని వెంకన్నను దర్శించుకున్న భక్తుల సంఖ్యను గమనిస్తే తాజాగా గురువారం సాయంత్రం 7గంటల వరకు 62వేలమంది భక్తులకు మహాలఘులో దర్శనం కల్పించారు. ఏప్రిల్ 19వతేదీ బుధవారం61,050మంది భక్తులు ,18న 67వేల మంది భక్తులు, 17న 68వేలమందిభక్తులకు, 16న 77వేలమంది భక్తులు, 15న 82వేలమంది భక్తులు, 14న 68వేలమంది,13న 67,687మంది భక్తులు గోవిందుని దర్శనం చేసుకున్నారు. 12వతేదీ 64వేల మంది భక్తులు, 11న 66వేలమంది, 10వతేదీన 70వేలమంది వరకు భక్తులకు శ్రీనివాసుడి దర్శన భాగ్యం చేయించారు. ఇలా రోజువారీగా సరాసరి 80వేలమంది వరకు భక్తులు దర్శనం చేసుకోగలుగుతున్నారు. మరో 20వేలమంది వరకు కంపార్ట్‌మెంట్లలో వేచిఉంటున్నారు.

**వేసవిసెలవుల్లో బ్రేక్ దర్శనాలు కోత:** ఏడాదికాలంనుంచి తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని తిరుమల తిరుపతి దేవస్థానం ఇప్పటికే సామాన్యభక్తులకు సాఫీగా, సంతృప్తికరంగా స్వామి వారి దర్శనం చేయించడంపై ప్రత్యేక దౌరవ చూపుతున్నారు. టిటిడి ఇఒ ఎవి ధర్మారెడ్డి, ఆలయ అధికారులు కూడా ఇందుకు తగ్గట్లు కసరత్తుచేస్తూ సామాన్య భక్తుల దర్శనాలకు ప్రత్యేకత ఇస్తున్నారు. ఇదే సమయంలో మరో వారంరోజుల్లో దేశవ్యాప్తంగా వేసవిసెలవులు మొదలవుతున్నాయి. కొండకు వచ్చి మొక్కులు తీర్చుకునే భక్తుల సంఖ్య కూడా అనూహ్యంగా రెట్టింపవుతుందని టిటిడి వర్గాలు అంచనావేస్తున్నాయి. అందుకు తగ్గట్లు ఇప్పటికే జారీ అవుతున్న వివిఐపి బ్రేక్ దర్శనాలు, ఆన్‌లైన్‌లో ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, శ్రీవాణి బ్రేక్, ఏపి పర్యాటకశాఖ దర్శనం టిక్కెట్లకు కోత విధించేందుకు ప్రణాళికలు సిద్దం చేశారు. ఈ టిక్కెట్ల సంఖ్యను కుదిస్తే సామాన్యభక్తులకు మరింత మందికి దర్శనం చేయించేందుకు ప్లానింగ్ రూపొందించారు. ఇందుకు ఇప్పటికే టిటిడి అధికారులు ప్రజాప్రతినిధులను, వివిఐపిలను కూడా సిఫార్సులేఖలు తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. వేసవిసెలవుల్లో వివిఐపి బ్రేక్ సమయం కూడా కొంత సడలింపుతో కొనసాగించేలా ఆలోచన చేస్తున్నారు. మరో మరోవారం రోజుల్లో జులై 15వరకు తిరుమలలో దర్శనాల టిక్కెట్ల కోతపై,గతంలో అమలుచేసిన విధానంపై పూర్తిస్థాయిలో వివరాలు వెల్లడయ్యే అవకాశం కనిపిస్తోంది.



## రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి: మంత్రి వేణుగోపాలకృష్ణ

**తిరుమల,ఏప్రిల్ 21 ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి అన్ని వర్గాలు సంతోషంగా గడపాలని ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ తెలిపారు. శుక్రవారం వేకువ జామున శ్రీవేంకటేశ్వరస్వామి అభిషేకం సేవలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు వచ్చిన మంత్రి అఖిలాండం వద్దకు చేరుకుని కొబ్బరికాయ కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. తెలుగుప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నానన్నారు. తిరుమలనుంచి ఉదయం తిరుగు ప్రయాణమైనమంత్రికి టిటిడి ఓఎస్‌డి రామకృష్ణ, తిరుపతిజిల్లా సమాచార పౌరసంబంధాలశాఖ అధికారి బాలకొండయ్య, జిల్లావెనుకబడిన తరగతుల సంక్షేమసాధికార ఇన్‌ఛార్జి అధికారి భాస్కర్‌రెడ్డి వీడ్కోలు పలికారు.



## తిరుమలలో ఈదురుగాలులతో వడగళ్ళ వాన
### ఎండవేడిమి నుంచి భక్తులకు ఉపశమనం

**తిరుమల,ఏప్రిల్ 21ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిఉష్ణోగ్రతలతో ఏడుకొండలపై తీవ్ర ఇబ్బందులు పడుతున్న వెంకన్న భక్తులకు శుక్రవారం మధ్యాహ్నం ఈదురుగాలులతో కూడినవడగళ్ళ వానతో ఉపశమనం కలిగించింది. తిరుమలలోనూ 40డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతుండటంతో సూర్యుని వేడికి భక్తులు ఉక్కపోత కుగురవుతున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం నుంచి వాతావరణంలో మార్పుతో ఆకాశం మేఘావృతమైంది. మధ్యాహ్నం 12గంటల ప్రాంతంలో ఒక్కసారిగా ఈదురుగాలులతో వడగళ్ళవాన మొదలైంది. దాదాపు పదినిమిషాలుపాటు కురిసిన వర్షంతో తిరుమల తడిసిముద్దయ్యింది. వేసవిలో ఉక్కపోతతో అల్లాడిపోతున్న భక్తులకు,స్థానికులకు వర్షం కొంత వేడినుంచి ఉపశమనం కలిగించింది. ఒక్కసారిగా కురిసిన వర్షానికి భక్తులు ఆనందంతో తడిసిపోయారు. ఆలయం వెలుపల భక్తులు నాదనీరాజనం వేదికపై, వాహనమండపం వద్ద తలదాచుకున్నారు. తిరుమలలో షాపింగ్ కాంప్లెక్స్, సిఆర్ఒ, ఎస్ఎన్‌సి,ఆలయం పరిసరాల్లో వర్షపునీరు ప్రవహించింది.



సమావేశంలో మాట్లాడుతున్న సివిల్ సర్వీసెస్ అధికారులు

## రాష్ట్ర సచివాలయంలో 16వ సివిల్ సర్వీసెస్ దినోత్సవాలు

**సచివాలయం, ఏప్రిల్21, ప్రభాతవార్త:** సమాజంలో పేదరిక నిర్మూలనకు సత్వర నిర్ణయాలు, ఫలితాల సాధన, పౌరులకు సకాలంలో సేవలందించడమే లక్ష్యంగా సివిల్ సర్వెంట్లందరూ పనిచేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, సీసీఎల్ఏ సాయిప్రసాద్ అన్నారు. జాతీయ సివిల్ సర్వీసెస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం వెలగపూడిలో రాష్ట్ర సచివాలయంలో 16వ సివిల్ సర్వీసెస్ దితోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ప్రసాద్ మాట్లాడుతూ 1947లో అడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్ ఆఫీసర్ల ప్రొబేషన్‌లను ఉద్దేశించి భారత తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రసంగించిన రోజు ఏప్రిల్21వ తేదీని జాతీయ సివిల్ సర్వీసెస్ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. ఏపీ మానవ వనరుల అభివృద్ధి సంస్థ డైరక్టర్ జనరల్ అర్పి సిసోడియా మాట్లాడుతూ పౌరులకు సకాలంలో సేవలందించేందుకు మనమందరం పునరంకితం అవ్వాల్సిన ఆవశ్యకత ఇంకా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి జయలక్ష్మి, ఐఏఎస్ అధికారులు బాబు, అరుణ్ కుమార్, వీరపాండ్యన్, బసంత్ కుమార్‌తో పాటు వివిధ విభాగాలకు చెందిన అధికారులు,సిబ్బందిపాల్గొన్నారు.సమావేశంలో పాల్గొన్న వారితో ప్రత్యేక ప్రధానకార్యదర్శి సాయిప్రసాద్ ప్రతిజ్ఞ చేయించారు.



మంత్రి ఉషశ్రీచరణ్‌కు స్వామివారి చిత్రపటాన్ని, శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేస్తున్న ఆలయ ఇఒ వేమూరి గోపి, అర్చకులు

## త్రికోటేశ్వరస్వామి సేవలో మంత్రి ఉషశ్రీచరణ్

**నరసరావుపేట (పల్నాడుజిల్లా), ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** శిశు సంక్షేమశాఖా మంత్రి కె.వి.ఉషశ్రీచరణ్ శుక్రవారం మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండను సందర్శించారు. కొండపై వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామిని మంత్రి ఉషశ్రీచరణ్ దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈఓ వేమూరి గోపి ఆధ్వర్యంలో అర్చకులు మంత్రి ఉషశ్రీచరణ్‌కు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయ చరిత్రను, స్వామివారి మహిమను అర్చకులు మంత్రికి తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉషశ్రీచరణ్ మాట్లాడుతూ దేశంలోనే కోటప్పకొండ ప్రముఖ శైవక్షేత్రంగా గుర్తింపు పొందిందన్నారు. స్వామివారి చల్లని దీవెనలతో రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మంత్రి ఉషశ్రీ చరణ్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## రూ.3కోట్ల జరిమానా చెల్లింపుతో దిగొచ్చిన కేంద్రం
### విదేశీ కరెన్సీ విరాళాల డిపాజిట్‌కు అనుమతి

**తిరుమల,ఏప్రిల్ 21ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామికి విదేశాల్లోని భక్తులు విరాళాలుగా సమర్పించే విదేశీ కరెన్సీని బ్యాంకుల్లో డిపాజిట్ చేసుకునే వెసలుబాటు కల్పిస్తూ కేంద్రప్రభుత్వం అనుమతించింది. ఈ వ్యవహారంపై గత కొంతకాలంగా వివాదం కావడం, విదేశీ కరెన్సీ విరాళాలను స్వీకరించేందుకు టిటిడి లైసెన్స్‌ను రెన్యూవల్ చేసు




కోలేకపోవడం వంటి సమస్యలు తలెత్తిన విషయం విదితమే.ఈ జాప్యానికి 3కోట్ల రూపాయలు టిటిడి కేంద్రప్రభుత్వానికి జరిమానా చెల్లించేసింది. దీనిపై భక్తుల నుంచి విమర్శలు వెల్లువెత్తడంతో ఆ మొత్తాన్ని వెనక్కు ఇవ్వాలని బోర్డు విజ్ఞప్తి చేసింది. ఇదే సమయంలో టిటిడి వద్ద ఉన్న విదేశీ కరెన్సీ విరాళాలను బ్యాంకులో డిపాజిట్ చేసుకునే వెసలుబాటు కల్పించింది. శుక్రవారం టిటిడికి సమాచారం అందింది. విదేశీ కరెన్సీ విరాళాలు సమర్పించిన దాతలు తమ వివరాలు ఇవ్వకున్నా బ్యాంకులో డిపాజిట్ చేసుకునేందుకు కేంద్రప్రభుత్వం టిటిడికి మినహాయింపునిచ్చింది .సెక్షన్ 50 ప్రకారం టిటిడికి మాత్రమే ఇలాంటి మినహాయింపునిస్తున్నట్లు కేంద్ర హోంశాఖ కార్యదర్శి ముత్తుకుమార్ సమాచారం ఇచ్చారు.

# గోమాతకు సోమనాథుని పూజలు

**శ్రీహరికోట (తడ), ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** అమ్మను, ఆవును పూజించడం మన భారతీయ సంప్రదాయం. భారత అంతరిక్ష పరిశోధనలో అనేక ప్రయోగాలు, విజయాలు అందుకున్న పరమభక్తుడు ఎస్.సోమనాథ్ ఇస్రో ఛైర్మన్ హోదాలో గోపూజ చేశారు. శుక్రవారం ఉదయం ఆయన సూళ్లూరుపేటలోని శ్రీచెంగాళమాతా పరమేశ్వరి ఆలయాన్ని దర్శించుకున్నారు. ప్రతి రాకెట్ ప్రయోగ సమయానికి ముందు ఆయన ఈ ఆలయంలో అత్యంత శక్తివంతమైన దేవతగా దక్షిణాదిన పూజలందుకుంటున్న చెంగాళమ్మకు మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీ. అదేవిధంగా శనివారం జరగనున్న పిఎస్ఎల్‌వి సి-55 రాకెట్ ప్రయోగ విజయాన్ని కోరుతూ శుక్రవారం ఉదయం చెంగాళమ్మను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పూజల అనంతరం తిరిగి వెళుతూ ఆలయం ముందు ప్రతి శుక్రవారం గోపూజ జరిగే ప్రాంతాన్నిచూశారు. ఆలయ ఛైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, కార్యనిర్వహణాధికారి ఆళ్ల శ్రీనివాసరెడ్డిలను గోపూజ గురించి అడిగి తెలుసుకొని అక్కడ గోమాతకు ప్రదక్షణలు చేశారు. భక్తితో గోవుకు నమస్కారం చేశారు. అక్కడ ఉన్న వారు అందించగా, అరటిపండ్లు తినిపించారు. శాస్త్రసాంకేతిక రంగాలలో ఆకాశమంత ఎత్తుకు ఎదిగిన ఇస్రో ఛైర్మన్ ఆలయం బయట భక్తిశ్రద్ధలతో గోవును పూజించడం అప్పటికే ఆలయానికి చేరిన పలువురు భక్తులు, స్థానికులకు సంతోషం కలిగించింది. ఈ సందర్భంగా ఛైర్మన్ మీడియాతో మాట్లాడుతూ తాము ప్రయోగించే ప్రతి రాకెట్ విజయవంతంకావాలని దేశప్రజలతో పాటు మీడియా వారు ఆసక్తిని చూపిస్తుంటారని, తాము కూడా షార్ కేంద్రానికి దగ్గరలోని సూళ్లూరుపేట చెంగాళమ్మను దర్శించుకొని ఆమె ఆశీస్సులు తీసుకుంటున్నామని తెలిపారు. శనివారం మధ్యాహ్నం పిఎస్ఎల్‌వి సి-55 రాకెట్ ప్రయోగానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఇస్రో ఆధ్వర్యాన ఇప్పటిదాకా జరిగిన అన్ని రాకెట్ ప్రయోగాలలో ఇది పూర్తిగా 5వకమర్షియల్ ప్రయోగమని ఆయన చెప్పారు. మన ఉపగ్రహాలు లేకుండా కేవలం విదేశీ ఉపగ్రహాలను మాత్రమే ఈ రాకెట్ ద్వారా ప్రయోగిస్తున్నామన్నారు. శ్రీహరికోటలో మరికొన్ని సరికొత్త ప్రాజెక్టులు అందుబాటులోకి వచ్చాయని, అందులో భాగంగానే పిఎస్ఎల్‌వి ఇంటిగ్రేషన్ ఫెసిలిటి భవనంలో ఈ రాకెట్‌ను త్వరితగతిన అనుసంధానం చేసి ప్రయోగిస్తున్నామన్నారు. ఏడాదికి 12 పిఎస్ఎల్‌వి ప్రయోగాల లక్ష్యమే ఈ భవన నిర్మాణానికి కారణమన్నారు. అవసరమైతే జిఎస్ఎల్‌వి వంటి భారీ రాకెట్లను కూడా ఇటువంటి రెండుచోట్ల అనుసంధానించే భవనాలు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. గతంలో పిఎస్ఎల్‌వి రాకెట్ అనుసంధానానికి 35 నుంచి 40 రోజుల సమయం పట్టేదని, ప్రస్తుతం 30 రోజుల కన్నా తక్కువగానే సమయం వెచ్చిస్తామన్నారు. షార్ నుంచి త్వరలో జిఎస్ఎల్‌వి రాకెట్ ద్వారా నావిక్ ఉపగ్రహాన్ని ప్రయోగిస్తామని ఇస్రో ఛైర్మన్ చెప్పారు. అనంతరం చంద్రయాన్-3, ఆదిత్య ఎల్-1 ప్రయోగాలతో పాటు మరిన్ని రాకెట్లను కూడా ఈ ఏడాది ప్రయోగిస్తున్నామన్నారు. ఇస్రో ఛైర్మన్ వెంట ఎంఎస్ఎ గ్రూప్ డైరెక్టర్ పి.గోపీకృష్ణ తదితరులు ఉన్నారు.



సూళ్లూరుపేట చెంగాళమ్మ ఆలయం వద్ద గోమాతకు అరటిపండ్లు తినిపిస్తున్న సోమనాథ్

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల తాకిడి

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల తాకిడి ఓ మోస్తరుగా ఉంది.శుక్రవారం ఆలయంలో మహిళా భక్తుల తాకిడి పెరిగింది.శుక్రవారం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేకంగా బంగారు చీర అలంకారం చేసారు. ప్రత్యేక పూజలు,అభిషేకాలు జరిగాయి.ఆలయానికి ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు తండోపతండాలుగా వస్తున్నారు.శుక్రవారం వేకువ జాము నుంచి భక్తుల తాకిడి అధికంగా కనబడింది. ఓ వైపు ఎండ దడపుట్టిస్తున్నా భక్తులు పట్టించుకోలేదు.శివనామస్మరణతో పునీతం అయ్యింది. ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు సూచనలతో సిబ్బంది చక్కటి ఏర్పాట్లు,వచ్చిన భక్తులకు సుదర్శనం ఏర్పాటు చేసారు.

**రాహుకేతుదోష నివారణ పూజలకు స్పందన:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల్లో అధిక శాతం మంది రాహుకేతుదోష నివారణపూజలకు,అభిషేకాలు జరిపించుకొనుటకు వస్తున్నారు. శుక్రవారం ఆలయంలో నిర్వహించే రుద్రాభిషేకాల్లో 42 జరగగా సాయంత్రం నిర్వహించే మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాల్లో 14 జరిగాయి. దాంతో పాల్గొన్న భక్తులు ప్రశాంతంగా అభిషేక సేవల్లో పాల్గొన్నారు.కాగా రాహుకేతుదోష నివారణ పూజలకు సంబంధించి దేవస్థానం అధికారులు అందించినసమాచారం మేరకురూ.500ల చెల్లించి పూజలు చేయించుకున్న వారు 1175 రూ.750 పూజలు 734లు, రూ.1500ల పూజలు 124,రూ.2500ల పూజలు 92,రూ.5వేల పూజలు 32 జరిగినట్లు వివరించారు. వచ్చిన భక్తులు ప్రశాంతంగా పూజలు జరిపించుకున్నారు.అభిషేకాల్లో పాల్గొన్నారు.



రాహుకేతుదోష నివారణ పూజల్లో భక్తులు

## నాణ్యమైన ఉన్నత విద్య అందించేందుకు కృషి
### ఘనంగా నన్నయ 17వ ఫౌండేషన్ వేడుక

**రాజానగరం, ఏప్రిల్ 21,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని విశ్వవిద్యాలయాలు నాణ్యమైన ఉన్నత విద్యను అందించేందుకు కృషి చేస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయర్ ఎడ్యు కేషన్ ఛైర్మన్ ఆచార్య కె.హేమచంద్రరెడ్డి అన్నారు. శుక్రవారం ఆదికవి నన్నయ యూని



వర్సిటీ 17వ ఫౌండేషన్ దేనుఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఛైర్మన్ ఆచార్య కె.హేమచంద్రరెడ్డి, వీసీ ఆచార్య జివిఆర్ ప్రసాదరాజు హాజరై నన్నయ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వీసీ ఆచార్య జివిఆర్ ప్రసాదరాజు మాట్లాడుతూ ఎంతో నిబద్ధతో పనిచేసే ఆచార్య కె.హేమ చంద్రరెడ్డిని రెండవసారి యాప్షీ ఛైర్మన్‌గా నియమించారని తెలిపారు. జర్మనీ యూనివర్సిటీలతో అవగాహన ఒప్పందాలను కుదుర్చుకుని ఏపి విద్యార్థులకు మెరుగైన అవకాశాలను కల్పిస్తున్నారని చెప్పారు. మాజీ మంత్రి దివంగతనేత జక్కంపూడి రామ్మోహనరావు, గోదావరి విశ్వవిద్యా లయ సాధన సమితి కృషి ఫలితంగా నన్నయ యూనివర్సిటీ ఏర్పాటు అయ్యిందన్నారు. అనంతరం విశ్వవిద్యాలయ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలైన క్రీడాకారులకు జ్ఞాపికలను అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ప్రిన్సిపాల్స్ ఆచార్య ఎస్ టేకి, డాక్టర్ పి.విజయనిర్మల, డాక్టర్ పి వెంకటేశ్వరరావు, డాక్టర్ ఎం కమలకుమారి, ఆచార్య కె.శ్రీరమేష్, డీన్స్ ఆచార్య వై.శ్రీనివాసరావు, ఆచార్య పి.సురేష్ వర్మ, డాక్టర్ ఎ.మట్టారెడి, ఆచార్య కె.రమణేశ్వరి,అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## అమరావతిలో ఆర్-5జోన్ ఏర్పాటుపై తీర్పు రిజర్వు చేసిన హైకోర్టు

**విజయవాడ,ఏప్రిల్21,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలో పేదలకు నివేశన స్థలాలు ఇచ్చేందుకు సీఆర్డీఏ మాస్టర్ ప్లాన్‌లో మార్పులు చేసి, ఆర్-5 జోన్ ఏర్పాటు అంశంపై దాఖలైన పిటిషన్లపై విచారణను హైకోర్టు పూర్తి చేసింది. కేసుకు సంబంధించి తీర్పును రిజర్వు చేసింది.రాష్ట్రంలో ఏ ప్రాంతానికి అంటే సీఆర్డీఏ పరిధిలోని పేదలకు ఇళ్ల స్థలాలను ఇచ్చేందుకు రాజధాని పరిధిలో సీఆర్డీఏ నిర్ణయించింది.సీర్డీఏ పరిధిలోని మంగళగిరి మండలం కృష్ణాయపాలెం, నిడమర్రు,కురగల్లు, తుళ్ళూరు మండంలోని మందడం, ఐనవోలు గ్రామాల పరిధిలో దాదాపు 900 ఎకరాలను ఆర్-5 జోన్‌లోకి ప్రభుత్వం తీసుకుని వచ్చింది. ఆ జోన్‌లో పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వడానికి చర్యలు చేపట్టింది.దీనిపై ఏపీ హైకోర్టులో రైతులు పిటిషన్లు వేసారు.పిటిషనర్ల తరపున వాదనలు విన్న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం తీర్పును రిజర్వు చేసింది.ఆర్-5 జోన్‌లో పేదలకు ఇళ్ల స్థలాలను ఇవ్వడాన్ని రైతు సంఘాల పేరిట కొందరు రైతులు వ్యతిరేకిస్తున్నారు.జోన్ ఏర్పాటు ఉత్తర్వులపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలంటూ వారు హైకోర్టును చేసిన అభ్యర్ధనను న్యాయస్థానం తిరస్కరించింది.అక్కడ పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తే తప్పేమిటని ప్రశ్నించింది.దాంతో వారు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.దేశ అత్యున్నత న్యాయస్థానం ఈ అంశంలో కీలక వ్యాఖ్యలే చేసింది.పేదలకు ఇళ్ళు ఇవ్వొద్దు అనడాన్ని ప్రశ్నించింది.హైకోర్టులో ఉన్న ఈ అంశంలో స్టే ఇవ్వలేమన్నది దాంతో రైతులు సుప్రీం కోర్టు కేసును ఉపసంహరించుకున్నారు. హైకోర్టు శుక్రవారం కుడా ఈ కేసులో వాదోపవాదాలు విన్నది, తీర్పును రిజర్వు చేసింది.

## నోటీసులపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లాయర్ల వినతి

**విజయవాడ,ఏప్రిల్21,ప్రభాతవార్తప్రతినిధి:** న్యాయవాదులకు సీఐడీ నోటీసులు ఇవ్వడంపై వారు రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రశాంత్‌కుమార్ మిశ్రాను శుక్రవారం కలిసి వినతి పత్రాన్ని అందించారు.ఛార్టెర్డ్ అకౌంటెంట్ కె.శ్రావణ్‌కుమార్‌ను అరెస్ట్ చేయడంపై విజయవాడలో ఏపీ ప్రొఫెషనల్ ఫోరం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ఇటీవల నిర్వహించారు.ఈ సమావేశంలో పాల్గొని మాట్లాడిన న్యాయవాదులకు సీఐడీ160 సీర్పీసీ నోటీసులు జారీ చేసింది. సీఐడీ న్యాయవాదులకు నోటీసులు ఇవ్వడంపై వారు తీవ్రంగా తప్పుబట్టారు. సీఐడీ వ్యవహారసరళిపై రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రశాంత్‌కుమార్ మిశ్రాకు వివరించారు.అనంతరం న్యాయవాదుల బృందం మీడియాతో మాట్లాడుతూ న్యాయవాదుల హక్కులను రక్షిస్తామని రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రశాంత్‌కుమార్ మిశ్రా హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. పోలీసులు తాము చేసిన తప్పులను సరిదిద్దుకోవాలన్నారు.నోటీసులను ఉపసంహరించకుంటే న్యాయవ్యవస్థ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. పోలీసుల చర్యను ప్రాథమిక హక్కులకు సంబంధించిన అంశంగా భావిస్తున్నట్లు వారు స్పష్టం చేసారు.వాక్ స్వాతంత్ర హక్కు పరిధిలోనే తాము మాట్లాడుతున్నట్లు తెలిపారు. పోలీసులు నోటీసులు ఉపసంహరించేకోకుంటే న్యాయవ్యవస్థచూస్తూ ఊరుకోదన్నారు. దీనిపై తమదైన శైలిలో నిరసనలు తెలుపుతున్నామన్నారు.

## టిటిడిలో బదిలీలు షురూ!
### మూడేళ్ల తిష్టవేసిన డిప్యూటేషన్ అధికారులను తాకని టిటిడి

**తిరుమల,ఏప్రిల్ 21ప్రభాతవార్తప్రతినిధి:** ప్రఖ్యాత ధార్మికసంస్థ టిటిడిలో, తిరుమల పుణ్యక్షేత్రంలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న విజిలెన్స్ అధికారులు, డిప్యూటీ ఇఒల బదిలీలు మొదలయ్యాయి. పాలనపరమైన బదిలీల్లో శుక్రవారం టిటిడిలోని పలువురు డిప్యూటీ ఇఒలను బదిలీ చేస్తూ ఇఒ ఏవి ధర్మారెడ్డి ఉత్తర్వులిచ్చారు. ప్రస్తుతం తిరుమల శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒగా పనిచేస్తున్న ఎం.రమేష్‌బాబును హైదరాబాద్ ఆలయ డిప్యూటీ ఇఒగా బదిలీ చేసింది. ఆలయ డిప్యూటీ ఇఒగా తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో పనిచేస్తున్న ఎం.లోకనాధంను నియమించారు. పద్మావతి అమ్మవారి ఆలయ డిప్యూటీ ఇఒ ఇన్‌ఛార్జిగా గోవిందరాజులు నియమితులయ్యారు. ఇక విజిలెన్స్ విభాగం ఆలయ ఏవిఎస్ఒగా పనిచేస్తున్న అల్లం సురేంద్రను అలిపిరి ఏవిఎస్ఒగా, ఆలయ ఏవిఎస్ఒగా మనోహర్‌ను నియమించారు. ఇంకా టిటిడిలో విజిలెన్స్ విభాగంలో డిప్యూ టేషన్‌పై వచ్చిన పలువురు అధికారులు మూడేళ్ల పాలన పూర్తయినా బదిలీలు కాకుండా తిష్టవేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మూడేళ్ళ డిప్యూటేషన్ పూర్తయితే వారిని తిరిగి మాతృసంస్థకు బదిలీ చేయాలని గతం లోనే బోర్డు ఆమోదించింది. అయినా టిటిడిలో తిష్టవేసిన అధికారులు ఇక్కడే స్థానచలనంలో ఉంటుండటం కొసమెరుపు.

# మళ్లీ పేదలను మోసగించే ప్రయత్నంలో విపక్షనేత
### మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

**విజయవాడ,ఏప్రిల్21,ప్రభాతవార్తప్రతినిధి:** విపక్షనేత చంద్రబాబు మళ్లీ పేదలను మోసం చేసే కార్యక్రమాన్ని చేపట్టారని ఏపీ మంత్రి కారుమూరు నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు.ఆయన నిన్న చేసుకున్నది 420 బర్త్‌డేఏ అన్నారు.తానే ఇంద్రుడు,చంద్రుడు అని జనాలను నమ్మించేదుకుందుకు విశ్వప్రయత్నం చేస్తున్నాడన్నారు.వైకాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో కారుమూరి నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు ప్రజల నుంచి వచ్చిన వ్యక్తికాదన్నారు. ఎన్టీఆర్‌ని వెన్నుపోటు పొడిచి, పార్టీ, బ్యాంకు బ్యాలెన్స్ లాక్కుని అధికారంలోకి వచ్చారన్నారు.గతంలో జాబొస్తే బాబు వస్తుందని ప్రచారం చేసాడన్నారు.బాబు వచ్చాడుగాని ఎవ్వరికి జాబు రాలేదన్నారు, నిరుద్యోగ భృతి ఇస్తానని హామీ ఇస్తానని మోసం చేసారన్నారు.రైతులకు రుణమాఫీ,మహిళలకు డ్వాక్రా రుణమాఫి అని చెప్పి మోసం చేసారన్నారు.ఈ మోసం ఏమిటని విలేకరులు అడిడిన సందర్భంలో చంద్రబాబు దురుసుగా ప్రవర్తించిన విధానం గుర్తుపెట్టుకోవాలన్నారు.సీఎం జగన్ పాదయాత్రలో ప్రజలు కష్టాలు చూసారన్నారు.అందుకే చెప్పినవన్ని చేసారని తెలిపారు.డీబీటీ ద్వారా నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో డబ్బు పడేలా చేస్తున్నారన్నారు. కరోనా వచ్చినా ప్రజలకు ఇబ్బంది లేకుండా చేసారన్నారు.



ఇంగ్లీషు మీడియం స్కూల్స్ తెస్తే చంద్రబాబు అడ్డుకున్నారన్నారు.ఇటువంటి నయవంచకుడు మరో కపట నాటకానికి రెడీ అయ్యారనా న్నరు.తల్లికి తల కొరివి కుడా పెట్టని వ్యక్తి చంద్రబాబు అన్నారు. తోడబుట్టిన వాడిని గదిలో బంధించిన వ్యక్తి చంద్రబాబు అన్నారు.చంద్రబాబు సైకో, శాడిస్టు అంటూ ఫైర్ అయ్యారు,చంద్రబాబు అక్రమాలు బయటకు వస్తున్నాయి,త్వరలోనే చంద్రబాబు జైలుకు వెళ్ళటం ఖాయమని జోస్యం చెప్పారు.దేశమంతా రోడ్లు వేసానని, అరటి పండుని కూడా తానే కనిపెట్టానని మాట్లాడుతుంటే, జనం నవ్వు తున్నారని ఎద్దేవా చేసారు. ప్రజలు చంద్రబాబును చీదరించుకుంటున్నారు. మైకు కూడా పట్టుకోలేని స్థితిలో చంద్రబాబు ఉన్నారన్నారు, అటువంటి వ్యక్తిని జనం ఇంటికి పంపించే రోజులు వచ్చాయన్నారు.టీడీపీ, జనసేన కార్యకర్తలకు కూడా మా పాలనలో సంక్షేమం అందిందన్నారు. అందుకే వారు కూడా జగనన్న పాలనే కోరుకుంటున్నారన్నారు.

వార్త

ఏకాంతంలో ప్రతిభ అభివృద్ధి చెందినట్లే, ప్రపంచపు రణగొణ ధ్వనుల మధ్య వ్యక్తిత్వం ఎదుగుతుంది.

-గోథే

# వ్యాపారంగా మారుతున్న భిక్షాటన!

ఆశ అత్యాశగా మారి దురాశగా రూపాంతరం చెందితే పరిస్థితులు దారుణంగా ఉంటాయి. అడ్డదారులకు అదుపుఆజ్ఞా ఉండదు. భిక్షాటన కూడా అలా రూపాంతరం చెందుతున్నదేమోననిపిస్తున్నది. యజమానులు లేని సమయంలో వారి పిల్లలను తీసుకువెళ్లి వారిని చూపి భిక్షాటన చేస్తున్న సంఘటనలు పలువురిని కలచివేస్తున్నాయి. అసలు సమాజం ఎటువైపు పయనిస్తున్నది. చివరకు ఎటుదారితీస్తున్నది తదితర అంశాలు ఆందోళన కలిగిస్తున్నాయి. భార్యాభర్తలు ఇద్దరూ ఉద్యోగులు కావడంతో వారిసంవత్సరం వయసు ఉన్నబాబును ఇంటివద్ద ఒక పని మనిషికి అప్పగించి కార్యాలయాలకు వెళ్లితే ఆ పనిమనిషి బాబును తీసుకువెళ్లి సికింద్రాబాద్ స్టేషన్ వద్ద రోడ్డుపై పడుకోబెట్టి భిక్షాటన చేసిన సంఘటన చర్చనీయాంశమైంది. ఆ పనిమనిషిని గుర్తించిన ఆ పసికందు తండ్రి స్నేహితుడు ఒకరు ఫోన్ చేయడంతో సంఘటన వెలుగుచూసింది. హైదరాబాద్ నగరంలోనే కాదు తెలుగు రాష్ట్రాల్లో అనేక ప్రాంతాల్లో ముఖ్యంగా పుణ్యక్షేత్రాల్లో ఇలాంటి సంఘటనలు తరచుగా జరుగుతున్నాయి. భిక్షాటనే వృత్తిగా జీవనం సాగించేవారి సంఖ్య పెరుగుతున్నా చర్యలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. చట్టాలు చేస్తున్నారు. కానీ వాటి అమలు విషయంలో ఏమాత్రం పట్టించుకోవడం లేదు. భిక్షాటనకు మించిన లాభసాటిగా ఉండే వ్యాపారం మరొకటి లేదని చెప్పొచ్చు.అందుకే ఈవృత్తిలోకి దిగేవారు ఎవరైనా దాన్ని వదిలి రావడానికి ఏమాత్రం అంగీకరించరు,వదిలిపెట్టరు. కాకపోతే ప్రారంభించేటప్పుడు కొంత ఇబ్బందిగా ఉంటుంది. ముఖ్యంగా ఆత్మాభిమానం, గౌరవం వంటి పదాలకు చోటు ఇవ్వకుండా అవి త్యాగం చేయగలిగితే, పట్టించుకోకపోతే ఇంతకుమించిన లాభసాటి వృత్తి మరొకటి లేదనేది నిర్వివాదం. ఈ వృత్తిని ఆశ్రయించేవారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. విధివంచనకు గురై అంగవికలురై మరే పనిచేయలేక, పొట్టగడవక, నా అనే వారు లేక భిక్షాటన వైపు మొగ్గుతున్నవారి పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. సానుభూతి ప్రకటించవచ్చు. వారికి అంతో ఇంతో సహాయం చేయవచ్చు.అలాంటి వారికి చేయూత నివ్వాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావు లేదు. సాటి మానవులుగా చేతనైనంత సహాయం చేయడం మన విధి,ధర్మం. కానీ దాన్ని ఆసరాగా చేసుకొని కాళ్లుచేతులు అన్ని సక్రమంగా ఉండి పనిచేసే శక్తి ఉన్నా భిక్షాటన చేయడం ఎంతవరకు సమంజసం? చివరకు దీన్ని వ్యాపారంగా మార్చేశారు. చిన్నపిల్లలను సైతం ఈ వృత్తిలోకి దించి వారితో వ్యాపారం చేస్తున్నారంటే పరిస్థితి ఎంతవరకు వెళ్లిందో ఊహించుకోవచ్చు. ప్రాంతాలవారీగా భిక్షాటన చేసే ప్రదేశాలను పంచుకుంటున్నారు. ఆయా ప్రదేశాల్లో తానుతప్ప మరొకరు భిక్షం ఆడుక్కోరాదని నిషేధం విధిస్తున్నారు.దీంతో భిక్షగాళ్ల మధ్య ఘర్షణలు కూడా జరుగుతున్నాయి. హైదరాబాద్ నగరంలో రోజురోజుకు ఈసంఖ్య పెరిగిపోతున్నది.రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు, ప్రార్థనామందిరాల ప్రాంగణలు, ఒక్క చోట అనేమిటి అడుక్కోవడానికి వీలైన ప్రతిచోటు వీరితో నిండిపోతున్నది. వీరివల్ల చౌరస్తాల్లో ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద వాహన చోదకులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముందు,వెనుక చూడకుండా ఒక్కసారిగా వాహనాలకు అడ్డంపడుతున్నారు. కదులుతున్న వాహనాల్లో చేతులు చాస్తున్నారు. ప్రమాదాలు కూడా చోటు చేసుకుంటున్నాయి.వీరివెనుక కొన్ని ముఠాలు పనిచేస్తున్నాయనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. తీవ్ర కరవుతో అన్నానికిదొరక్క అల్లాడుతున్న రాష్ట్రాల్లోని దుర్భిక్ష ప్రాంతాలకు ఈ ముఠాలు వెళ్లి అక్కడ నుంచి పదేళ్లలోపు పిల్లలను తీసుకువస్తున్నారు. వారి తల్లిదండ్రులకు అంతోఇంతో ముట్టచెప్పి మూడు నెలలు కాంట్రాక్టుగా ఈ వృత్తిలోకి దింపుతున్నారు. ఇలా ఇతర రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున యాచకులు తెలుగు రాష్ట్రాల్లోకి చేరుకుంటున్నారు. అంతపెద్దఎత్తున ఎందుకు తరలివస్తున్నారంటే ఆ రాష్ట్రాల్లో భిక్షాటనఅంత లాభదాయకంగా లేదని, ముఖ్యంగా ఇక్కడి ప్రజలు ఔదార్యం, దానగుణం ఎన్నదగినవని యాచకులే పోలీసు అధికారులతో ఎన్నోసార్లు చెప్పారు. పైగా పొరుగునున్న మహారాష్ట్ర, కర్ణాటక, తదితర రాష్ట్రాల్లో భిక్షాటన నిరోధక చట్టం అమలులో ఉంది. తెలుగు రాష్ట్రాల్లో లేదని కాదు.ఏనాటినుంచో అమలులో ఉన్నట్లు రికార్డులు రాసుకుంటున్నారు. హైదరాబాద్‌ను యాచకరహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ఎన్నోసార్లు ప్రయత్నాలు జరిగాయి.1970 నుంచే ఆకోణంలోప్రభుత్వం ఆలోచనకు శ్రీకారంచుట్టింది. 1977లో భిక్షాటన నిరోధక చట్టాన్ని రూపొందించారు. (ఏపీయాక్ట్ నెం.12/77) ఆతర్వాత దాన్ని పట్టించుకోకపోవడం,అమలుచేసే విషయంలో ఎలాంటి చర్యలు చేపట్టలేదు.న్యాయస్థానాలు కూడా ఈవృత్తిని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించింది. ఈ భిక్షాటనను నియంత్రించే సూచనలు,సలహాలు ఇవ్వాల్సిందిగా ప్రభుత్వమే గతంలో ఒకసారి బహిరంగంగానే విజ్ఞప్తిచేసింది.రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శినేతృత్వంలో రాష్ట్రస్థాయి కమిటీని కూడా ఏర్పాటుచేసి ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఈ చట్టం అమలు తీరును సమీక్షించాలని నిర్ణయించారు. జిల్లాస్థాయిలో కూడా కమిటీని ఏర్పాటు చేశారు.అన్నీ కాగితాలకే పరిమితమైపోయాయి.ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. అవసరం అనుకుంటే చట్టాన్ని మరింత పటిష్టంచేసి అమలు చేసేందుకు శ్రీకారంచుట్టాలి. అలాగే మరోదారిలేక యాచకులు అయినవారి సంక్షేమాన్నికూడా పాలకులు పట్టించుకోవాల్సిన అవసరం ఉంది.

ప్రజాస్వామ్యం అంటే చర్చ ద్వారా జరిగే ప్రభుత్వం. ప్రజలు మాట్లాడకుండా నీవు పరిపాలించినప్పుడు అది శక్తివంతమైన ప్రభుత్వం అవుతుంది.



అట్లీ

ఏ పాలనా విధానమైతే ప్రజల నిత్యజీవితంలో అతి తక్కువగా జోక్యం చేసుకుంటుందో అదే ఉత్తమ ప్రభుత్వం.



జెరిమి బెంథామ్

## ప్రజావాక్కు



### ఎవరిని నమ్మాలి?

రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ఆర్థిక పరిస్థితి భేషుగ్గా ఉందని, తలసరి ఆదాయం పెరిగిందని, పెట్టుబడులు ఇబ్బడిముబ్బడిగా వస్తున్నాయని ముఖ్యమంత్రిగారు ప్రభుత్వ వేదికల మీద నుంచి బహిరంగ ప్రకటనలు చేస్తున్నారు. మరో వైపురాష్ట్రప్రభుత్వ ముఖ్యకార్యదర్శి ఖజానాలో నిధులు లేవని చేతులెత్తేశారు. జగనన్నే మా భవిష్యత్తు అంటూ ఇంటింటికి స్టిక్కర్లు అంటిస్తున్నారు.ముఖ్యమంత్రిగారు బటన్ నొక్కి రోజులు గడుస్తున్నా ఖాతాలోడబ్బులు పడలేదని లబ్ధిదారులు లబోదిబోమంటూప్రభుత్వకార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. మాకే జీతాలు, బకాయిలు రాలేదంటూ ఉద్యోగులు ముక్తసరి సమాధానాలతోసరిపెడుతున్నారు.ఇకప్రజలుఎవరిని నమ్మాలి?

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### వైద్యసదుపాయాలు కల్పించాలి

తెలంగాణరాష్ట్రంలో బాసర,యాదగిరిగుట్ట, ధర్మపురి, వేములవాడ,కాళేశ్వరం, ఆలంపురం భద్రాచలం, బీచ్‌పల్లి కొండగట్టు, మద్దిమడుగు, ఉమామహేశ్వరం ఇలా అనేక పుణ్యక్షేత్రాలు ఉన్నాయి.ఈ పుణ్యక్షేత్రాలకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తుంటారు. అందువలన భక్తులకు జబ్బు చేస్తే ఇబ్బందులు రాకుండా పుణ్యక్షేత్రాలలో మెరుగైన వైద్యసేవలు అందించాలి.తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి తన్నీరు హరీష్‌రావు ఈ విషయాన్ని గమనించి తెలంగాణ పుణ్యక్షేత్రాలలో మెరుగైన వైద్యసేవలు అందించేలా చూడాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

### పరిశోధనకు విద్యార్థులు దూరం

ఉన్నతవిద్య చదివే విద్యార్థుల సంఖ్య యేటా పెరుగుతున్నా వివిధ రంగాల్లో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ-పిహెచ్‌డి కోర్సుల్లో చేరే విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గుతుండడం ఆందోళన కలిగిస్తుంది. ఇటీవల కేంద్ర విద్యాశాఖ విడుదల చేసిన అఖిల భారత స్థాయిలో ఉన్నత విద్యపై సర్వే నివేదిక ఈ విషయాన్ని తేటతెల్లం చేస్తుంది. పిహెచ్‌డి చేసిన వారికి సరైన ఉద్యోగ అవకాశాలు లేనందువల్ల ఈ కోర్సుల్లో చేరికలు తగ్గుతున్నట్లు నిపుణులు పేర్కొంటున్నారు. ఇప్పటికే ఈ కోర్సు పూర్తి చేసిన వారు నిరాశలో ఉన్నట్లు తెలుస్తోంది.దీంతో పలు విశ్వవిద్యాలయాల్లో సీట్లు ఖాళీగా ఉంటున్నాయి.ఒకప్పుడు పిహెచ్‌డి సాధించడంగొప్ప గౌరవంగా భావించేవారు. ఇప్పుడు గౌరవంతోపాటు ఉపాధి కూడా ముఖ్యమైన భావనలో యువత ఉండటం వల్ల పరిశోధన చేసేందుకు విద్యార్థులు ముందుకు రావడం లేదు.

-సి.చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### టెండర్లు వేయడం అవసరమా?

రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ శాఖలు పలుపనులు, సేవల కోసం పదేపదే టెండర్లువేస్తున్నా గుత్తేదార్లు ముందుకు రావడం లేదు! గతప్రభుత్వంలో ఇలాంటి దుస్థితి చూడలేదు. మరోవైపు చేసిన పనులకు బిల్లులు చెల్లించాలని గుత్తేదార్లు కోర్టులకు పోవడం, ఆందోళనకు దిగడం చూస్తున్నాం. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యకార్యదర్శి చావుకబురు చల్లగా చెప్పినట్లు రాష్ట్ర ఖజానా నిండుకుందని చెప్పారు.ఇక ప్రభుత్వం టెండర్లు వేయడం, ఎవరూ ముందుకు రాలేదని పత్రికల్లో వార్తలు రావడం ప్రభుత్వానికే తలవంపులు. టెండర్ల ప్రక్రియను ఆర్థిక పరిస్థితి మెరుగుపడేవరకు నిలిపివేయడం ఉత్తమం.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### జడలు విప్పుతున్న కరోనా

జాగ్రత్తలకు తిలోదకాలిచ్చి విచ్చలవిడిగా తిరుగుతున్న ప్రజలు మూల్యం చెల్లించుకోక తప్పదు. దేశంలో జనాభాతో పాటు కరోనా కూడా పోటీగా పెరగడం గమనించదగిన విషయం. దేశంలో కొత్త కేసులు పదివేలు దాటిందనే కేంద్ర ఆరోగ్యశాఖ బులెటిన్ విడుదల చేసినా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదు.అధికారంకొరకు ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకొంటు న్నారు. ఇంకా ప్రజా సంక్షేమం ఎక్కడా? కరోనా వ్యాపించకుండా బూస్టర్ డోస్లు వేసుకున్నా జాగ్రత్త సూచనలు పాటించకుండా ఉంటే మరోసారి లాక్‌డౌన్ తప్పదు. తస్మాత్ జాగ్రత్త.

-జి.కృష్ణా, ముస్తాబాద్, కృష్ణాజిల్లా

### వృద్ధులకు ఆసరా కల్పించాలి

ఐక్యరాజ్యసమితి ఇటీవల విడుదల చేసిన ఒక అధ్యయన నివేదిక ప్రకారం వృద్ధులకు సామాజిక రక్షణపరంగా మన దేశం 92వ స్థానంలో ఉండడం నిజంగా సిగ్గుచేటు. జీవితపు చరమాంకంలో చుట్టుముట్టే అనారోగ్యసమస్యలు, కన్నవారి నిరాదరణ వంటివి వారి జీవన స్థితిగతులను దుర్భరం చేస్తున్నాయి.సొంతంగా పనులుచేసుకోలేని నిస్సహాయస్థితిలో వారు ఇతరులపై ఆధారపడడం తద్వారా చీత్కారాలకు గురవడం బాధాకరం. ఇక గ్రామీణ వృద్ధుల జీవితాలు గాలిలో దీపం చందాన తయారయ్యాయి. వృద్ధులకునిత్యావసరాలుతీరేందుకు ప్రభుత్వ కార్యాలయాలు, బస్, రైల్వే,ఇతర చోట్ల ఉచిత ప్రయాణం, ఉచిత అంబులెన్స్, వైద్యసౌకర్యాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమలు చేయాలి. వృద్ధాశ్రమాలను తగిన సంఖ్యలో ఏర్పాటు చేయాలి. వారికి సరైన సౌకర్యాలు కల్పించాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడొద్దు!

**పరీక్షల నిర్వహణలో కీలకపాత్ర వహిస్తున్న అధికారులకు మాత్రం ఎలాంటి ఇబ్బందులు కలగడం లేదు. ఒక్కనిమిషం ఆలస్యమైతే పరీక్షలకు అనుమతించని లాంటి కఠిన నిర్ణయాలు తీసుకుంటున్న పాలకులు విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటూ అక్రమాలకు, నిర్లక్ష్యానికి బాధ్యులైన అధికారులను తొలగించడమేకాదు, క్రిమినల్ కేసులు పెట్టిప్రాసిక్యూట్ చేయాలి. ప్రభుత్వం అంతకఠినంగా వ్యవహరించకపోతే ఈ అక్రమాలు, అవకతవకలు నిరంతరంగా, నిరాటంకంగా జరిగిపోతూనే ఉంటాయి. ఇళ్లు, ఒళ్లు మరిచి రాత్రింబవళ్లు కష్టపడి చదివే విద్యార్థుల జీవితాలు అంధకారం**

దామెర్ల సాయిబాబ

అయ్యవారు ఏంచేస్తున్నారంటే చేసిన తప్పులు దిద్దుకుంటున్నారన్నట్టుగా ఉంది ఇంటర్మీడియేట్ బోర్డు వ్యవహారం. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన కీలకమైన విషయాలపై నిర్ణయాలు తీసుకోవడంలోనూ, పరీక్షల నిర్వహణలోనూ చివరకు ప్రశ్నపత్రాలు రూపొందించడంలోనూ ఇంటర్‌బోర్డు చేస్తున్న విన్యాసాలు అన్నీఇన్నీకావు. గుర్తింపులేని కాలేజీలు నడుస్తున్నా, మరి కొన్ని నిబంధనలు పాటించకపోయినా, ఇంకొన్ని ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నా పట్టించుకోలేని దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. ప్రశ్నలు రూపొందించడంలో పొరపాట్లు జరగడం, ఆతర్వాత వాటికి మార్కులు కలుపుతామని చెప్పడం ఆనవాయితీగా మారిపోయింది. చివరకు కీలకమైన ఎంసెట్ పరీక్షాపత్రాల్లో కూడా పొరపాట్లు జరుగుతున్నాయంటే ఏమనుకోవాలి? ఎవరిని నిందించాలి? మరోకపక్క మారిన, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తల్లిదండ్రుల ఆకాంక్షను దృష్టిలో ఉంచుకొని అవసరమైన విద్యను అందించడంలో పాలకులు అంతగా సఫలీకృతులు కాలేపోతున్నారు. ఇదేదో తెలుగు రాష్ట్రాల్లో కొత్త ప్రభుత్వాలు వచ్చిన తర్వాత జరుగుతుందని చెప్పడం లేదు. ఏనాటి నుంచో ఆరంభమై రానురాను పెరిగిపోతున్నది. లక్షలాది రూపాయలు ప్రభుత్వరంగంలో విద్యాబోధనకు వెచ్చిస్తూనే ఉన్నారు. అందుకు తగిన ఫలితాలు అందడం లేదు. పరీక్షావిధానంలో ఎన్ని మార్పులు,చేర్పులు చేశారో చెప్పలేం. ఒకసారి తప్పు జవాబుకు మైనస్ మార్కులంటారు. మరొకసారి మైనస్ మార్కులు విధానాన్ని తీసివేశామంటారు. ఇక అన్నింటికంటే అస్తవ్యస్తమైన ఈ పరిస్థితుల్లో వెయిటేజి మార్కులు వద్దు అని ఎందరో విద్యారంగ నిపుణులే ఎన్ని విధాలుగా చెప్పినా పట్టించుకోని పెద్దలు వెయిటేజి విధానాన్ని అమలుకు శ్రీకారం చుట్టారు.మళ్లీ ఇప్పుడు తాజాగా విద్యాసంవత్సరం పూర్తి అయిన తరువాత ఆకస్మికంగా వెయిటేజి విధానాన్ని శాశ్వతంగా ఎత్తివేస్తూ ఉత్తర్వులు జారిచేశారు. ప్రభుత్వరంగంలో విద్యాప్రమాణాలు పడిపోతున్నాయనే ప్రచారంతో ప్రైవేట్‌రంగం పుంజుకుంటున్నది. అన్నింటికంటే ముఖ్యంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఏం జరుగుతున్నది? పాఠాలు ఎలా చెప్తున్నారు? ఎన్ని పోస్టులు ఎంతకాలం ఖాళీగా ఉన్నాయి? అందువల్ల విద్యార్థులకు జరుగుతున్న నష్టం ఏమిటనేది అంచనా వేసి అధ్యయనం చేసి లొసుగులను సరిదిద్దే పర్యవేక్షణ యంత్రాంగం దాదాపు లేదనే చెప్పాలి. ప్రధానంగా ఇంటర్మీడియేట్ విద్యార్థుల భవిష్యత్ నిర్ణయంలో ఎంతో కీలకపాత్ర వహిస్తున్నది. పాఠశాల విద్యకు, ఉన్నత విద్యకు ఇంటర్ విద్య ఒక వారధిలా పనిచేస్తుంది. ఈస్థాయిలోనే ఇంటర్ విద్యార్థులు తమ గమ్యాన్ని ఎంచుకొని భవిష్యత్తుకు బాటలు వేసుకుంటారు. ఈ విధానంలో ఎన్ని మార్పులు చేశారో, మరెన్నిసార్లు సవరణలు చేశారో చెప్పలేం. ఇప్పుడు తాజాగా ఎంసెట్ మార్కులకు ఇరవైఐదు శాతం ఇంటర్ మార్కులు వెయిటేజిని కలిపే విధానాన్ని రద్దు చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు ఎంసెట్ మార్కులకు డెబ్బైఐదు శాతం వెయిటేజి ఇంటర్‌లోనే భాషేతర సబ్జెక్టుకు అంటే ఆరువందల మార్కులకు ఇరవైఐదు శాతం వెయిటేజి ఇచ్చి ర్యాంకు కేటాయించేవారు. ఇక ఈసారి నుంచి ఇంటర్ మార్కులతో సంబంధం లేకుండానే ఎంసెట్ స్కోరును మాత్రమే పరిగణనలోకి తీసుకునే విధంగా జీవో జారీచేశారు. కరోనా కారణంగా గత మూడు సంవత్సరాలుగా ఇంటర్ వెయిటేజిని తొలగించారు. అయితే ఇప్పుడు దాన్ని శాశ్వతంగా రద్దుచేస్తూ గతంలోని జీవోను సవరిస్తూ తాజాగా విద్యాశాఖ కార్యదర్శి జీవో నెం.18ని జారీచేశారు. వాస్తవంగా ఎంసెట్‌కు ఇంటర్‌మార్కులను వేయిటేజి కింద కలిపే విధానం పట్ల అప్పట్లోనే తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. అయినా 2008లో మొదటిసారిగా ఇంటర్మీడియేట్ మార్కులను వేయిటేజీగా కలిపారు. అప్పటి నుంచి ఇంటర్మీడియేట్ పరీక్షలకు గతంలో లేని ప్రాధాన్యత సంతరించుకున్నది. ప్రైవేట్ కాలేజీల ప్రాబల్యం పెరిగిపోయింది. ఎంసెట్‌లో కేవలం ఒకటి, రెండు మార్కుల తేడాతో వందల ర్యాంకులతో వెనుకబడిపోయి మెడిసిన్, పేరు మోసిన కాలేజీల్లో ఇంజినీరింగ్ చదివే అవకాశం కోల్పోయిన విద్యార్థులు ఎందరో ఉన్నారు. ఎంసెట్ అనేది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసే అత్యంత కీలకమైంది. దీనితో ఇంటర్

**ఒక్క మాట**

మార్కుల వేయిటేజి కలిపే విషయంలో ఆనాడే కుప్పలుతెప్పలుగా అభ్యంతరాలు వచ్చాయి. అసలు ఎంసెట్ పరీక్షలనే తీసివేయాలనే వాదన కూడా బయలుదేరింది. అంతకు ముందు లాగానే కేవలం ఇంటర్మీడియేట్ మార్కుల ఆధారంగా ప్రొఫెషనల్ కోర్సుల్లో అడ్మిషన్ ఇవ్వాలని మరికొందరు డిమాండ్ చేశారు. అయితే ఈ వేయిటేజి ఇవ్వడం వల్ల అరకొర వసతులతో బోధనా సిబ్బంది కొరతతో ప్రభుత్వ జూనియర్‌కళాశాలలో చదువుతున్న విద్యార్థులు నష్టపోతారని ఆనాడు ఎందరో నిపుణులు ఎన్ని రకాలుగా చెప్పినా పట్టించుకోలేదు. అనేక తర్జనభర్జనల అనంతరం ఈ విషయంలో అభిప్రాయసేకరణ కోసం ప్రొఫెసర్ దయారత్నం ఆధ్వర్యంలో ఒక కమిటీని అప్పటి పాలకులు నియమించారు. ఆ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి ముఖ్యమైన కేంద్రాల్లో సమావేశాలు పెట్టి అభిప్రాయాలు సేకరించింది. ఎక్కువ మంది ఎంసెట్ ఉండాలనే అభిప్రాయాన్ని వెల్లడించారు. అసలు గతంలో జరుగుతున్నది పరిశీలిస్తే ప్రొఫెషనల్ కోర్సుల్లోకి ప్రవేశం ఇంటర్మీడియేట్ లేదా ఆనాడు ఉన్న పీయూసీ లేక మల్టీపర్పస్ పాఠశాలలో పన్నెండోతరగతి పాస్‌అయిన విద్యార్థులకు వారి మార్కులను బట్టి నేరుగా సీట్లు కేటాయించేవారు. కానీ రాను రాను ఆ పరీక్షల నిర్వహణ కష్టంగా మారడం, కాపీయింగ్‌ను నిరోధించలేకపోవడంతో ఆనాడు ఎంసెట్ విధానాన్ని ప్రవేశపెట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్ పరీక్షలకు అప్పటికే రెండువేలకు పైగా కేంద్రాలుండగా ఎంసెట్ కేవలం మూడువందల కేంద్రాలకు కుదించారు. అందువల్ల పర్యవేక్షణ పకడ్బందీగా ఉంది. అవకతవకలకు అవకాశం లేకుండా ఉంటుందని భావించారు. కొన్ని ప్రైవేట్ యాజమాన్యాల ఒత్తిడికి తలొగ్గి రాజకీయ జోక్యంతో వేయిటేజి విధానాన్ని అమలులోకి తీసుకువచ్చారనే ఆరోపణలను కొట్టివేయలేం. ఎంసెట్ పరీక్షల్లో కూడా ఇప్పటివరకు ఒక్కసారి కూడా తప్పులు లేకుండా పరీక్షాపత్రాలను రూపొందించలేకపోయారంటే నిర్వాహకుల సామర్థ్యం అర్థం చేసుకోవచ్చు. ఇక లీక్‌ల గురించి ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిదేమో. ఒక యేడాది అయితే పేపర్లకు పేపర్లే అమ్ముకున్నారు. మరొకసారి పేపర్లు రూపొందించిన ఆ ప్రొఫెసరే అమ్ముకొని పట్టుబడ్డాడు. మొన్న 2016లో తెలంగాణలో మెడికల్ విద్యకు జరిగిన పరీక్షల్లో ప్రశ్నపత్రాలు సంపాదించి ర్యాంకులు సాధించిన కొందరు ప్రబుద్ధులు బయటపడ్డారు. ప్రభుత్వం సిఐడి దర్యాప్తునకు ఆదేశించింది. పోలీసులు ఆగమేఘాల మీద రంగంలోకి దిగి లీకులకు మూలకారకుడైన వ్యక్తిని అరెస్టు చేశారు. ఇంటర్మీడియేట్ పరీక్షాపత్రాలు లీక్ అయిన సందర్భాలు కూడా ఎన్నో ఉన్నాయి. ఆ కేసులన్నీ ఏమయ్యాయో, ఎవరి మీద చర్యలు తీసుకున్నారో ఇప్పటికీ తెలియదు. ఇక ఇంటర్మీడియేట్ పరీక్షల నిర్వహణ, మూల్యాంకనం సమర్థవంతంగా నిర్వహించలేకపోతున్నారనే ఆరోపణలు వినిపిస్తూనే ఉన్నాయి. ప్రాక్టికల్స్ పరీక్షల్లో కొన్ని ప్రైవేట్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు వస్తున్న మార్కులను పరిశీలిస్తే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తాయి. ఇంటర్మీడియేట్ స్థాయిలో నిర్ణయాలపై కొన్ని ప్రైవేట్ యాజమాన్యాలు ఎంత బలంగా ప్రభావం చూపుతున్నాయో జరిగిన, జరుగుతున్న సంఘటనలు పరిశీలిస్తే అర్థమవుతుంది. గుర్తింపులేని ఇంటర్మీడియేట్ కాలేజీలు యేళ్లతరబడి కొనసాగుతున్నాయంటే అర్థం చేసుకోవచ్చు. వీటన్నింటికి ప్రభుత్వపరంగా బాధ్యులైన అధికారులపై చట్టపరంగా పటిష్టమైన చర్యలు తీసుకోలేకపోవడం వల్లనే పరిస్థితి అంతకంతకు దిగజారుతున్నది. గతంలో ఒకసారి ఇంటర్మీడియేట్ పరీక్షాపత్రాలకు సంబంధించి అప్పటి విద్యాశాఖమంత్రి ముద్దు కృష్ణమనాయుడు రాజీనామా చేయగా, పదోతరగతి ప్రశ్నపత్రాలకు సంబంధించి రామచంద్రరావును మంత్రి పదవి నుంచి తప్పించారు. కానీ ఈ పరీక్షల నిర్వహణలో కీలకపాత్ర వహిస్తున్న అధికారులకు మాత్రం ఎలాంటి ఇబ్బందులు కలగడం లేదు. ఒక్కనిమిషం ఆలస్యమైతే పరీక్షలకు అనుమతించని లాంటి కఠిన నిర్ణయాలు తీసుకుంటున్న పాలకులు విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటూ అక్రమాలకు, నిర్లక్ష్యానికి బాధ్యులైన అధికారులను తొలగించడమేకాదు, క్రిమినల్ కేసులు పెట్టి ప్రాసిక్యూట్ చేయాలి. ప్రభుత్వం అంతకఠినంగా వ్యవహరించకపోతే ఈ అక్రమాలు, అవకతవకలు నిరంతరంగా, నిరాటంకంగా జరిగిపోతూనే ఉంటాయి. ఇళ్లు, ఒళ్లు మరిచి రాత్రింబవళ్లు కష్టపడి చదివే విద్యార్థుల జీవితాలు అంధకారం అవుతాయి. ●

# పది పరీక్షలు నేర్పుతున్న పాఠాలు!

తండ ప్రభాకర్‌గౌడ్


పది పరీక్షల పేపర్లు లీకేజీనా, మాల్ ప్రాక్టీసా అన్న మీమాంస ప్రక్కకు పెడితే సాధారణంగా జరగాల్సిన బోర్డు పరీక్షలు ఎందుకింత గందరగోళానికి దారితీసాయి? ఇన్విజిలేటర్ల సస్పెన్షన్ నుండి ప్రతిపక్ష నాయకుల అరెస్టు వరకు పరిస్థితులు దారితీయడానికి కారణమెవరు? చూచిరాత పోటీల్లా మారిన టెన్త్ ఎగ్జామ్స్ అవసరమా?ఎస్‌ఎస్‌సి పరీక్షలు రద్దు చేయాలా? ఇలా అనేక ప్రశ్నలు నేడు చర్చకువస్తున్నాయి. నిజానికి పది పరీక్షలు గత కొన్ని సంవత్సరాలుగా ప్రహసనంగా మారాయి. అవాంఛనీయ ఉత్తీర్ణత శాతాన్ని నిజమైన ప్రగతిగా భావిస్తున్నారు. ఇంటర్ విద్యావ్యాపారాన్ని చూసీచూడనట్లు వదిలేస్తున్నారు. కొన్ని జిల్లాల్లో అధికారులు నూరుశాతం ఫలితాలు సాధించాలని టీచర్లను ఆదేశాలు ఇస్తున్నారు.ఎవరికి వారు మా జిల్లా ఫలితాల్లో తొలిస్థానాల్లో నిలవాలని చూస్తున్నారే కానీ పరీక్షల నిర్వహణలో ప్రమాణాల జోలికి వెళ్లడం లేదు. పేరుకు సీసీ కెమెరాలు పెట్టినా అవి కేవలం సెంటర్ చీఫ్ సూపరింటెండెంట్ రూపంలో మాత్రమే ఉంటాయి. విద్యార్థుల రూమ్‌లో జరిగే చూచిరాతను నిరోధించే మార్గాలు అన్వేషించడం లేదు. కొన్ని చోట్ల ప్రయోగాత్మకంగా అన్ని రూమ్‌లలో కెమెరాలు పెడితే గతంలో తల్లిదండ్రులే వద్దనిఆందోళనలు చేశారు.దాంతో ప్రభుత్వం అవి కూడా తీసేసింది. పది పరీక్షలు జరుగుతున్న తీరు పాఠశాల విద్యపట్ల గత కొంతకాలంగా ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిలువుటద్దమని చెప్పవచ్చు. ప్రధానంగా విద్యాపర్యవేక్షణ, తనిఖీ రాష్ట్రంలో పడకేసింది. ఒక జిల్లాలో విద్యాపర్యవేక్షణకు ఆయువుపట్టయిన జిల్లా విద్యాశాఖాధికారి పోస్టులు సంవత్సరాలుగా ఇంఛార్జీలతో నెట్టుకొస్తున్నారు.ఐదు నుండి ఆరు మండలాలకు ఒక మండల విద్యాశాఖాధికారిగా హైస్కూల్ ప్రధానోపాధ్యాయులను ఇంఛార్జిలుగా నియమించారు. దీనివల్ల హైస్కూల్‌లో పర్యవేక్షణ లేక విద్యాప్రమాణాలు పడిపోతున్నాయి. సీనియర్ టీచర్ హెచ్‌ఎమ్ బాధ్యతలు,కాంప్లెక్స్ పరిధిలో 20కి పైగా స్కూళ్లపర్యవేక్షణ చూసేసరికి అతని సబ్జెక్టు వెనుకబడిపోవడం జరుగుతోంది.అనేక హైస్కూళ్లలో సబ్జెక్టుటీచర్లు లేక ప్రాథమికపాఠశాలల్లో చెప్పే టీచర్లను సర్దుబాటుచేశారు.వీరికి విషయ నైపుణ్యం తక్కువ కావడం వల్ల ఫలితాలపై ప్రభావం పడుతోంది. 2006-07 సక్సెస్ ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టాక ఐదు వరకు తెలుగు మాధ్యమంలో చదివిన విద్యార్థిని ఆరులోకిఆంగ్ల మాధ్యమంలో ప్రవేశం కల్పించారు.దీనివల్ల ప్రతి తరగతిలో 50 నుండి 60 శాతం విద్యార్థులు కనీసం పాఠ్యపుస్తకం చదవలేని స్థితిలోఉంటున్నారు. ఇక వీరికిఅందులోని విషయజ్ఞానం అర్థమై సొంతమాటల్లో ఇంగ్లీషులో రాయాలంటే రాయలేకపోతున్నారు. వీరి బాధను ఎవరు అర్థంచేసుకోవడంలేదు. వీరు భవిష్యత్తులో పోటీలోనిలిచే అవకాశాలు తక్కువ. అక్కడికక్కడ కొడిగట్టిన దీపంలా మిగిలిన తెలుగుమీడియం విద్యార్థుల న్యూనతాభావానికిలోనై చదువు వెళ్లదీస్తున్నారు.మన ఊరు,మనబడి కింద అభివృద్ధి ప్రారంభించినా జరగాల్సిన నష్టంజరిగిపోయింది.ప్రభుత్వం రేషనలైజేషన్‌తో మార్పులకు శ్రీకారం చుట్టాలి. జిల్లా పరిషత్ గురుకుల పాఠశాలలుగా ప్రసుత్త హైస్కూళ్లను మార్పుచేయాలి. ప్రతిమండలానికి రెండునుండి మూడు జెడ్‌పి హైస్కూళ్లను రెసిడెన్షియల్ పాఠశాలలుగా అప్‌గ్రేడ్‌చేయాలి.పాఠశాల విద్యలో కెజి నుండి పిజివరకు ఇంచార్జీ అధికారులు అనేవ్యవస్థను తక్షణమే రద్దుచేయాలి.హైస్కూల్ హెచ్‌ఎం,ఎమ్ఇఒ పోస్టులను భర్తీచేయాలి.అడ్మిషన్లు, టిసిలు, పరీక్షలు తరగతి గదిబోధన పర్యవేక్షణకు మెరుగైన విధానాలుప్రవేశపెట్టాలి.1 నుండి 10తరగతుల వరకు అన్నిపరీక్షలు సీసీకెమెరాల పర్యవేక్షణలోనే జరిగేలా చేయాలి.●

# ఫ్లోరైడ్ సమస్యను పరిష్కరించలేరా?



డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాసవర్మ

ఎన్నో తరాలుగా ప్రకాశం జిల్లా ప్రాంత ప్రజల్ని ఫ్లోరోసిస్ వ్యాధి పట్టి పీడిస్తోంది. తాగునీటిలో మితిమీరిన ఫ్లోరైడ్ చేరి ఆ నీటిని తాగిన ప్రకాశం జిల్లా వాసులు ముఖ్యంగా పశ్చిమ ప్రకాశం ప్రజలు దుర్భర పరిస్థితుల్ని ఎదుర్కొంటున్నారు. యాభై యేళ్లు కూడా నిండకుండానే కాళ్లూచేతులు పనిచేయక సత్తువ లోపించి ఫ్లోరైడ్ బాధిత ప్రాంతాల్లోని ప్రజలు నరకం అనుభవిస్తున్నారు. భూమిలోని నీళ్లల్లో ఫ్లోరైడ్ శాతం ఎక్కువ ఉండటం వల్ల అవసరమైన దానికన్నా ఎక్కువ మొతాదులో ఫ్లోరైడ్ నీరు తాగిన వారి శరీరంలో చేరుతూ ఉంటుంది. తాగేనీటిలో ఫ్లోరైడ్ శాతం 1.5 పిపిఎం మించితే ప్రమాదకరమని భారతీయ ప్రమాణాల సంస్థ పేర్కొంటోంది. అయితే ప్రకాశంజిల్లాలోని చాలా ప్రాంతాల్లో ఇది 1.5 పిపిఎం నుంచి 14 పిపిఎం వరకు ఉంది. ప్రకాశం జిల్లాలోని కొండపి, కనిగిరి, మార్కాపురం, సంతనూతలపాడు తదితర నియోజకవర్గాల్లోని చాలా ప్రాంతాల్లో ఫ్లోరైడ్ బాధిత ప్రజల పరిస్థితి దారుణం. ఈ నేపథ్యంలో 1995లో అప్పటి ముఖ్యమంత్రి విజయ భాస్కరరెడ్డి హయాంలో ప్రకాశం జిల్లా ఫ్లోరైడ్ బాధిత ప్రాంతాలకు నీరందించేందుకు వెలిగొండ ప్రాజెక్టు రిపోర్టును తయారు చేశారు.ఈ ప్రాజెక్టు రిపోర్టు ప్రకారం కృష్ణా నదిపై ఉన్న శ్రీశైలం రిజర్వాయరు నుండి 10.7 టిఎంసిల నీటిని మూడువేల క్యూసెక్కుల డిశ్చార్జ్ సామర్థ్యంతో ఏడు మీటర్ల వ్యాసం గల సొరంగం ద్వారాను అక్కడ నుండి కాలువ ద్వారా సుంకేశుల, గొట్టిపడియ, కాకర్ల వద్ద ఆనకట్టల నిర్మాణం ద్వారా ఏర్పడే నల్లమల జలాశయానికి తీసుకువెళ్లడానికి ప్రతిపాదించారు. ఆ తర్వాత ఎన్టీఆర్ అధికారంలోకి రాగా ఆయననుండి అధికారం చేజిక్కించుకున్న చంద్రబాబు ఈ మొదటి దశ నిర్మాణానికి 1996 మార్చి 5న శంకుస్థాపన చేశారు. కానీ అప్పటి నుంచి 2004 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారం కోల్పోయే వరకు కనీసం ప్రాజెక్టు పనులు కూడా మొదలుపెట్టకుండా కేవలం చంద్రబాబు శంకుస్థాపనకే పరిమితమయ్యారు.అయితే 2004లో అధికారంలోకి వచ్చిన డా.వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి జలయజ్ఞంలో భాగంగా రెండు దశలతో కూడిన వెలిగొండ ప్రాజెక్టును చేపట్టేందుకు నిర్ణయించారు. దీని ప్రకారంపైన చెప్పిన మొదటి దశతోపాటు రెండో దశలో 8,582 క్యూసెక్కుల ప్రవాహ సామర్థ్యంతో 9.2 మీటర్ల వ్యాసంతో మరోసొరంగం నిర్మించడానికి ఈ జంట సొరంగాల ద్వారా మొత్తం 43.5 టిఎంసిల కృష్ణానది నీటిని కొల్లం వాగు సమీపంలో శ్రీశైలం రిజర్వాయరు నుండి సొరంగాల ద్వారా నల్లమల జలాశయంలోనికి అక్కడి నుండి తీగలేరు, గొట్టిపడియ, తూర్పుమెయిన్ కెనాల్స్ ద్వారా ప్రకాశంజిల్లా పశ్చిమ ప్రాంతంతోపాటునెల్లూరు, కడపజిల్లాలకు తరలించడానికి నిర్ణయించి వెలిగొండ ప్రాజెక్టుకు 2004 అక్టోబరు 27న డా.వై.ఎస్ రాజశేఖర్



రెడ్డి శంకుస్థాపన చేశారు. ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని కరవు ప్రాంతాల్లో 4,472 లక్షల ఎకరాలకు సాగునీరందించడంతోపాటు 14,800 ఎకరాల ఆయకట్టును స్థిరీకరించడం, ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలతోపాటు మొత్తం 15.25లక్షల మందికి తాగు నీరు అందించేందుకు నిర్మిస్తున్న వెలిగొండ ప్రాజెక్టు సాంకేతికంగా అత్యంత సంక్లిష్టమైనది. ఈ ప్రాజెక్టులో ఏడుమీటర్ల వ్యాసం గల సొరంగం పొడవు 18.798 కిలోమీటర్లు కాగా 9.2 మీటర్ల వ్యాసం గల సొరంగం పొడవు 18.787 కిలోమీటర్లు. ఈ రెండు సొరంగాలు కూడా నల్లమల కొండల లోపలనుండి సాగి నల్లమల సాగర్ రిజర్వాయరుకు నీటిని చేరుస్తాయి. ఈ టన్నెల్‌పైన ఉన్న వెలుగొండల్లోనే రాజీవ్‌గాంధీ వన్యప్రాణి అభయారణ్యం ఉంది. కాలువలు సొరంగాల ద్వారా తవ్వటం వల్ల ఈ అభయారణ్యానికి ఎటువంటి ఇబ్బంది లేకపోయినా ఈనిర్మాణ క్రమంలో వెలుగొండల్లో పర్యావరణానికి ఎటువంటి ముప్పులేకుండా ప్రాజెక్టును నిర్మించవలసి ఉంది. ఇన్ని జాగ్రత్తల మధ్య ఎట్టకేలకుప్రాజెక్టు పనులను వైఎస్సార్ ప్రభుత్వం 2005 అక్టోబర్‌లో ప్రారంభించింది. అయితే ఈ సొరంగాలు తవ్వేక్రమంలో మట్టి, సుద్దరాయితోపాటు అత్యంత గట్టిదనంతో కూడిన రాయి ఉండటం వల్ల సొరంగమార్గ నిర్మాణంలో అనేక సాంకేతిక సమస్యలను ఎదుర్కోవలసి వచ్చింది. అయినా సరే డా.రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం మరింత పట్టుదలతో పనులను ముందుకు తీసుకెళ్లింది. టన్నెల్ తవ్వడానికి జర్మనీ నుండి అత్యంత ఆధునిక టెక్నాలజీతో కూడిన టన్నెల్ బోరింగ్ మెషిన్ (టి.బి.ఎమ్)ను రప్పించి ఒకటవ టన్నెల్ పనులను 2008లో మొదలుపెట్టారు. ఆ తర్వాత అమెరికా నుండి మరో టి.బి.ఎమ్‌ను రప్పించి 2009లో రెండవ టన్నెల్ తవ్వకం మొదలుపెట్టారు. అయితే తరువాత వచ్చిన రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాజెక్టు నిర్మాణాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేశాయి.2014లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యే నాటికే ఏడు మీ.వ్యాసం గల సొరంగం 11,568 కిలోమీటర్లమేర 9.2మీ.వ్యాసం గల సొరంగం 8,767 కిలోమీటర్ల పూర్తయిపోయింది. ఆయన హయాంలోని ఐదేళ్లకాలంలో కేవలం టన్నెల్-1లో 4.33 కిలోమీటర్లు, టన్నెల్-2లో 2.35 కిలోమీటర్లు మాత్రమే తవ్వగలిగారు.చంద్రబాబు హయంలో వెలిగొండ ప్రాజెక్టుపై నిరంతరం సమీక్షలు చేయడం తప్ప ప్రాజెక్టులో పనుల్లో మాత్రం ఏమాత్రం పురోగతి సాధించలేకపోయారు. 2014లో అధికారం చేపట్టిన చంద్రబాబు వెలుగొండను 2016 కల్లా పూర్తి చేస్తామని చెప్పారు. మళ్లీ 2017 డిసెంబర్ కల్లా తొలిదశ ద్వారా నీరందిస్తామన్న చంద్రబాబు చెప్పినట్టు చేయలేకపోగా 2019లో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ముందే ప్రాజెక్టు ద్వారా నీళ్లందిస్తామని మళ్లీ చెప్పుకున్నారు.కానీ ఇలా చంద్రబాబు తన ఐదేళ్లపదవీ కాలమంతా ప్రజల్ని మభ్యపెట్టి కాలం వెళ్లబుచ్చటం తప్ప అయిన హయాంలో ప్రాజెక్టుపనులు ముందుకు సాగలేదు.వై.ఎస్.జగన్ ప్రభుత్వం వచ్చిన వెంటనే టన్నెల్స్ మిగిలిన పనులకు రివర్స్ టెండరింగ్ ద్వారా బిడ్‌లను ఖరారుచేసి రూ.62 కోట్లను ఆదా చేయగలిగింది. టన్నెల్-1లో మిగిలిన 2.90 కి.మీ తవ్వి మొదటి టన్నెల్ పనులు రికార్డు సమయంలో పూర్తి చేయగలిగారు. ఇక 9.2మీ. వ్యాసంగల రెండో టన్నెల్‌లో5.92 కి.మీ పూర్తి చేశారు.ఇక మిగిలిన 1.75 కి.మీ సొరంగాన్ని, ఇతర పనులను ఈ యేడాది అక్టోబర్ చివరి కల్లా పూర్తిచేసి మొదటి టన్నెల్ ద్వారా 3వేల క్యూసెక్కుల నీరు, రెండోటన్నెల్ ద్వారా 8,582 క్యూసెక్కులనీటిని విడుదలచేసే లక్ష్యంతో వెలిగొండ ప్రాజెక్టు పనులు చేస్తున్నారు.ప్రాజెక్టుప్రారంభానికి ఎటువంటి ఇబ్బందిరాకుండా ఉండేందుకు రూ.1365 కోట్లు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ నిమిత్తం జగన్ ప్రభుత్వం గత యేడాది నిధులను ఖర్చు చేసింది. ●

## రంజాన్ శుభాకాంక్షలు

ఒంగోలు టౌన్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త



రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులకు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌లు శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ క్రమశిక్షణ, దాతృత్వం ధార్మిక చింతనల కలయికన్నారు. మత సామరస్యానికి పరస్పర సదావగాహనకు ప్రతీకగా రంజాన్ నిలుస్తుందన్నారు. ప్రతి ఇంటా పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

## రాష్ట్ర పోలీస్ బాస్ రాజేంద్రనాద్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలసిన గరటయ్య

అద్దంకి రూరల్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త



రాష్ట్ర డీజీపీ కే.వీ.రాజేంధ్రరాద్ రెడ్డిని శుక్రవారం సీనియర్ వైసీపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచు గరటయ్య మర్యాద పూర్వకంగా కలిశారు. డీజీపీకి పుష్పగుచ్ఛం అందించారు. ఆయన వెంట బాచిన చెంచు ప్రసాద్ ఉన్నారు.

ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక వార్త




# రైతును రారాజు చేస్తా



- రైతు ఉత్పత్తులకు అంతర్జాతీయ ఖ్యాతి తెస్తా
- రైతుల ఆత్మీయ సమావేశంలో చంద్రబాబు

ఒంగోలు, ప్రభాతవార్తప్రతినిధి

రైతు బిడ్డగా రైతాంగం కోసం నిరంతరం శ్రమిస్తున్నానని, రైతును రారాజుగా చేసే సాకారం రానున్న రోజుల్లో సాఫల్యం కానుందని టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. చంద్రబాబునాయుడు మూడో రోజు పర్యటనలో భాగంగా రైతులతో శక్రవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. రైతులను ఉద్దేశించి చంద్రబాబు మాట్లాడుతూ గ్రామాన్ని ప్రపంచానికి అనుసంధానం చేయడం ద్వారా రైతులు పండించే ఉత్పత్తులను ఈ ట్రేడింగ్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా అమ్ముకోవచ్చని అన్నారు. వ్యవసాయ రంగంలో సాంకేతికను ఉపయోగించుకుని నాణ్యమైన ఉత్పత్తులను పండించే విధంగా చేస్తానని అన్నారు. భూసార పరీక్షల ద్వారా నేల స్వభావం ఆధారంగా పంటలు సాగు చేసి తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించే విధంగా పంటలను సాగు చేయడం జరుగుతుందన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని అమలు చేసేందుకు రాష్ట్రంలో రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించామని అన్నారు. మహారాష్ట్ర నుంచి సుభాష్‌పాలేకర్‌ను పిలిపించి రైతులకు ఉపయోగపడే సలహాలు, సూచనలు ఇప్పించామని అన్నారు. రైతు సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాను కాబట్టే నీటి వసతి కల్పించడమే ప్రధాన ఉద్దేశంగా భావించి నదుల అనుసంధానానికి శ్రీకారం చుట్టామన్నారు. వ్యవసాయ రంగంలో ఆధునీకరణ కోసం స్ప్రింకర్లు, ట్రాక్టర్లు, ఇతరత్ర యంత్ర పరికరాలు సబ్సిడీపై అందించామని అన్నారు. రైతులు తమ ఉత్పత్తులను నిల్వ చేసుకోవడానికి కోల్డ్ స్టోరేజీలను ఏర్పాటు చేశామన్నారు. యాప్‌ల సాయంతో ట్యాక్సీలు, బైక్‌లను బుక్ చేసుకుని సురక్షితంగా గమ్యస్థానాలకు చేరినట్టే రైతులు కూడా వారు పండించే ఉత్పత్తులను మార్కెట్ చేసుకోవడానికి మంచి ధరకు అమ్ముకోవడానికి కొనుగోలు దారులతో నేరుగా కనెక్ట్ కావచ్చున్నారు. ఫోన్‌లోని యాప్‌తో మీ వద్ద ఉండే యంత్రాలు, ట్రాక్టర్లు కూడా ఇతరులకు అద్దెకు ఇవ్వవచ్చని అన్నారు. విచక్షణ రహితంగా పురుగుమందులను వాడకం వలన రైతులు నష్టపోతున్నారని, పురుగు మందు పిచికారి చేయడం పట్ల పంటలకు నష్టం కలుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒక పని అనుకుంటే దానిని సాధించేంతవరకు నిద్ర పోనని ఆ విషయం మీకు తెలుసునని అన్నారు. 25ఏళ్లలోనే ప్రపంచంలోనే ఎక్కువ మంది కోటీశ్వరులు ఉండే నగరంగా హైదరబాద్ మారిందంటే టీడీపీ ముందుచూపేనని అన్నారు. కరెంటు ఉత్పత్తికి బొగ్గు, నీరే కాకుండా ఎండను వినియోగిస్తున్నామని అన్నారు. మీ పొలాల్లోని నీటి మోటారులకు మీటర్లు పెడుతున్నారని, వీటితో రైతుల మెడకు ఉరితాళ్లు బిగిస్తున్నారని అన్నారు. రైతుల పంటల భీమా పథకానికి సంబంధించి సొమ్ములో కొంత కేంద్రం కడితే మిగిలింది రాష్ట్ర ప్రభుత్వం, రైతులు కడతారని అన్నారు. ప్రకృతి వైపరీత్యాలతో పంటలను నష్టపోతే ఆ సొమ్ము మీకు వస్తుందనే నమ్మకం ఉండేదని, ప్రస్తుత ముఖ్యమంత్రి ఆ నమ్మకాన్ని ఒమ్ము చేశారని అన్నారు. పంటల భీమా సొమ్ము కట్టకుండా కట్టానని అసెంబ్లీలోనే అబద్దాలు చెప్పాడని అన్నారు. మొట్టమొదటి సారిగా రైతుల కోసం అసెంబ్లీలో పోడియం వద్ద నేలపై కూర్చున్నానని అన్నారు. పంటల భీమా సొమ్ము కట్టని ప్రభుత్వ డొల్లతనాన్ని బయటపెట్టానని అన్నారు. జగన్ నోరు విప్పితే అబ్దదమని, ఎవరైనా ప్రశ్నిస్తే దౌర్జన్యమేనని అన్నారు. రాష్ట్రంపై రూ.10లక్షల కోట్లు అప్పు ఉందని, అది అంతా జగన్‌మోహన్‌రెడ్డో, నేనో తీర్చమని, అదంతా మీపై భారం పడి తీర్చాల్సి ఉంటుందని అన్నారు. సమాజం, రాష్ట్రం శాశ్వితం అనే ఆలోచన లేని వ్యక్తి జగన్ అని అందుకే అన్ని వర్గాల ప్రజలు బాధపడుతున్నారని అన్నారు. వివిధ రైతుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. తొలుత మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు చంద్రబాబుతో ఫొటో దిగే పక్రియ నిర్వహించారు.







## వై.పాలెంలో చంద్రబాబు సభావేదిక వద్ద ఏర్పాట్లు పర్యవేక్షించిన గొట్టిపాటి

అద్దంకి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త



ప్రకాశంజిల్లాలో గత రెండు రోజులుగా గిద్దలూరు, మార్కాపురం నియోజకవర్గాలలో టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించారు. మూడవ రోజున శుక్రవారం యర్రగొండపాలెంలో నారా చంద్రబాబు నాయుడు రోడ్డు షో బహిరంగ సభ నిర్వహించారు. ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అనే నినాదంతో ఈ పర్యటనను చంద్రబాబు కొనసాగించారు. అందులో భాగంగా యర్రగొండపాలెంలో బహిరంగ సభకు సంబంధించి ఏర్పాట్లు అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ పర్యవేక్షించారు. ఈయనతోపాటు కొండిపి ఎమ్మెల్యే డిబివి స్వామి, మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, నూకసాని బాలాజీ, యర్రగొండపాలెం టిడిపి ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు, మన్నె రవీంద్ర, నియోజకవర్గ పరిశీలకులు గోనుగుంట కోటేశ్వరరావులు కూడ పర్య వేక్షించిన వారిలో ఉన్నారు.

## పొగాకు వల్ల అనర్ధాలే

ఒంగోలు టౌన్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త



జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సెయింట్ థెరెసా హైస్కూల్ నందు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ మొబిలైజర్ రాజేశ్వరి మాట్లాడుతూ పొగాకు సేవించడం, నమలడం వల్ల ఆరోగ్యానికి హాని కలుగుతుందని, హృద్రోగ సమస్యలు, క్యాన్సర్‌వల్ల ప్రాణాలకుముప్పు వాటిల్లుతుందన్నారు. బహిరంగంగా ధూమపానం చేస్తే జరిమానా చెల్లించక తప్పదని, 18 సంవత్సరాల వయస్సు లోపు వారిచే పొగాకు ఉత్పత్తులు కొనిపించడం, అమ్మించడం చట్టరీత్యా నేరం అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనం దరావు, పారా స్వచ్ఛంధసంస్థ జిల్లాకో-ఆర్డినేటర్ ఎన్ఎస్‌మూర్తి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జోక్యంతో సద్దుమణిగిన వివాదం


ఒంగోలు టౌన్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త



పెల్లూరు సమీపంలోని అంబేద్కర్ కాలనీలో ఇళ్ల ప్లాట్‌ల వివాదం ముదరడంతో నగర మేయర్ గంగాడ సుజాతతో కలిసి శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి అక్కడకు చేరుకొని తహశీల్దార్ సమక్షంలో స్థానికులతో మాట్లాడారు. డికె భూమి మొత్తం సర్వే చేసి నివేదిక సమర్పించాలని, నివాసాలు ఏర్పాటు చేసుకున్న వారికి ఎక్కడా ఇల్లు లేకుంటే పట్టాలు మంజూరు చేయాలని ఆదేశించారు.

## ప్రజలకు కృష్ణచైతన్య రంజాన్ శుభాకాంక్షలు

అద్దంకి రూరల్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త




ముస్లింలు అత్యంత పవిత్ర మాసంగా భావించే రంజాన్ పండుగ అందరికి శుభాలు చేకూర్చాలని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్ మరియు అద్దంకి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య ఆకాంక్షించారు. అద్దంకి ెూజకవర్గ ప్రజలకు కృష్ణచైతన్య రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియ జేశారు. శాంతికి, ఐకమత్యానికి ప్రతీక అయిన రాంజాన్ అందరికి మేలు చేకూర్చాలని దేశచరిత్రలో లేనివిధంగా సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యంత్రి వై ఎస్ జగన్మోహనరెడ్డికి రాష్ట్ర ప్రజల ఆశిస్సులు మెండుగా ఉండే విధంగా రంజాన్ పర్వదినాన ముస్లిం దేవతలు ఆశీర్వదించాలని కృష్ణచైతన్య అభిలషించారు.

## ఛలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

- డిసిసి అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డి

ఒంగోలు టౌన్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త



అదాని అక్రమ ఆస్తుల పై పార్లమెంట్‌లో చర్చ దరిమిలా బిజెపి సాగిస్తున్న వేధింపులకు నిరసనగా, రాహుల ్గాంధీకి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 24న విజయవాడలోని జింఖానా మైదానంలో జరిగే జై భారత్ సత్యాగ్రహ సభను జయప్రదం చేయాలని డిసిసి అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ అదాని వ్యవహారంపై పార్లమెంట్‌లో చర్చకు భయపడి రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రతో బెంబేలెత్తిపోయిన బిజెపి కక్ష రాజకీయాలు చేస్తున్న వైనాన్ని సత్యాగ్రహ సభలో ఎండగడతామన్నారు. సమావేశంలో పిసిసి అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్, పిసిసి సభ్యులు రసూల్, జిల్లా నాయకులు ప్రసన్నరాజు, బొడ్డు సతీష్, ఉంగరాల శ్రీను, గిడియోన్ పాల్గొన్నారు.

## చైతన్యకు హారతులు పట్టిన జనం

బల్లికురవ, ఏప్రిల్ 21, ప్రభాతవార్త



రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి జగనన్న ప్రభుత్వం చిత్తశుద్దితో ముందుకు పోతుంటే, ప్రతిపక్షాలు అభివృద్ధిని చూసి ఓర్వలేక మతి భ్రమించి మాట్లాడుతున్నారని అద్దంకి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. శుక్రవారం 2వ రోజు మండలంలోని కొణిదెన గ్రామంలో ఇంటింటికి మన ప్రభు త్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. చక్కటి చిరునవ్వులతో చెరగని అప్యాయ తలతో మీ బిడ్డకు తోడుగా నిలబడుతూ అప్యాయతలను పంచిపెడుతున్న ప్రతి అక్కకు, చెల్లెమ్మలకు, ప్రతి అవ్వాతాతలకు, ప్రతి సోదరుడికి, స్నేహితుడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించాలనే లక్ష్యంతో జగనన్న ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. రాష్ట్ర ముఖచిత్రాన్ని



మార్చే విధంగా దేవుడి దయ, మీ అందరి చల్లని ఆశీస్సులతో ప్రభుత్వం అనేక మంచి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. శ్రీకాకుళం జిల్లాలో మూలపేట పోర్టుకు శంకుస్థాపన చేస్తున్నా ప్రతిపక్షాలు ఓర్వలేకుండా ఉన్నాయన్నారు. ఇదేవిధంగా ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ చైతన్య గడపగడపకు కార్యక్రమంలో ముందుక సాగారు. ఈకార్యక్రమలో మండల వైకాపా కన్వీనర్ చింతల పేరయ్య, ఎంపిపి బడుగు శ్రీలక్ష్మి, ఇవో ఆర్‌డి సీతామహలక్ష్మి, కో-ఆప్సన్ సభ్యులు శ్రీనువలి, దివ్వే రామాం జనేయులు, నక్కబొక కలపాడు సర్పంచ్ ధూళిపాళ్లబుల్లిరామయ్య పాల్గొన్నారు.

## ప్రపంచ ధరిత్రి దినోత్సవం

ఒంగోలు టౌన్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త




ప్రపంచ ధరిత్రి దినోత్సవం సంద ర్భంగా క్విస్ ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ దక్షిణామూర్తి మాట్లాడుతూ అడవుల నరికివేత వల్ల ప్రకృతి సమతుల్యం దెబ్బతింటున్నదని, మొక్కలు పెంచడం వల్ల పచ్చదనంతో భూమి రక్షించబడుతుందన్నారు. భూగర్భజలాలు అడుగంటి పోకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నదని, ప్రజలు సామాజిక బాధ్యతగా ఇంకుడు గుంటలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

కొత్తపట్నం బీచ్‌లో... పేస్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు కొత్తపట్నం బీచ్‌లో వ్యర్థ పదార్థాలను సేకరించి వర్మీ కంపోస్ట్ సెంటర్‌లకు పంపించి బ్లీచింగ్ పౌడర్‌ను పల్లెపాలెం పంచాయతీకి అందజేశారు. అనంతరం జరిగిన సభలో బీచ్ పరిసరాలలో పరిశుభ్రత, ఆహ్లాద వాతావరణంపై కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండ్ మద్దిశెట్టిశ్రీధర్ పర్యాట కులకు, స్థానికులకు అవగాహన కల్పించారు. కార్యక్రమం లో ఎఓ రమణబాబు, పల్లె పాలెం ప్రెసిడెంట్ ఆనంద రావు, ఎంపిటిసి నరసింహారావు, పల్లెపాలెం కాపు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# రబీధాన్యం సేకరణలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి





- జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్

ఒంగోలు, ప్రభాతవార్తప్రతినిధి

రబీ ధాన్యం సేకరణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. చెల్లింపులు కూడా త్వరగా జరిగేలా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగింది. మండలి చైర్మన్ ఆళ్ల రవీంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోతుల సునీత, పీడీసీసీ బ్యాంకు చైర్మన్ మాదాసి వెంకయ్య పాల్గొన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాల వారీగా ఈ సమావేశంలో చర్చించారు. రైతు ఉత్పత్తి సంఘాలు (ఎఫ్‌పీజీ) చురుగ్గా, సుస్థిరంగా పనిచేసేలా చూడాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఆదేశించారు. ఆరోమాప్లాంటేషన్ పైనా రైతులు దృష్టి సారించేలా వారిలో అవగాహన పెంచేందుకు చర్యలు చేపట్టాలని ఆయన చెప్పారు. వచ్చే నెల రెండో వారంలో ఈ విషయంపై ప్రత్యేక సదస్సు నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రకృతి వ్యవసాయంపై రైతులలో ఆసక్తి పెంచేందుకు మండల స్థాయి వ్యవసాయ అధికారులే ఆదర్శంగా నిలవాలని, ఈ దిశగా ప్రతి అధికారి ఒక ఎకరం ప్రత్యేకంగా సాగు చేయడంపై దృష్టి పెట్టాలని కలెక్టర్ దిశా నిర్ధేశం చేశారు. పోతుల సునీత మాట్లాడుతూ కోల్డ్ స్టోరేజీల అభివృద్ధి, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు సత్వర పంపిణీ పై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. రైతు రైతులకు అన్ని విధాల అండగా నిలవాలని ఆమె సూచించారు. ఆళ్ల రవీంద్రారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. ఖరీఫన సీజన్ ప్రారంభం కావడానికి ముందుగానే విత్తనాలు, ఎరువులపై దృష్టి పెట్టాలని సూచించారు. మాదాసి వెంకయ్య మాట్లాడుతూ రైతులకు అన్ని వేళలా అండగా నిలిచేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ సిబ్బంది కూడా రైతులకు నిత్యం అందుబాటులో ఉండాలని అన్నారు. కాగా ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రూ.5.86 కోట్లకు గాను కేవలం మరో రూ.3లక్షలు మాత్రమే చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నాయని పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ గ్లోరియా ఈ సందర్భంగా వివరించారు. రబీ సీజన్‌కు గాను ఈనెల 1వ తేదీ నుంచి ధాన్యం సేకరణ పక్రియ ప్రారంబమైందని అన్నారు. ఒక్కో ఎకరాకు 62 బస్తాల చొప్పున సేకరిస్తుండగా ఈ నెల 19వ తేదీ దీనిని 46 బస్తాలకు ప్రభుత్వం కుదించిందని తెలిపారు. గతంలో మాదిరిగానే సేకరించేలా అనుమతివ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ వ్రాయగా ఎకరాకు 60 బస్తాల చొప్పున సేకరించడానికి ఆమోదం లభించిందని ఆమె వివరించారు. మత్స్యశాఖ ఏడీ ఉషాకిరణ్ మాట్లాడుతూ ప్రస్తుతం వేట నిషేధం కొనసాగుతున్నందున అర్హులైన కుటుంబాలకు మత్స్యకార భరోసా డబ్బులను వచ్చే నెల రెండో వారానికి ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఏపీసీఎన్ఎఫ్ రూపొందించిన ప్రకృతి వ్యవసాయంలో ఉపయోగించే ద్రావణాలు, కషాయాలు తయారీ, వినియోగ వివరాలతో కూడిన పుస్తకాలను, నవధాన్యాల సాగు వలన రైతులకు కలిగే ఆర్థిక ప్రయోజనాలు, భూసార పరిరక్షణ వివరాలతో కూడిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి బేబిరాణి, ఆత్మ పీడీ అన్నపూర్ణ, ఏపీసీఎన్ఎఫన డీపీఓ సుభాషిణి, ఏపీఎంఐపీ పీడీ రవింద్రబాబు, జిల్లా ఉద్యానవన అధికారి గోపిచంద్, ఎల్‌డీఎం యుగంధర్, మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు ఉపేంద్ర, మార్క్‌ఫెడ్ డీఎం హరికృష్ణ, వ్యవసాయ శాఖ ఏడీలు, ఏఓలు, ఉద్యానశాఖ అధికారులు, జిల్లా వ్యవసాయ సలహామండలి సభ్యులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు సిసి కెమెరాల పాత్ర కీలకమైంది : ఎస్పీ జిందాల్

- పర్చూరు పోలీస్ స్టేషన్ పరిధిలో సిసి కెమెరాలను ప్రారంభించిన ఎస్పీ

మార్టూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త



నేరాల నియంత్రణకు, నేర పరిశోధనలకు సిసి కెమెరాల పాత్ర ఎంతో కీలకమైందని బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. శుక్రవారం పర్చూరు పోలీస్ స్టేషన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన 32 సిసి కెమెరాలను ఆయన ప్రారంభించారు. పర్చూరు బొమ్మల సెంటర్, వై.జంక్షన్, ఆర్టీసి బస్టాండ్, ఉప్పుటూరు బ్రిడ్జి, జాగర్లమూడి రోడ్డు, నాగులపాలెం తదితర ప్రదేశాలలో 30రోజుల బ్యాక్‌అప్ కలిగిన 5 మెగా పిక్సెల్ హెడ్‌డి క్వాలిటీ ఉన్న32 నైట్ విజన్ సిసి కెమెరాలను దాతలు సహకారంతో ఎస్సై ఎన్.సి.ప్రసాద్ ఏర్పాటు చేశారు. ఈ కెమెరాలను పోలీస్ స్టేషన్‌కు అనుసందానం చేశారు. ఇక నుండి పర్చూరు మండలం పూర్తిగా సిసి కెమెరాల నిఘాలో ఉందన్నారు. అనంతరం సిసి కెమెరాలు అందించిన దాతలను ఎస్పీ వకుల్ జిందాల్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో నేరాలు జరుగుతున్న తీరు. నేరం చేసే విధానాలు పలు విధాలుగా ఉంటున్నాయన్నారు. వాటిని చేధించడం పోలీస్‌శాఖకు సవాల్‌గా మారుతుందన్నారు. నేరాలు జరగకుండా ముందుగానే నియంత్రించాలన్న లేదా నేరం జరిగిన తరువాత నిందితులను గుర్తించేందుకు సిసి కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ముఖ్యమైన కూడళ్ళు, రద్దీ ప్రదేశాలలో నేరాల జరగకుండా ఉండాలంటే ఆ ప్రాంతంలో సిసి కెమెరాలు ఎంతో ఉపయోగమన్నారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో సిసి కెమెరాలుఏర్పాటు చేసుకొని పరిశీలించడం ద్వారా ముందస్తుగా నేరాలు జరగకుండా నియం త్రించవచ్చాన్నారు. పర్చూరు మండల కేంద్రం పూర్తిస్థాయిలో సిసి కెమెరాలు నిఘాలో ఉన్నందున నేరస్తులు నేరాలు చేయడానికి భయపడతారని, మహిళలకు, వ్యాపారస్తులకు భద్రత పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పీ ఎ.శ్రీనివా సరావు, మార్టూరు సి.ఐ షేక్.టి. ఫిరోజ్, ఎస్.బి ఇన్స్‌స్పెక్టర్ ఎ.శ్రీనివాస్, పర్చూరు ఎస్సై ఎన్.సి ప్రసాద్, మార్టూరు ఎస్సై కమలాకర్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, దాతలు పాల్గొన్నారు.



# చైతన్యకు హారతులు పట్టిన జనం




**బల్లికురవ, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**

రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి జగనన్న ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు పోతుంటే, ప్రతిపక్షాలు అభివృద్ధిని చూసి ఓర్వలేక మతి భ్రమించి మాట్లాడుతున్నారని అద్దంకి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. శుక్రవారం 2వ రోజు మండలంలోని కొణిదెన గ్రామంలో ఇంటింటికి మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. చక్కటి చిరునవ్వులతో చెరగని అప్యాయతలతో మీ బిడ్డకు తోడుగా నిలబడుతూ అప్యాయతలను పంచిపెడుతున్న ప్రతి అక్కకు, చెల్లెమ్మలకు, ప్రతి అవ్వాతాతలకు, ప్రతి సోదరుడికి, స్నేహితుడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించాలనే లక్ష్యంతో జగనన్న ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చే విధంగా దేవుడి దయ, మీ అందరి చల్లని ఆశీస్సులతో ప్రభుత్వం అనేక మంచి కార్య క్రమాలు చేపడుతుందన్నారు. శ్రీకాకుళం జిల్లాలో మూలపేట పోర్టుకు శంకుస్థాపన చేస్తున్నా ప్రతిపక్షాలు ఓర్వలేకుండా ఉన్నాయన్నారు. ఇదేవిధంగా ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ చైతన్య గడపగడపకు కార్యక్రమంలో ముందుక సాగారు. ఈకార్యక్రమలో మండల వైకాపా కన్వీనర్ చింతల పేరయ్య, ఎంపిపి బడుగు శ్రీలక్ష్మి, ఇవోఆర్‌డి సీతామహాలక్ష్మి, కో-ఆప్షన్ సభ్యులు శ్రీనువలి, దివ్వే రామాంజనేయులు, నక్కబొక్కలపాడు సర్పంచ్ ధూళిపాళ్ల బుల్లిరామయ్య, తదితరులు పాల్గొన్నారు.




## అద్దంకి గురుకుల పాఠశాలలో అడ్మిషన్‌లకై దరఖాస్తులు ఆహ్వానం

**అద్దంకి , ఏప్రిల్ , 21 ప్రభాతవార్త**

అద్దంకి పట్టణంలోని ఎస్‌బిఐ కాలనీలో వున్న ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో 2023-24 విద్యాసంవత్సరానికై ఆయా తరగతులలో చేరికకై దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎం. పురుషోత్తం, హెచ్‌డబ్ల్యూఒ జె. నాగేశ్వరరావులు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. మూడవ తరగతిలో ఎస్‌టిలకు 32, ఎస్‌సిలకు 5, బిసిలకు 2, ఒసిలకు 1, మొత్తం 40ఖాళీలు. 4వ తరగతిలో ఎస్‌టిలకు 36, 5వ తరగతిలో ఎస్‌టిలకు 35, 6వ తరగతిలో ఎస్‌టిలకు 31, 7వ తరగతిలో ఎస్‌టిలకు 28, 8వ తరగతిలో ఎస్‌టిలకు 26, 9వ తరగతిలో ఎస్‌టిలకు 21, ఖాళీలు వున్నట్లు ఈ పాఠశాలలో చేరదలిచిన వారు అద్దంకిలోని ఎస్‌బిఐ కాలనీలో వున్న ఎపి గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో నేరుగా దరఖాస్తులు అందజేయాలని ప్రిన్సిపాల్ పురుషోత్తం తెలిపారు. వివరాల కొరకు ప్రిన్సిపాల్ పురుషోత్తం 9440883284, హెచ్ డబ్ల్యూఒ జె. నాగేశ్వరరావు 9440233341 కె. సురేష్‌బాబు టీచర్ 8106567470 నంబర్లలను సంప్రదించవలసినదిగా కోరారు.

## నేరాల నియంత్రణకు సిసి కెమెరాల పాత్ర కీలమైంది

### : ఎస్పీ వకుల్ జిందాల్

### - పర్చూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో సిసి కెమెరాలను ప్రారంభించిన ఎస్పీ

**మార్టూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**



నేరాల నియంత్రణకు, నేర పరిశోధనలకు సిసి కెమెరాల పాత్ర ఎంతో కీలమైందని బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. శుక్రవారం పర్చూరు పోలీస్ స్టేషన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన 32 సిసి కెమెరాలను ఆయన ప్రారంభించారు. పర్చూరు బొమ్మల సెంటర్, వై.జంక్షన్, ఆర్టీసి బస్టాండ్, ఉప్పుటూరు బ్రిడ్జి, జాగర్లమూడి రోడ్డు, నాగులపాలెం తదితర ప్రదేశాలలో 30రోజుల బ్యాక్‌ఆప్ కలిగిన 5 మెగా పిక్సిల్ హెచ్‌డి క్వాలిటీ ఉన్న32 నైట్ విజన్ సిసి కెమెరాలను దాతలు సహకారంతో ఎస్సై ఎన్.సి.ప్రసాద్ ఏర్పాటు చేశారు. ఈ కెమెరాలను పోలీస్ స్టేషన్‌కు అనుసందానం చేశారు. ఇక నుండి పర్చూరు మండలం పూర్తిగా సిసి కెమెరాల నిఘాలో ఉందన్నారు. అనంతరం సిసి కెమెరాలు అందించిన దాతలను ఎస్పీ వకుల్ జిందాల్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో నేరాలు జరుగుతున్న తీరు. నేరం చేసే విధానాలు పలు విధాలుగా ఉంటున్నాయన్నారు. వాటిని చేధించడం పోలీస్‌శాఖకు సవాల్‌గా మారుతుందన్నారు. నేరాలు జరగకుండా ముందుగానే నియంత్రించాలన్న లేదా నేరం జరిగిన తరువాత నిందితులను గుర్తించేందుకు సిసి కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ముఖ్యమైన కూడళ్ళ, రద్దీ ప్రదేశాలలో నేరాల జరగకుండా ఉండాలంటే ఆ ప్రాంతంలో సిసి కెమెరాలు ఎంతో ఉపయోగమన్నారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో సిసి కెమెరాలుఏర్పాటు చేసుకొని పరిశీలించడం ద్వారా ముందస్తుగా నేరాలు జరగకుండా నియంత్రించవచ్చాన్నారు. పర్చూరు మండల కేంద్రం పూర్తిస్థాయిలో సిసి కెమెరాలు నిఘాలో ఉన్నందున నేరస్తులు నేరాలు చేయడానికి భయపడతారని, మహిళలకు, వ్యాపారస్తులకు భద్రత పెరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో బాపట్ల డిఎస్పీ ఎ.శ్రీనివాసరావు, మార్టూరు సి.ఐ షేక్.టి.ఫిరోజ్, ఎస్.బి ఇన్స్‌స్పెక్టర్ ఎ.శ్రీనివాస్, పర్చూరు ఎస్సై ఎన్.సి ప్రసాద్, మార్టూరు ఎస్సై కమలాకర్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, దాతలు పాల్గొన్నారు.




## డాక్టర్ పట్టా పొందిన యాక్టర్ కుమారుడు

### - పేదరికం నుండి వైద్యవిద్యలో పట్టభద్రుడైన ఓర్సు గోపీచంద్

### - పుట్టవారిపాలెంలో గోపీచంద్‌కు కుటుంబ సభ్యులకు అభినందనల వెల్లువ

**అద్దంకి రూరల్ ఏప్రిల్ 21 ప్రభాతవార్త**



విధ్యకు పేదరికం అడ్డుకాదని లక్ష్యం , సంకల్పం మంచిదైతే ప్రణాళికా బద్దంగా చదివితే అందుకు తగిన ప్రోత్సాహం కుటుంభ సభ్యులనుండి అందితే కడు పేద కుటుంభం నుండైనా ఉన్నత విధ్యాశిఖరాలు అధిరోహించవచ్చునని నిరూపంచాడు సంతమాగులూరు మండలం పుట్టవారిపాలెం గ్రామానికి చెందిన ఓర్సు గోపీచంద్ ..సామాన్య పేదకుటుంభం నుండి వైద్యవిధ్యలో పట్టభద్రుడై ఈనెల 19న భారత మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు చేతులమీదుగా డాక్టర్ పట్టా అందుకున్నాడు. పుట్టవారిపాలెంలో ఓర్సు ఆంజనేయులు వెంకటలక్ష్మిల దంపతులు సామాన్య పేదకుటుంభం వీరి కుమారుడు గోపీచంద్ విద్యపై మక్కువతో అన్నితరగతులలో ఉత్తమ మార్కులు సాదిస్తుండటంతో మరింత ప్రోత్సాహన్ని అందించడంతో గోపీచంద్ కూడా తనలక్ష్యాన్ని చేరుకోవడంలో నిరంతరం శ్రమించి లక్ష్యాన్ని చేరుకుని తనకు తన కుటుంభ సభ్యులకు తద్వారా గ్రామానికి కీర్తి ప్రతిష్టలు నిలిపాడు. ఓర్సు ఆంజనేయులు వృత్తిరీత్యా వ్యవసాయమే అయినా పౌరాణిక నాటక కళాకారుడు. రంఘస్థలంలో చింతామణిలో భవీనీ శంకరుడుగా, బిల్వ మంగళుడుగా, సత్యహరిచ్చంద్రలో హరిచ్చంద్రుడుగా, పలు ప్రముఖ పౌరాణిక నాటకాల్లో తన అమృతగానంలో సౌరాణిక నాటకాభిమానుల మనసుదోకున్నవాడే. ఆయనసతీమణి వెంకటలక్ష్మి సాదారణ గృహిణి వీరి కుమారుడు ఎంబీబీఎస్ ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణత సాదించి పట్టా అందుకోవడంతో యాక్టర్ కొడుకు డాక్టరయ్యాడంటూ పుట్టవారిపాలెం గ్రామ ప్రజలు, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి అట్లా చిన్న వెంకటరెడ్డి, మండల పరిషత్ అధ్యక్షులు ఏనుబర్ల యల్లమంద, మండల సర్పంచుల సంఘ అధవ్యక్షులు సన్నెబొయిన గురుబ్రహ్మం లతోపాటు సీనియర్ జర్నలిస్ట్ బీ.కృపారెడ్డి, వైసీపీ మండల అధ్యక్షులు చింతారామారవు, మండలంలోని పాత్రికుయ మిత్రులు, ఓర్సు పెద్ద ఆంజనేయులు సహకళాకారులు అభినందనలు తెలిపారు.




## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ముస్లీం టీడీపి నేతలు




**అద్దంకి , ఏప్రిల్ , 21 ప్రభాతవార్త**

ముస్లీంల పవిత్ర పర్వదినమైన రంజాన్ పండుగను పురస్కరించుకొని అద్దంకి పట్టణానికిచెందిన ముస్లీం మైనార్టీ టిడిపి నేతలు రంజాన్ సందర్బంగా ప్రజలకు, ముస్లీం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి కొటికపూడి మౌలాలి, 19వ వార్డు ఇన్‌చార్జి ముస్లీం మైనార్టీ అద్దంకి పట్టణ టిడిపి ఉపాధ్యక్షులు షేక్ మొహిద్దీన్, అద్దంకి పట్టణ మున్సిపల్ 14వ వార్డు కౌన్సిలర్ షేక్ జహీరా జిలానీ, 17వ వార్డు టిడిపి ఇన్‌చార్జి షేక్ సైదా వలి, రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో వున్నారు.




## పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే కఠిన చర్యలు



**జె.పంగులూరు , ఏప్రిల్ , 21 ప్రభాతవార్త**

ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు రేణింగవరం ఎస్ఐ తిరుపతయ్య ఆటో డ్రైవర్లను హెచ్చరించారు. శుక్రవారం మండల పరిధిలో ఆటోల తనిఖీల నిర్వహించారు. ఈ సందర్బంగా మూడు చలనాలకు మించి ఏ ఆటోపైనా అయిన విధిస్తే అటువంటి ఆటోలను సీజ్ చేసి, కోర్టుకు పెడతామని ఎస్.ఐ. తెలిపారు. అదే విధంగా చలనాలకు సంబంధించి పెండింగ్ సొమ్మును వెంటనే చెల్లించాలని కూడ ఆయన తెలిపారు.

## రుద్రసముద్రం గ్రామంలో బాలిక మిస్సింగ్

**దొనకొండ, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**

దొనకొండ మండలం రుద్రసముద్రం గ్రామంలో ఇటీవలే ఒక ప్రైవేటు కళాశాలలో చదువుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు అనంతరం ఇంటికి ఇచ్చి పగలంతా తల్లిదండ్రులతో గడిపింది. ఆ తల్లిదండ్రులు రాత్రి పది తర్వాత మిరపకాయల కళ్ళం దగ్గరికి వెళ్ళి తెల్లవారుజామున ఇంటికి వచ్చే సరికి ఇంట్లో కూతురు కనిపించకపోవడంతో భయాందోళనకు గురై చుట్టు పక్కలంతా వెతికి ఎక్కడా కనిపించకపోవడంతో బాలిక తండ్రి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది. వెంటనే బాలిక మిస్సింగ్‌పై కేసు నమోదుచేసినట్లు ఎస్సై సైదుబాబు తెలియజేశారు.

## బదిలీపై వెళ్తున్న బ్యాంకు మేనేజర్‌కు సన్మానం

**దొనకొండ, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**



దొనకొండలోని వీరవెంకటాపురం ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ బదిలీపై వెళ్తున్న సందర్భంగా శుక్రవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఆయనను పూలమాలలతో దుశ్శాలువాతో ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఆయన చేసినటువంటి సేవలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భర్త మురళీకృష్ణ, బత్తుల వెంకట సుబ్బయ్య, బ్యాంకు ఖాతారులు, బ్యాంకు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మోడీని ఓడించండి.. దేశాన్ని కాపాడండి

### - ప్రచార భేరి గోడ పత్రికను ఆవిష్కరించిన సీపీఎం, సీపీఐ నాయకులు




**దర్శి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించి దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని సీపీఐ, సీపీఎం నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక గుజ్జుల సరళాదేవి భవన్ సీపీఐ కార్యాలయంలో మోడీని ఓడించండి దేశాన్ని కాపాడండి ప్రచార భేరి గోడ పత్రికను ఇరు పార్టీల నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఎం కార్యదర్శి తాండవ రంగారావు, సీపీఐ దర్శి నియజకవర్గ సహాయ కార్యదర్శి కోటంశెట్టి హనుమంతరావు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, ప్రతి వ్యక్తి గొంతెత్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయాలని వారు కోరారు. ఈనెల 14నుంచి 3వరకు ప్రచార భేరి కార్యక్రమం జరుగుతుందని, ఈనెల 28వ తేదీన దర్శిలో బహిరంగ సభ జరుగుతుందని, ఈ సభలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం నాయకులు జూపల్లి కోటేశ్వరరావు, సందు వెంకటేశ్వర్లు, ఆర్ కరుణానిధి, ఉప్పు నారాయణ, నాగేశ్వరరావు, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## వేగంకన్నా ప్రాణం మిన్న


### - సంతమాగులూరు ఎస్సై శివకుమార్



**అద్దంకి రూరల్ ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

రోడ్డు వాహనాలు నడిపేవారు తాము గమ్యం చేరుకునే ఉద్దేశ్యంతో వాహనాలు వేగంగా నడిపి రోడ్డు నిభందనలు పాటించకుండా ప్రమాదాలకుగురి కావద్దని వేగం కన్నా ప్రాణాలు మిన్న అని వాహన చోదకులకు, ప్రయాణికులకు సంతమాగులూరు ఎస్సై శివకుమార్ అవగాహన కల్పించారు. అద్దంకి-నార్కెట్‌పల్లి రోడ్డులో ఏల్చూరు టోల్ ప్లాజా వద్ద శుక్రవారం రోడ్డు భద్రతలకుగురించి వాహన చోదకులకు , ప్రయాణికులకు ఎస్సై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఏఎస్సై శ్రీనివాసరావు, సుబ్బారెడ్డి, కృష్ణ తదితరులు ఉన్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు



**ఒంగోలు - ప్రభాతవార్త**

ముస్లిం సోదర, సోదరీమణులకు మాజీ మంత్రి రీజనల్ కో-ఆర్డినేటర్, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ గత ముప్పై రోజులుగా ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా ఉపవాస దీక్షలు చేసి నేడు నెల వంకతో దీక్షలు ముగించారని అన్నారు. ఖురాన్ చెప్పిన విధంగా దీక్షలు చేశారని పేర్కొన్నారు. అల్లా అందరి కుటుంబాల్లో వెలుగులు నింపాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

## మంచినీటి చలివేంద్రం ఏర్పాటు

### - వీఓఆర్డి ఓబులేషు




**ముండ్లమూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**

మండలంలోని ఉల్లగల్లు గ్రామంలో సర్పంచ్ జనమాల నాగేంద్రం పిచ్చయ్య ఆధ్వర్యంలో శుక్రవారం మంచినీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. వేసవి కాలం సంభవిస్తున్న సమయంలో మంచినీళ్ల చలివేంద్రాలు ఏర్పాటు చేయడం మంచి పరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మద్దిశెట్టి

**దర్శి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**



దర్శి నియోజకవర్గ ప్రజలకు, ముస్లిం సోదర, సోదరీమణులకు ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ, ధార్మిక చింతనలకలయిక అని అన్నాఉ. మత సామరస్యానికి, పరస్పర సదవగాహనకు ప్రతీకగా రంజాన్ నిలుస్తోందని తెలిపారు. నెల రోజులు కఠోర ఉపవాస దీక్ష పాటించిన వారి శ్రమకు పరిపూర్ణ ప్రతిఫలం లభించే రోజు అని ఆయన అన్నారు. ఈ మాసం వాతావరణం అంతా పుణ్యకార్యం, దైవభీతి అనే సుగుణాలతో నిండిందన్నారు. రంజాన్ మాసంలో వికసించిన ఆధ్యాత్మికత, ప్రేమ, దయ, సామరస్యపు, కుసుమాలు ప్రజల జీవితాలలో గుభాళించాలని ఆయన ఆకాంక్షించారు.

### నియోజకవర్గ ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన జడ్పీటీసీ దద్దాల

**హనుమంతునిపాడు, ఏప్రిల్ 21,ప్రభాతవార్త**



కనిగిరి నియోజకవర్గ ప్రజలకు, ముస్లిం సోదరులకు హనుమంతునిపాడు జడ్పీటీసీ దద్దాల నారాయణ శుక్రవారం రంజాన్ శుభాకాంక్షలను తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వమానవ సమానత్వానికి, సామరస్యానికి, సౌహృదయానికి, కరుణకు, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచిన రంజాన్ ఈద్ ముబారక్ అని తెలిపారు. అల్లాహ్ దీవెనలతో రాష్ట్ర ప్రజలతో పాటు కనిగిరి నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. ముస్లిం సోదరులందరూ రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సారధ్యంలో ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని అన్ని వర్గాల ప్రజలు వైసీపీ ప్రభుత్వానికి మద్దతు పలకాలని ఆకాంక్షించారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన నందనవనం ఎంపీటీసీ సూరిశెట్టి



**హనుమంతునిపాడు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**

హనుమంతునిపాడు మండలం నందనవనం గ్రామంలో ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణస్వామి పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నారాయణస్వామి ముస్లిం సోదరసోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగాముస్లిం సోదరులు నారాయణస్వామి వారి కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు.



## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన

### ఎంపీపీ గాయం సావిత్రి

**హనుమంతునిపాడు,ఏప్రిల్ 21,ప్రభాతవార్త**




రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులకు హనుమంతునిపాడు ఎంపీపీ గాయం సావిత్రి శుక్రవారం రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లిం సోదరులు ఎంతో పవిత్రమైన రంజాన్ మాసం అంతా నియమనిష్టలతో కఠోరమైన ఉపవాసాలతో, దైవ ప్రార్ధనలతో గడిపి రంజాన్ మాసంలో పేద వారికి సాయం చేస్తూ రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్న ముస్లిం సోదరసోదరీమణులకు ఎంపీపీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముస్లిం కుటుంబాలకు అల్లా ఆశీస్సులు ఉండాలని అల్లా చూపిన శాంతి, సహనం, ప్రేమ, తోటి వారికి సాయం చేసే మార్గంలో నడుచుకోవాలని ఎంపీపీ గాయం సావిత్రి కోరారు. సర్వమతాల సారం ఒక్కటేనని, ఉపవాస దీక్షలు ఆరాధన, ప్రార్ధనలు, ప్రేమ, సోదరభావం, మానవత్వం వంటి సద్గుణాలు పెంపొందించడమే రంజాన్ ముఖ్య ఉద్దేశమన్నారు. అల్లా రక్షణ, కరుణ పొందాలని లక్ష్యంతో రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహిస్తారని, ప్రతి ఒక్కరూ ఉన్న దానిలో ఎంతో కొంత దానధర్మాలు చేస్తారని, సేవా దృక్పధానికి, సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకుంటారని పేర్కొన్నారు. అల్లా దీవెనలతో ప్రజలకు, మానవాళికి సకల శుభాలు కలగాలని, క్రమశిక్షన, దాతృత్వం, ధార్మిక చింతన కలయికే రంజాన్ మాసం విశిష్టత అని అన్నారు. అల్లాహ్ దీవెనలతో రాష్ట్ర ప్రజలతో పాటు కనిగిరి నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. ముస్లిం సోదరులందరూ రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సారధ్యంలో ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని అన్ని వర్గాల ప్రజలు వైసీపీ ప్రభుత్వానికి మద్దతు పలకాలని ఆకాంక్షించారు.

## ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న ఎస్సై



**కొండపి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**
ఇటీవల కొండపిలో జరిగిన ఓ మర్డర్ కేసులో కొండపి ఎస్సై వైవి రమణయ్య అత్యంత సాహసోపేతంగా కేసును చేధించి నిందితుడిని అరెస్టు చేసి శుక్రవారం ఎస్పీ మలికాగర్గ్ వద్ద హాజరుపరిచారు. అతి తక్కువ సమయంలో నిందితుడిని పట్టుకోవడంలో అత్యంత ప్రతిభ కనపరిచిన కొండపి ఎస్సై వైవి రమణయ్యను, దర్శి డీఎస్పీ నారాయణస్వామిరెడ్డి, కొండపి సీఐ శ్రీనివాసరావు, హెడ్‌కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుల్ రవిలను అభినందించి వారికి ప్రశంసా పత్రాన్ని అందించడంతో పాటు వారికి రివార్డులు సైతం ప్రకటించారు. ఇలాంటి కేసులను చేధించడంలో ప్రతి ఒక్కరూ ప్రతిభ కనపరిచాలని ఆమె సూచించారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం



**కొండపి,ఏప్రిల్ 21, ప్రభాతవార్త**
కొండపి పొగాకు వేలం కేంద్రంలో వేలం అధికారి రామారావు ఆధ్వర్యంలో పోగాకు సిబ్బందికి ఆరోగ్య సూత్రాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వేలం నిర్వహణాధికారి మాట్లాడుతూ కోట్ల రూపాయల విలువైన ఆస్తుల కంటే ఎటువంటి వ్యాధులు లేని ఆరోగ్యమే మహాభాగ్యం అని ఆయన తెలిపారు. పొగాకు వేలం కేంద్రంలో ఆజాదికా అమృత మహోత్సవ కార్యక్రమంలో భాగంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా సీహెచ్‌ఓ కృష్ణంరాజు మాట్లాడుతూ ప్రధానంగా వేసవిలో ప్రజలు ఎదురుకొనే వడదెబ్బగురించి వివరించి దాని వల్ల ప్రాణాపాయం సంభవించే అవకాశాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని, ముందస్తు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వడదెబ్బ తగిలినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, దీర్ఘకాలిక వ్యాధులైన రక్తపోటు, మధుమేహం వంటి వ్యాధులపై అవగాహన కల్పించారు. వీలైనంత శారీరక శ్రమ అవసరమని, మానసిక ఒత్తిడులకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పొగాకు బోర్డు సిబ్బందితో పాటు పొగాకు రైతులు కూడా పాల్గొన్నారు.

## నేటి నుంచి లక్ష్మీచెన్నకేశవ, రాజనాగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**కొనకనమిట్ల, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**
మండలంలోని పెద్దారికట్లలో కొలువైన శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి, రాజనాగేశ్వర బ్రహ్మోత్సవాలు ఈనెల 22నుంచి మే నెల 3వ తేదీ వరకు జరుగుతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 22న అంకురార్పణతో ఈ బ్రహ్మోత్సవాలు ప్రారంభం అవుతాయని అన్నారు. 23న ధ్వజారోహణ, 24న రుద్రమండపం, 25న హనుమంతుసేవ, 26న కళ్యాణోత్సవం, 27న గరుడ సేవ, 28న ఎల్లటేనుగు ఉత్సవం, 29న శివుని కళ్యాణం, 30న నందిసేవ, 1న రథోత్సవం, 2న వసంతోత్సవం, 3న ఏకాంత సేవతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

### మాజీ సీఎం చంద్రబాబును కలిసిన
## మండల టీడీపి కన్వీనర్ మోరబోయిన



**కొనకనమిట్ల, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**
గురువారం మార్కాపురంలో నిర్వహించిన ఇదేం ఖర్మ కార్యక్రమానికి హాజరైన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని మండల టీడీపీ కన్వీనర్ మోరబోయిన బాబురావు మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో మాజీ సీఎంను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. పార్టీని మరింత బలోపేతం చేసి రానున్న ఎన్నికల్లో గెలుపు కోసం కృషి చేయాలని చంద్రబాబు సూచించిన బాబురావు తెలిపారు. మాజీ సీఎం పుట్టిన రోజు వేడుకల్లో కూడా బాబురావు పాల్గొన్నట్లు చెప్పారు.

## నేడు హనుమారెడ్డి 82వ జయంతి వేడుకలు
### – కవిసమ్మేళనం, సాహిత్య ఉపవాసం, పురస్కారాల ప్రధానం





**ఒంగోలు కల్చరల్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**
ఏప్రిల్ 23వ తేదీ ఆదివారం స్థానిక ఎన్టీఆర్ కళాక్షేత్రంలో జరిగే ప్రముఖకవి, సీనియర్ న్యాయవాది భీమనాథం హనుమారెడ్డి 82వ జయంతి వేడుకలను విజయవంతం చేయాల్సిందిగా ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం డీఎస్ డి.వెంకటేశ్వరరెడ్డి కోరారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను రాజాపానగల్ రోడ్డులోని ప్రకాశం జిల్లా రచయితల సంఘం కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. సంఘం అధ్యక్షులు పొన్నూరు వెంకట శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రముఖ అభ్యుదయ కవి సాహితి విమర్శకులు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వఉపకులపతి డాక్టర్ ఎస్.వి.సత్యనారాయణకు భీమనాధం హనుమారెడ్డి స్మారక సాహిత్య పురష్కారం 2023ను ప్రధానం చేస్తున్నట్లు తెలిపారు. అవార్డు క్రింద 10వేల నగదును బహుకరిస్తున్నట్లు తెలిపారు. వీరితో పాటు జిల్లాలోని సుప్రసిద్ధ కవులు డాక్టర్ యు.దేవపాలన, కొండ్రెడ్డి వెంకటేశ్వరరెడ్డి, వివి శేషయ్య, బీఈడీ కృష్ణయ్య, పిన్ని వెంకటేశ్వర్లు, వి.ఝాన్సీ, దుర్గలకు హనుమారెడ్డి స్మారక ఆత్మీయ సాహిత్య పురష్కారాలు అందజేస్తున్నట్లు తెలిపారు. అలానే జిల్లాలోని ప్రముఖ కవులతో కవిసమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాహిత్య ఉపన్యాసంలో భాగంగా డాక్టర్ ఎస్వి సత్యనారాయణ అభ్యుదయ సాహిత్యం నాడు-నేడు అన్న అంశం మీద ప్రసంగిస్తారని అన్నారు. సంఘం ప్రధానకార్యదర్శి యత్తపు కొండారెడ్డి మాట్లాడుతూ ముఖ్య అతిధిగా ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి విశిష్ట అతిధిగా ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ మారెడ్డి అంజిరెడ్డి, ఆత్మీయ అతిధులుగా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు అన్న నల్లూరి వెంకటేశ్వర్లు, సంతపేట సాయిబాబా మందిరం అధ్యక్షులు అళహరి చెంచలరావు, నెల్లూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఏ.జయప్రకాష్, ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం ప్రధానకార్యదర్శి చలపాక ప్రకాష్ పాల్గొంటారని తెలిపారు.కావున జిల్లాలోని కవులు రచయితలు కళాకారులు సాహిత్య అభిమానులు పాల్గొని హనుమారెడ్డి జయంతి వేడుకలను విజయవంతం చేయాల్సిందిగా కోరారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా రచయితల సంఘం సభ్యులు మూడమంచు వెంకటేశ్వర్లు, పాలూరి శివప్రసాద్, న్యాయవాదులు, జి.రవీంద్రారెడ్డి, సీహెచ్ సునీత తదితరులు పాల్గొన్నారు.

## పవనాంధ్ర అభివృద్ధి సమితి గోడపత్రిక ఆవిష్కరణ




**ఒంగోలు కల్చరల్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**
స్థానిక ప్రసన్న చెన్నకేశవస్వామి దేవస్థానం ధర్మకర్తలి మండలి చైర్మన్ ఈదుపల్లి గురునాధరావు నివాసంలో శుక్రవారం మాజీ మంత్రి వర్యులు ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి నూతనంగా ఏర్పాటైన పవనాంధ్ర అభివృద్ధి సమితి సేవా సంస్థ గోడ పత్రికను ఆవిష్కరించారు. గతంలో చిరుప్రాయంలోనే దివంగతుడైన తన కుమారుడు ఈదుపల్లి సాయిపవన్‌కుమార్ జ్ఞాపకార్థం ఈదుపల్లి గురునాధరావు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఉచిత న్యాయ సేవలు కూడా అందించేందుకు సిద్ధం కావడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసన్న ఆంజనేయ దేవస్థానం కమిటీ అధ్యక్షులు ఈదుపల్లి దశరథ రామారావు, ప్రసన్న చెన్నకేవస్వామి దేవస్థాన ధర్మకర్తల మండల సభ్యులు కుర్రా ప్రసాద్‌బాబు, పుచ్చకాయల గోవర్ధన్‌రెడ్డి, కరేటి కిరణ్‌బాబు, 32వ డివిజన్ కార్పొరేటర్ తాడి కృష్ణలత, వైసీపీ నాయకులు ఒగిరాల వెంకటరావు, కటారి శంకర్, గంటా రామానాయుడు, కళాపరిషత్ అధ్యక్షులు కల్లగుంట వెంకట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన, ర్యాలీ



**సంతనూతపాడు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**
మండలంలోని మైనంపాడులో శుక్రవారం ప్రకృతి వ్యవసాయం సాగుపై రైతులకు అవగాహన, ర్యాలీ నిర్వహించారు. రైతులు సాధికారిక సంస్థ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ వారి ఆధ్వర్యంలో 2023-24 సంవత్సరానికి సంబంధించి ప్రకృతి వ్యవసాయ వార్షిక ప్రణాళికను ఈ సందర్భంగా నిర్వహించారు. గ్రామ సంఘం స్థాయిలో ప్రకృతి వ్యవసాయం యొక్క ఆవశ్యకతపై వివరించారు. రైతులందరూ ప్రకృతి వ్యవసాయాన్ని ఆచరించాలని మండల వ్యవసాయాధికారిణి పి.పావని కోరారు. మండలంలోని ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేసి తమ కుటుంబానికి సరిపడే అన్ని రకాల పంటలను పండించి ఆరోగ్యకరమైన ఆహారం పొందవచ్చని అన్నారు. తద్వారా వారి కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ శ్రీరామ్, ఉపసర్పంచ్ జి.సుబ్బారావు, ఏఈవో సుబ్బారెడ్డి, వీఏఏ చిరంజీవి, యూనిట్ ఇంఛార్జిలు కృష్ణారెడ్డి, శేషమ్మ, కుమారి, ఏసుమణి, రైతులు పాల్గొన్నారు.

# రీసర్వేకు ప్రజలు సహకరించాలి

**సంతనూతపాడు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**
జగనన్న శాశ్విత భూ హక్కు పథకం కింద రీసర్వేకు గ్రామాల్లో ప్రజలు అధికారులకు సహకరించాలని మద్దిపాడు తహశీల్దార్ ఎస్.రజనీకుమారి కోరారు. శుక్రవారం మద్దిపాడు తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. మద్దిపాడు మండలంలోని, గార్లపాడు, గొల్లపల్లి వెంకటేశ్వరనగర్, మల్లవరం గ్రామాల్లో రీసర్వేకు పైలెట్ ప్రాజెక్టుగా ఎన్నుకున్నట్లు తెలిపారు. నిర్దేశించిన సమయంలో రీసర్వేను పూర్తి చేయాలని తహశీల్దార్ రజనీకుమారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ మీరా కుమార్, ఆర్ఐ వెంకటేశ్వరరావు, సర్వేయర్ బాబురావు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# దాహార్తి తీర్చడానికే చలివేంద్రాలు
### – సర్పంచ్ పోశం సుమలతశ్రీకాంత్‌రెడ్డి



**తాళ్లూరు, ఏప్రిల్ 21,ప్రభాతవార్త**
వేసవిలో దాహార్తి తీర్చడానికి చలివేంద్రాలు భాగా ఉపయోగపడతాయని సర్పంచ్ పోశం సుమలత శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మండలంలోని బెల్లంకొండవారిపాలెం సెంటర్‌లోని రాములవారిగుడి వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం రిబ్బన్ కట్ చేసిసుమలత శ్రీకాంత్‌రెడ్డి ప్రారంభించారు. చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలకు తాగునీరు అందజేశారు. ఈ కార్యక్రమంలోఎంపీటీసీ గూడ సరస్వతి ,ప్రభాకర్‌రెడ్డి,పంచాయతీ కార్యదర్శి శ్రీవల్లి,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం ఎంతో మేలు
### – సర్పంచ్ చిమాట సుబ్బారావు



**తాళ్లూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**
ప్రకృతి వ్యవసాయం ఎంతో మేలని సర్పంచ్ చిమాట సుబ్బారావు అన్నారు. మండలంలోని నాగంబొట్లపాలెం గ్రామంలో వ్యవసాయ శాఖ, పొదుపు గ్రామైఖ్య సంఘ సభ్యులు, జడ్పీ పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి రైతులకు ప్రకృతి వ్యవసాయంపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సర్పంచ్ చిమాట సుబ్బారావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయానికి ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. మండల వ్యవసాయాధికారి బి.ప్రసాదరావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో విశిష్ట అనుభవం పొందిన రైతుల ద్వారా గ్రామ రైతులకు శిక్షణ ఇచ్చి ప్రకృతి వ్యవసాయం చేసేలా అవగాహన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ సభ్యులు సోము అనిల్‌రెడ్డి, ప్రకృతి వ్యవసాయ మండల ఇన్‌ఛార్జి పి.నరసింహులు, ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్, వీఓఏలు, మోపురి విజయలక్ష్మి, శనివారపు లక్ష్మి, వీఏఏ దుద్దుకూరి శ్రీను, ఐసీఆర్పీలు చిమాట వెంకటరావు, నరేష్, మౌనిక, విద్యార్థులు పాల్గొన్నారు.

## గృహనిర్మాణాలు త్వరితగతిన ప్రారంభించాలి



**తాళ్లూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**
వైఎస్సార్ జగనన్న కాలనీలో గృహనిర్మాణాలు త్వరిగతిన ప్రారంభించుకుని సొంతింటి కలను సాకారం చేసుకోవాలని దర్శి హౌసింగ్ డీఈఈ నిరీక్షణ అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జగనన్న కాలనీ, సొంత స్థలంలో గృహాలు నిర్మాణాలపై సచివాలయ సిబ్బందితో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. నూతనంగా 93 జగనన్న కాలనీలో గృహాలు, సొంత స్థలంలో నిర్మించుకునే వారికి మంజూరు చేసిన పక్కా గృహాలను తక్షణమే పూర్తి చేయించాలని డీఈఈ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వజ్జా శ్రీనివాసరావు, హౌసింగ్ ఏఈ కే.కోటిరెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## వెలిగొండ పూర్తికాకుంటే రైతులు వలస కూలీలుగా మారిపోతారు
### – రైతు నాయకులు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, మీనిగ కాశయ్య



**వెలిగండ్ల, ఏప్రిల్ 21,ప్రభాతవార్త**
ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రకాశం జిల్లా రైతులు వలస కూలీలుగా మారిపోకుండా ఉండాలంటే వెలిగొండ ప్రాజెక్టు వెంటనే పూర్తి చేయాలని కనిగిరి నియోజకవర్గ వెలిగండ్ల మండలం రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, మీనిగ కాశయ్యలు తెలిపారు. శుక్రవారం మార్కాపురంలో కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో చంద్రాబుతో రైతుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు చంద్రబాబుతో కలిసి మాట్లాడుతూ కనిగిరి ప్రాంతం మెట్ట ప్రాంతం కాబట్టి సరైన వర్షపాతం నమోదు కావడం లేదని, దీంతో రైతులు పంటలు పండించలేక బెంగుళూరు, బొంబాయి, హైదరాబాద్ వంటి నగరాలలో వలస వెళ్లి కూలీలుగా మారిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతానికి వెలిగొండ ప్రాజెక్టు పూర్తయితే ప్రకాశం, నెల్లూరు జిల్లాలో కొన్ని మండలాలు వెలిగొండ ప్రాజెక్టు పరిదిలోకి వచ్చి రైతుల జీవితాలు బాగుపడతాయని వారు తెలిపారు. కొన్ని చోట్ల అరకొర పంట పండితే పండిన పంటకు వైసీపీ ప్రభుత్వంలో గిట్టుబాటు ధర లేక నష్టపోతున్నారని తెలిపారు. ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంత జీవనాడైనా వెలిగొండను మీరుముఖ్యమంత్రి అయిన వెంటనే పూర్తి చేయాలని అన్నారు. అంతే కాక కనిగిరి నియోజకవర్గంలోని పీసీపల్లిని కూడా వెలిగొండ ప్రాజెక్టు పరిధిలోకితీసుకురావాలని చంద్రబాబు దృష్టికి వారు తెచ్చారు. చంద్రబాబు మన ప్రభుత్వం వచ్చిన వెంటనే ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని తప్పకుండా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, గ్రామీణ శివారెడ్డి, కనిగిరి రైతులు పాల్గొన్నారు.



# అన్నదాతల ఆత్మీయ సమావేశానికి
### భారీ సంఖ్యలో బయలుదేరిన తెలుగురైతు సోదరులు
### – ధన్యవాదాలు తెలిపిన టీడీపి మండల అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి



**హనుమంతునిపాడు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన మార్కాపురం పట్టణంలో జరుగుతున్న అన్నదాతల ఆత్మీయ సమావేశానికి కనిగిరి మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని 23 పంచాయతీల నుంచి శుక్రవారం మార్కాపురం పట్టణానికి అధిక సంఖ్యలో మండల నాయకులు, కార్యకర్తలు, తెలుగు రైతు సోదరులు బయలుదేరారు. అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి ప్రతి ఒక్కరికి టీడీపీ మండల అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ద్విచక్ర వాహనాలు ఢీ



**దర్శి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**
ముండ్లమూరు మండలం పులిపాడు వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇరువురికి గాయాలు. వారిలో కురిచేడు మండలం ఎన్ఎస్‌పీ అగ్రహారానికి చెందిన కేసనపల్లి కోటయ్యకు తలకు బలమైన గాయాలు తగలడం వలన అతని పరిస్థితి విషమంగా ఉండటం వలన అతనిని దర్శి 108 అంబులెన్స్‌లో ఒంగోలు ఆసుపత్రికి తరలించారు.

## దర్శిలో జనసేన క్రియాశీలక సభ్యుల సమావేశం విజయవంతం



**దర్శి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**
దర్శి నియోజకవర్గంలోని దర్శి పట్టణంలో జరిగినటువంటి క్రియాశీలక సభ్యుల సమావేశ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేసుకోవడంలో ముఖ్య పాత్ర పోషించిన క్రియాశీలక సభ్యత్వ వాలంటీర్లను శుక్రవారం అతిధులుగా పాల్గొన్న ప్రకాశం జిల్లా జనసేన పార్టీ లీగల్ సెల్ కార్యదర్శి, దర్శి నియోజకవర్గ జనసేన నాయకులు వరికూటి నాగరాజు, జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, జనసేన పార్టీ రాష్ట్ర యువనాయకులు దాసరి కిరణన, దర్శి నియోజకవర్గంలో క్రియాశీలక సభ్యత్వాలు చేసిన వాలంటీర్లను మెమోంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదులుగా పాల్గొన్నటువంటి రాయపాటి అరుణ, దాసరి కిరణన, రాబోయే రోజుల్లో జనసేన పార్టీ అధికారంలోకి వస్తుందని, ప్రతి ఇంటికి పవన్ కళ్యాణ్ జనసేన మ్యానిఫెస్టో సిద్దాంతాలను తెలియజేయాలని సూచిస్తూ యువత అందరూ రాబోయే రోజుల్లో కీలక పాత్ర పోషించాలని సూచించారు. అనంతరం వరికూటి నాగరాజు మాట్లాడుత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రకాశం జిల్లాలోని రెండో స్థానంలో నిలిచిన దర్శి నియోజకవర్గంలో సభ్యత్వాలు నిర్వహించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలుపుతూ రాబోయే రోజులలో జనసేన పార్టీ అధికారంలోకి వస్తుందని, దర్శి నియోజకవర్గంలో ఎప్పుడూ ఏ సమయంలో అయిన నా అవసరం ఉంటే జనసైనికులకు నిత్యం అందుబాటులో ఉంటాను అని, నా చివరి శ్వాస వరకు జనసేన పార్టీ అధినాయకులు పవన్ కళ్యాణ్ వెంటే నడుస్తానని దర్శి నియోజకవర్గ జనసైనికులు మరియు అతిధుల ముందు వారు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అందరికి ధన్యవాదాలు తెలియజేశారు.

## చంద్రబాబు బహిరంగ సభలో చేసిన వ్యాఖ్యలను ఖండించిన ఎమ్మెల్యే కేపీ

**మార్కాపురం టౌన్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**
14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి వెలిగొండ ఎందుకు పూర్తి చేయలేకపోయారు..? అని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి టీడీపీ అధినేత చంద్రబాబుపై ధ్వజమెత్తారు. శుక్రవారం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. 2004నుంచి 2009 మధ్య కాలంలోనే ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 80శాతం ప్రాజెక్టు పనులు పూర్తిచేశారని అన్నారు. చంద్రబాబుగారు పోలవరం, వెలిగొండ ప్రాజెక్టు పనులను అనుయాయులకు ఇచ్చి వాటిని ఏటీఎంలాగా మార్చి వాడుకున్నారని దుయ్యబట్టారు. వచ్చే అక్టోబరులో వెలిగొండను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంబిస్తారని అన్నారు. మార్కాపురంను జిల్లా చేస్తామని చంద్రబాబు చెబుతున్నారని, ఇప్పటికే జిల్లాకు చెందిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, అదనపు జిల్లాల అవకాశం ఉంటే తప్పక ఇవ్వాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళారని అన్నారు. 2014లో అధికారంలోకి వచ్చే ముందు మ్యానిఫెస్టోలో 600హామీలు ఇచ్చారని, వాటిల్లో ఎన్ని హామీలు అమలు చేశారో ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. 2019లో అధికారంలోకి వచ్చేముందు జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను అన్నింటిని 98శాతం అమలు చేసి దేశంలోనే నెంబరు వన్ ముఖ్యమంత్రిగా నిలిచారని అన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న మీరు ఎంతో మందికి స్క్రిప్ట్ ఇచ్చి ఉంటారని, కానీ మార్కాపురంలో మాత్రం మీ పార్టీ నాయకుడు ఇచ్చిన అబద్ధపు స్క్రిప్ట్ చదవాల్సిన దుస్థితి మీకు ఏర్పడిందని అన్నారు. నా తమ్ముడు కృష్ణమోహన్‌రెడ్డి భూ కబ్జాలకు పాల్పడ్డారని ఆరోపించారు, మీకు చేతనైతే ఇక్కడే ఉన్నారు కాబట్టి సబ్ కలెక్టర్ కార్యాలయానికి రండి ఇద్దరం కలిసి విచారిద్దాం, నా తమ్ముడు తప్పుడు తప్పు చేసినట్లు నిరూపిస్తై జైలుకు పంపడానికి నేను సిద్ధం అని, మీరు సిద్దమేనా నిజానిజాలుతెలుసుకోకుండా మాట్లాడటం పద్ధతి కాదని అన్నారు. మార్కాపురంకు మెడికల్ కాలేజీ ఒక వరం అని, పనులు ఎలా జరుగుతున్నాయో ఒక సారి వెళ్లి పరిశీలించుకోండి అని, మార్కాపురంలో టిడ్కో ఇళ్ల నిర్మాణానికి సంబంధించి మీ హయాంలో కేవలం స్థల సేకరణ మాత్రమే చేశారని, వైసీపీ అదికారంలోకి వచ్చిన తర్వాతనే పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. మీకు చేతనైతే టిడ్కో ఇళ్ల దగ్గరికివచ్చి సెల్ఫీ దిగుదాంరండి అని అన్నారు. పొదిలి పెద్దచెరువుకు వెలిగొండ ద్వారా నీళ్లు ఇస్తామంటున్నారు. సాంకేతిక పరిజ్ఞానం లేకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం సరికాదని అన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 12న పొదిలి పెద్దచెరువు అభివృద్ధికి రూ.50కోట్లతో శంకుస్థాపన చేశారని, నాగార్జునసాగర్ నుంచి నీటి కేటాయింపులు చేసిన తర్వాతనే శంకుస్థాపన చేశారని, మీలా గాలి మాటలు చెప్పి ప్రజలను మభ్యపెట్టడం మాకు చేతకాదని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, వైసీపీ స్టేట్ సెక్రటరీ షంషీర్ అలీబేగ్, పట్టణ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్, మండల ఎంపీపీ అరుణ చెంచిరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ అంజమ్మ, నియోజకవర్గ వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ముస్లీం సోదరులకు గొట్టిపాటి రంజాన్ శుభాకాంక్షలు

అద్దంకి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త



ముస్లీంలకు ఎంతో పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా అద్దంకి శాసన సభ్యులు గొట్టిపాటి రవికుమార్ అద్దంకి నియోజకవర్గ ప్రజలకు ముఖ్యంగా ముస్లీం సోదరులకు ఈద్-ఉల్ - ఫితర్ శుభా కాంక్షలు తెలిపారు. రంజాన్ క్రమశిక్షణ, దాతృత్వం ధార్మిక చింతనల కలయిక అని అన్నారు. మత సామరస్యానికి పరస్పర సదావగాహనకు ప్రతీకగా రంజాన్ నిలుస్తుందని గొట్టిపాటి అన్నారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ముస్లీం సోదరీ, సోదరీమణులంతా నెల రోజులు కఠోర ఉపవాస వ్రతం పాటించిన వారి శ్రమకు పరిపూర్ణ ప్రతిఫలం లభించే రోజు రంజాన్ అని ఆయన అన్నారు. ఈ మాసం వాతావరణం అంతా పుణ్యకార్యం, దైవభీతి అనే గుణాలతో నిండి వుందని, అన్నారు. అల్లాహ్ దీవేనలతో నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో జీవించాలని రవికుమార్ ఆకాంక్షించారు.

## రోటరీక్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

చీరాల, ఏప్రిల్ 21, ప్రభాతవార్త




చీరాల రోటరీక్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం చలివేంద్రం ప్రారంభించారు. స్థానిక రైల్వే స్టేషన్‌లో ప్రజల దాహార్తి తీర్చేందుకు వేసవి మంచినీటి చలివేంద్రంను మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ బాబురావు, బాల వెంకటేశ్వరరావు, బి.హేమంత్‌కుమార్, స్టేషన్ మాస్టర్, ప్రసాద్, వంగర పూర్ణచంద్రరరావు, ఎస్వి స్వామి, సుభాషిణి, పోలుదాసు రామకృష్ణ, మామిడాల శ్రీనివాసరావు, కే.శ్రీనివాసబాబు, వలివేటి మురళీకృష్ణ, ఏకాంబరేశ్వరబాబు, రోటరీ, ఇన్నర్ వీల్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రూ.1.70కోట్లతో నూతన ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం

చీరాల, వేటపాలెం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త



నియోజకవర్గంలోని వేటపాలెంలో రూ.1.70కోట్లతో నూతనంగా నిర్మించిన ప్రాధమిక ఆరోగ్య కేంద్రంశుక్రవారం వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముప్వ తిరుమలకృష్ణబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ చామకూరి శ్రీధర్, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, చీరాల వైసీపీ ఇన్‌ఛార్జీ కరణం వెంకటేష్, చీరాల ఆర్డీఓ సరోజినిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు అందుబాటుఓ అన్ని సౌకర్యాలతో నిత్యం వైద్య సేవలు అందించడానికి అందుబాటులో ఉంటుందని, ప్రజలు సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఎం హెచ్ఓ విజయమ్మ, ఇన్‌ఛార్జ్ ఎమ్మార్వో మహేశ్వరి, పంచాయతీ రాజ్ డీఈ ఆర్అండ్‌బి డీఈ, ఏఈ, ఎంపీడీఓ శర్మ, చీరాల ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ శేషకుమార్, ఆరోగ్య కేంద్రం ఆఫీసర్, సిబ్బంది, వేటపాలెం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కరపత్రాన్ని ఆవిష్కరించిన వైసీపీ ఇన్‌ఛార్జీ కరణం వెంకటేష్‌బాబు

చీరాల టౌన్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త



ఈనెల 25న నాయిబ్రాహ్మణ కృతజ్ఞతల సభ కరపత్రాన్ని వైసీపీ ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్‌బాబు చేతుల మీదుగా ఆ సంఘ నాయకులు ఆవిష్కరింపచేశారు. స్తానిక చీరాల హాయ్ మా హాస్పిటల్ వద్ద నాయిబ్రాహ్మణ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డాక్టర్ గుంటుపల్లి సుబ్బారావు అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా వైసీపీ ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్‌బాబు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దళిత బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలను 100శాతం అందిస్తూ ప్రజల మన్ననలను అందుకుంటు న్నారని అందులో భాగంగానే నాయిబ్రాహ్మణులకు కూడా ఎన్నో అవకా శాలు కల్పించారని ఆయన అన్నారు. డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ నాయిబ్రాహ్మణులకు దేవాలయాల కమిటీలతో స్తానాన్ని కల్పించడం ఒక చరిత్ర అని అటువంటి మహోత్వార భాగ్యాన్ని కల్పించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు చెబుతూ ఈనెల 25న విజయవాడలో జరిగే నాయిబ్రాహ్మణ కృతజ్ఞతలకు సభకు చీరాలనియోజకవర్గంలో ఉన్న నాయిబ్రాహ్మణులు అందరూ పెద్దసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తాడివలస దేవరాజు, మాచవరపు వెంకటేశ్వర్లు, ఆతినబోసు బాబు, వల్లూరి వెంకటస్వామి, వల్లూరి శ్రీనివాసరావు, మేడిశెట్టి సత్యనారాయణ, కొరవడ సత్యనారాయణ, కశింకోట శివ, వల్లూరి వెంకట సుబ్బారావు, పెద్దపల్లి నూకరాజు, యమర్తి బాలపున్నయ్య, మల్లవరపు కన్నయ్య, భట్టిప్రోలు శ్రీనివాస్, సతీష్, కొమ్మూరు శ్రీనివాస్, వేటపాలెం రాజ శేఖర్, ధరణికోట శ్రీనివాస్, ధరణికోట అజయ్, కొండపటురి సుబ్బారావు, కలవకురి శంకర్, సతీష్, శరత్, చారి, చీరాల పట్టణ నాయకులు, సంఘీయులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు


కనిగిరి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా గత నెల రోజులుగా ఉపవాస దీక్షలు చేసిన ప్రతి ఒక్కరికి ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యులు బుర్రా మదుసూదన్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే ముక్కు కాశిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూర్, వాసవి సత్ర సముదాయాల చైర్మన్ దేవకి వెంకటేశ్వర్లు నియోజకవర్గ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అల్లా దీవెనలు అందించాలని సుఖసంతోషాలతో ఆనందోత్సవాల మధ్య భక్తిశ్రద్దలతో రంజాన్‌పండుగ జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు ప్రజలకు ఈద్‌ముబారక్ శుభాకాంక్షలు తెలియజేశారు.






# చంద్రబాబు పశ్చిమ ప్రకాశం పర్యటన దృశ్యమాలిక..








## ఈదుమూడిలో పచ్చని చెట్లకు నిప్పు

### - దగ్ధమైన వైనం - కలెక్టర్, డీఈఓకు ఫిర్యాదు

నాగులుప్పలపాడు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త




మండలంలోని ఈదుమూడి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పచ్చని ఎట్లకు నిప్పు పెట్టడంతో దగ్ధమైన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు వివరాల మేరకు గ్రామంలోని హైస్కూల్‌లో గత కొన్ని సంవత్సరాల నుంచి గ్రామంతో పాటు హైస్కూల్ ఆవరణలో మనం మన ఊరు మన ఈదుమూడి అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కడియం నుంచి మొక్కలు తెప్పించి నాటి వాటిని సంరక్షించి బ్రతికించారు. దాంతో గ్రామంలో పచ్చని చెట్లతో చక్కటి వాతావరణం నెలకొంది. అదే విధంగా ఈదుమూడి నుంచి ఉప్పుగుండూరు వైపు వచ్చే రహదారి పొడవున కూడచెట్లు బాటసారులకు నీడనిస్తున్నాయి. ఈ నేపధ్యంలో గ్రామంలోని హైస్కూల్‌లో కూడా ఆ సంస్థ ఆధ్వర్యంలో సుమారు రెండు లక్షల రూపాయలు వెచ్చించిమొక్కలు బ్రతికించారు. దాంతో అవి ఏపుగా పెరిగి చక్కటి వాతావరణం నెలకొంది. అటువంటి వాతావరణంలో విద్యార్ధినీ, విద్యార్దులు, ఉపాధ్యాయులకు చల్లని వాతావసణంలో విద్యనేర్చుకుంటూ ఉల్లాసంగా గడుపుతున్నారు. ఒక పక్క ప్రతి ఒక్కరూ ఇంటి వద్ద ఒక మొక్క నాటి వాతావరణాన్ని కాపాడండి కాలుష్యాన్ని తిరిమికొట్టండి అనే ప్రభుత్వాలు నినాదాలు ఇస్తుంటే ఏపుగా కంపొడరుగా పనిచేస్తున్న పెనిగండ్ల విజయ్‌కుమార్ అనే వ్యక్తి మొక్కలను నిప్పు పెట్టారని దాంతో పూర్తిగా దగ్ధమయ్యాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు ఏది ఏమైనా పచ్చని చెట్లను నాశనం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**కలెక్టర్, డీఈఓకు ఫిర్యాదు:** ఈదుమూడిలోని హైస్కూల్‌లోని పచ్చని చెట్లకు నిప్పుపెట్టారని మాదిగ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కొమ్మూరి కనకారావు దృష్టికి తీసుకెళ్ళగా దంతో స్పందించిన ఆయన పచ్చని చెట్లతో చక్కటి వాతావరనం ఇస్తున్న చెట్లకు నిప్పుపెట్టడం ఏమిటని జిల్లా కలెక్టర్‌కు, దినేష్‌కుమార్‌కు జిల్లా విద్యాశాఖాధికారికి ఫిర్యాదు చేశారు. వెంటనే విచారణ చేపట్టి చర్యలకు పాల్పడిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త



పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా గత నెల రోజులుగా ఉపవాస దీక్షలు చేసిన ప్రతి ఒక్కరికి ముస్లిం సోదరులకు మాజీ ఎమ్మెల్యే, కనిగిరి టీడీపీ ఇన్‌ఛార్జి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నియోజకవర్గ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అల్లా దీవెనలు అందించాలని సుఖసంతోషాలతో ఆనందోత్సవాల మధ్య భక్తిశ్రద్దలతో రంజాన్ పండుగ జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు ప్రజలకు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## అర్హుత ఇంటి వద్దకే ప్రభుత్వ పథకాలు

### - ఎమ్మెల్యే అన్నాకు హారతులో స్వాగతం పలికిన ప్రజలు

కొమరోలు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలను అర్హుల ఇంటి ముంగిటకే అందజేస్తున్నామని ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. శుక్రవారం ఉదయం కొమరోలు మండలంలోని కొమరోలు-3, రాయునిపల్లి గ్రామాల్లో నిర్వహించిన 96వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే అన్నా రాంబాబు పాల్గొన్నారు. ముందుగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యే అన్నాను ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా ఆయా వీధుల్లోని ప్రతి గడపకు వెళ్ళి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిని వివరించి మూడేళ్ల పాలనలో అందించిన సంక్షేమ బుక్‌లను అందించి ప్రభుత్వ పథకాల లబ్దిని వివరించారు. అనంతరం ఆయా వీధుల్లో స్థానికంగా ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. మండుటెండలను కూడా లెక్కచేయకుండా ఆరుపదుల వయస్సులోనూ ప్రజా సమస్యలు ఎమ్మెల్యే అన్నా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి ఇంటికి తిరుగుతూ సంక్షేమ పథకాలను వివరించారు. అవ్వా పింఛన్ అందుతుందా.. అక్కా చేయూత డబ్బులు పడ్డాయా.. ఆసరా డబ్బులు పడ్డాయా.. అంటూ ప్రతి ఒక్కరిని ఆప్యాయతతో పలకరిస్తూ ముందుకు సాగారు. అనంతరం రాబోయే రోజుల్లో మమ్మల్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ముఖ్య నేతలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బంది, గృహసారధులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## పలు స్కూళ్లల్లో రంజాన్ వేడుకలు

కనిగిరి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త


స్థానిక కేటీఆర్ స్కూల్లో ముందస్తు రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కేటీఆర్ స్కూల్ అధినేత కుందురు తిరుపతిరెడ్డి, ప్రిన్సిపాల్ ఎం.భాస్కరరావు ముఖ్య అతిదులుగా ఎస్‌కే అబ్దుల్, ఎస్‌కే ఇలియాస్, ఎస్‌కే ముప్తిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లా డుతూ విద్యార్ధినీ, విద్యార్ధులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే అబ్దుల్, ముప్తి రంజాన్ యొక్క ప్రాముఖ్యతను, ఉపవాస దీక్ష యొక్క విశిష్టతను తెలియజేశారు. అలాగే ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు విద్యార్ధులకు శుభాకాంక్షలు తెలిపారు. చివరిగా పిల్లలందరికి స్వీట్లు పంచి కార్యక్ర మాన్ని ముగించారు.

ఐకిడ్స్ పాఠశాలలో: కనిగిరిలోని ఐకిడ్స్ పాఠశాలలో రంజాన్ వేడుకలను డైరక్టర్ ఎస్‌కే రజియా, ప్రిన్సిపాల్ షేక్ షరీఫ్ ఆధ్వర్యంలో మౌలానా షేక్ మహ్మద్ అలీ ప్రార్ధన ఘనంగా జరిగాయి. మౌలానా రంజాన్ ప్రాముఖ్యతన, పేదవారికి సహాయం చేయాలని, సోదరభావాన్ని కలిగి ఉండాలని, క్రమశిక్షణ కలిగి ఉండి ఉన్నతస్థితికి చేరాలని చెప్పారు.

# నమ్మకానికి బ్రాండ్ అంబాసీడర్ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి

### - మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యాదాల

పామూరు టౌన్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త



నమ్మకానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బ్రాండ్‌అంబాసీడర్‌గా నిలుస్తారని, ఆయన మీద ఉన్న నమ్మకంతోనే ప్రజలు మా నమ్మకం నువ్వే కార్యక్రమం ద్వారా వైసీపీ శ్రేణులకు బ్రహ్మరధం పట్టడం ప్రశంసనీయమని ఉపసర్పంచ్ యాదాల సాయికిరణ్ అన్నారు. మండలంలోనిఅంకాలమ్మ వీధి, వడ్డెపాలెం వీధుల్లో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని స్థానిక నాయకులు వైసీపీ మండల ప్రజా కమిటీ అధ్యక్షులు నీరుకట్టు నాయబ్ రసూల్, ఏడో వార్డుమెంబరు శ్రీనివాసులు, రాష్ట్ర బెస్తసంఘం ఉపాధ్యక్షులు ఓగూరి ఏడుకొండలు, వాలినేని రాఘవ, 4వవార్డుమెంబరు నారాయణ, తదితరులు ఆధ్వర్యంలో ఉత్సాహభరితంగా ప్రజలు సమస్యలు తెలుసుకుంటూ ప్రభుత్వం చేవడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ప్రభుత్వం అందించిన లబ్ది వివరాలను తెలియజేస్తున్నారు. మాట ఇచ్చాడంటే అది నెరవేరే దాక విశ్రమించని ఉన్నతమైన వ్యక్తిత్వం కలిగిన జగన్‌మోహన్‌రెడ్డిని ఆదరించాలని కోరారు. చిన్నారులకు అంగన్‌వాడీల ద్వారా పౌష్టికాహారాన్ని అందిస్తూ వారంలో ప్రతి రోజు గుడ్డు, చిక్కిలు, పాలు తదితర మెనూను అందిస్తుండటంపై సాయికిరణ్ ఆనందం వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ ఉపాధ్యాయులు చిన్నారులకుఅందించే మెనూలో ఎటువంటి పొరపాట్లు ఉండకూడదని, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి వారికి అందిస్తున్న పౌష్టికాహారాన్ని పరిశీలించారు. మహిళలు అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పించి వారిని మహారాణులుగా చేస్తున్న ప్రభుత్వం పనితీరుపై వివరణ ఇవ్వాలని వారిని కోరారు. ప్రజాభిప్రాయం సేకరణలో భాగంగా ప్రభుత్వ పనితీరుపై ఐదు ప్రశ్నలను అడిగి వారి ద్వారానే జగనన్నే మాన మ్మకం స్టిక్కర్లను అంటించడం జరిగింది.

# చీమకుర్తి మండలంలో రూ.10కోట్లతో అభివృద్ధి

### - ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు

చీమకుర్తి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త




చీమకుర్తి మండలంలో పలు గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి కోసం 383 పనులకు రూ.10కోట్లు మంజూరుచేసినట్లు చీమకుర్తి ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు అన్నారు. చీమకుర్తి మండల పరిషత్ సమావేశపు హాల్‌లో శుక్రవారం జరిగినసర్వసభ్య సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి 21 పనులకు గాను రూ.62లక్షలు మంజూరు చేయించామన్నారు. మండలంలోని బీటీరోడ్లు మొదటి దఫాగా 48 పనులకు రూ.4.54కోట్ల రూపాయలు టెండర్లు పూర్తై అగ్రిమెంట్ దశలో ఉన్నాయన్నారు. రెండో దఫా 60పనులు రూ.5కోట్ల రూపాయల రూ.73లక్షలు టెండర్లు పిలిచామని అన్నారు. కేవీపాలెం, మువ్వవారిపాలెం గ్రామ పంచాయతీల్లో ఐదేసి పనులకు రూ.50లక్షలు, ఎర్రగుడిపాడుకు రూ.25లక్షలు, బూదవాడకు రూ.10లక్షలు మంజూరు చేశామని యద్దనపూడి తెలిపారు. పలు గ్రామాల్లో కరెంట్ పనుల కోసం రూ.1.36కోట్లు చెల్లించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని అన్నారు. మన రాష్ట్రముఖ్యమంత్రి వర్యులు జగన్‌మోమన్‌రెడ్డి సారధ్యంలో జడ్పీచైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, సంతనూతలపాడు ఎమ్మెల్యే సుధాకర్‌బాబుల నాయకత్వంలో మునుపెన్నడూ లేని విధంగా చీమకుర్తి మండలం అభివృద్ధిలో అగ్రగామిగా నిలుస్తుందని వారికి ధన్యవాదాలు తెలిపారు. జడ్పీటీసీ సభ్యులు వేమా శ్రీనివాసరావు మాట్లాడుతూ చీమకుర్తి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం అభివృద్దే సంక్షేమమే ధ్యేయంగా మంచి వాతావరణంలో జరుగుతుందని సభ్యులందరూ స్నేహపూర్వక వాతావరణంలో గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. పులిగొండ సర్పంచ్ తమ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ జాబ్ కార్డులకు ఒక్కో కార్డుకు రూ.200లు వసూళ్ల చేస్తున్నారని, దీనిపై విచారణ జరిపించాలని కోరారు. దేవరపాలెం సర్పంచ్ మాట్లాడుతూ తమ గ్రామాన్ని ఆనుకుని రామతీర్థం జలాశయం ఉన్నప్పటికి కుళాయి కనెక్షన్లు ఇవ్వడం లేదని ఆరోపించారు. వైద్యశాఖ సూపర్‌వైజర్ సచివాలయాల్లో ప్రాదమిక ఆరోగ్య కేంద్రాల్లో ఓఆర్ఎస్ ద్రావణాన్ని అందుబాటులో ఉంచామని,ఈ వేసవి కాలంలో వాటిని నీటిలో కలుపుకుని వాడుతూ ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచాలని కోరారు.ఎంపీడీఓ సీతారామారావు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పలు శాఖల అధికారులు, విద్యుత్ ఏఈ శ్రీనివాసరావు, మండల ఏఈ ఆంజనేయులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన చింతలచెరువు

కనిగిరి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త



కనిగిరి నియోజకవర్గంలోని ముస్లిం సోదరులందరికి రాష్ట్ర రెడ్డికార్పొరేషన్ చైర్మన్, వెంకటగిరి నియోజకవర్గ పరిశీలకులు చింతలచెరువు సత్యనారాయణరెడ్డి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పర్వదినాన్ని పురష్కరించుకుని ముస్లిం సహోదరులందరూ నిష్టఓ అల్లాను ప్రార్ధిస్తున్నారని అన్నారు. అదే విధంగా ప్రవక్త అందించిన సందేశం మానవాళికి అనుసరణీయమని అన్నారు. ప్రతి ఒక్క ముస్లిం సోదరులకు మంచి జరగాలని అల్లాను ప్రార్ధిస్తున్నానని అన్నారు. అదే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలనలో ముస్లిం మైనార్టీలకు అనేకమైన సంక్షేమ ఫలాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. అదే విధంగా రాష్ట్రంలోని ప్రతి ముస్లిం సోదరుడికి రంజాన్ పర్వదినాన్ని పురష్కరించుకుని శుభాకాంక్షలు తెలుపుతున్నానని ఆయన తెలియజేశారు.

## మృతుని కుటుంబానికి వైఎస్సార్ భీమా నగదు అందజేత

కనిగిరి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త



కనిగిరి మండలం ఏరువారిపల్లి పంచాయతీలోని గంగపాలెంలో నివసించే జి.తిరుపాలు(50) శుక్రవారం అనారోగ్య న్యమస్యలతో మృతిచెందారు. ఈ విషయాన్ని గ్రామ వాలంటీర్ వసంత ద్వారా తెలుసుకున్న సర్పంచ్ డి.వెంకటయ్య ఆయన పార్ధివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు. తక్షణమే గ్రామ సచివాలయ సిబ్బందితో మాట్లాడి వైఎస్సార్ భీమాలో భాగాంగా లక్ష రూపాయలు మంజూరు చేయించారు. మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10వేలు తక్షణ సాయంగా ఎంపీటీసీ రమణారెడ్డితో కలిసి సర్పంచ్ డి.వెంకటయ్య అందించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ ఆటో జగన్, పంచాయతీ కార్యదర్శి మల్లిఖార్జునరావు, సంక్షేమ సహాయకులు వెంకటరెడ్డి, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## కనిగిరి బస్టాండ్‌లో చలివేంద్రాన్ని ప్రారంభించిన చైర్మన్

కనిగిరి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త



ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని, హనుమాన్ డ్రెస్సెస్‌ప్రొపరేటర్ తాళ్లూరు రమణయ్య, గుడ్‌హెల్ప్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం అభినందనీయమని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ అబ్దుల్ గఫూర్, కమీషనర్ డీవీఎస్ నారాయణరావు అన్నారు. హనుమాన్ డ్రెస్సెస్, గుడ్‌హెల్ప్ ఫౌండేషన్ ప్రజా రవాణా శాఖ అసోసియేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం కనిగిరి బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ముఖ్య అతిదిగా హాజరైన కనిగిరి మున్సిపాలిటీచైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్, కమీషనర్ నారాయణరావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ వేసవి కాలంలో బస్టాండ్‌కు వచ్చే ప్రయాణికులకు, విద్యార్థులకు ఈ చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుదని అన్నారు. డిపోమేనేజర్ శివన్నారాయణ మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రయాణికులకు దాహార్తి తీర్చడానికి ఉన్నతాదికారుల ఆదేశాల మేరకు దాతల సహకారంతో బస్టాండ్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.ప్రయాణికులకు డిపోలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఉంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ కూలర్ దాత హనుమాన్ డ్రెస్సెస్ ప్రొపరేటర్ తాళ్లూరి రమణయ్య, డిపో అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ రమణయ్య, అసిస్టెంట్ మేనేజర్ మెకానికల్ షాజహాన్, ట్రాఫిక్ సూపరింటెండెంట్ నాగేశ్వరరావు, గుడ్‌హెల్ప్ ఫౌండేషన్ డైరక్టర్ రమేష్‌బాబు, అసోసియేషన్ నాయకులు, సిబ్బంది ప్రయాణికులు పాల్గొన్నారు.

## అన్ని పంచాయతీల్లో ఏడబ్ల్యూ భూములను గుర్తించి ఎస్సీఎస్టీ పేదలకు పంచండి :ఎమ్మెల్యే బుర్రా

కనిగిరి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త



కనిగిరిలోని ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ అజయ్‌కుమార్ అధ్యక్షతన అసైన్‌మెంట్ కమటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ మనం పేదలకు మంచి చేయడానికి మీరు అధికారులుగా నన్ను శాసనసభ్యునిగా దేవుడు నిర్ణయించారని మీరు అని పంచాయతీల్లో ఏడబ్ల్యూ భూములను గుర్తించాలని వాటిని ఎస్సీ,ఎస్టీ పేదలందరికి ఒక ఎకరావంతున పంచాలని అన్నారు. మీరు సోమవారం మరలా జరిగే సమావేశానికి పూర్తి సమాచారం తీసుకుని రావాలని అన్నారు. భూముల విషయంలో వర్గాలు పార్టీలు అనుకోకుండా అందరికి భూమిలేని పేదలందరికి భూమి కల్పించాలన్నారు. అసైన్‌మెంట్ భూములను భూమిలేని పేదలకు, రైతులకు ఇచ్చి ఆ పేద కుటుంబాలను కాపాడాలని కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఎస్సీ,ఎస్టీ,బీసీ పేదలందరిని అభివృద్ధి చేయాలనే ఆయన కోరిక అని అన్నారు. రెవెన్యూ శాఖలో లోపాలతో క్షేత్రస్థాయిలో 100 ఎకరాలు భూమి ఉంటే పాస్ పుస్తకాల్లో 200 ఎకరాలు ఉన్నట్లు నమోదు చేశారని, వాటిన్నన్నింటిని ప్రక్షాళన చేసి నిజమైన వారికి న్యాయం చేయాలని కోరారు. ఆర్డీఓ అజయ్‌కుమార్ మాట్లాడుతూ తహశీల్దార్లు అందరూ సోమవారం మరలా జరిగే సమావేశం లోపల సమగ్ర సమాచారం తీసుకురావాలని కోరారు. శాసనసభ్యులు మనకు మంచి సలహాలు ఇస్తున్నారని, దాని వలన మనకు ఎటువంటి ఇబ్బందులు జరగవని అన్నారు. మనం పూర్తి స్థాయిలో శాసనసభ్యులు చెప్పినట్లు కనిగిరి డివిజన్లో 6 మండలాల తహశీల్దార్లు పుల్లారావు, నాగార్జునరెడ్డి, హరిబాబు, ప్రసాద్, బాలకిషోర్, శ్రీనివాసరావు అన్ని మండల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన దారపనేని,కదిరి

పామూరు రూరల్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త




కనిగిరి నియోజకవర్గంలోని ముస్లిం సోదరులు, సోదరీమణులకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావులు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మండు వేసవి కాలంలో 30 రోజులు కఠోర దీక్షతో ఉపవాసాల్లో ఉన్న ముస్లిం సోదరులు ఎంతో పుణ్యాత్ములని వారు అతి పవిత్రంగా జరుపుకునే ఈదుల్ ఏ ఫితర్‌ను పురష్కరించుకుని ప్రతి ముస్లిం సోదరుడు రంజాన్ పండుగ రోజున నమాజ్‌లు చేసి ఆ మహ్మద్ ప్రవక్త ఆశీస్సులు పొందుతారని తత్పలితంగా జీవితంలో చేసిన కర్మ భోగాలు తొలగి పుణ్యభోగాలకు ద్వారం ఆసన్నమవుతుందని దారపనేని పేర్కొన్నారు.

# బ్రిటన్ ఉప ప్రధాని డొమినిక్ రాబ్ రాజీనామా



**లండన్, ఏప్రిల్ 21:** బ్రిటన్ ఉప ప్రధాని, న్యాయశాఖ మంత్రి డొమినిక్ రాబ్ తన పదవికి రాజీనామా చేశారు. తన మంత్రిత్వ శాఖలోని సిబ్బంది పట్ల బెదిరింపులకు పాల్పడినట్లు వచ్చిన ఆరోపణలపై స్వతంత్ర దర్యాప్తు పూర్తయింది. తాజాగా ఈ నివేదికను ప్రధాని రిషి సునాక్‌కు దర్యాప్తు అధికారి సమర్పించిన కొన్ని గంటల్లోనే ఆయన తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ప్రధాని రిషి సునాక్‌కు రాసిన రాజీనామా లేఖను ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. దర్యాప్తులో ఏం తేలినా సరే, తన మాటకు కట్టుబడి ఉండడమే ముఖ్యమని భావిస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు. వ్యక్తిగత ప్రవర్తనపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి ఇలా కీలక పదవులను రాజీనామా చేసిన వ్యక్తుల్లో డొమినిక్ రాబ్ మూడో వ్యక్తి కావడం విశేషం. రాబ్‌తో కలిసి పనిచేసే సివిల్ సర్వెంట్స్ నుంచి ఆయన ప్రవర్తన పట్ల ఆరోపణలు వచ్చినట్లు ఇక్కడి మీడియా వెల్లడించింది. దీనిపై ప్రధాని రిషి సునాక్, సీనియర్ న్యాయవాది ఆడమ్ టోలీతో దర్యాప్తుకు ఆదేశించారు. మంత్రిపై వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు చేయాలని సూచించారు. ఈ వ్యవహారంపై దర్యాప్తు పూర్తిచేసిన టోలీ, గురువారం ఉదయమే సునాక్‌కు నివేదిక పంపించారు. ప్రధాని అధికార ప్రతినిధి నిర్ధారించారు. మరోవైపు ఇదే అంశంపై మాట్లాడిన సునాక్, రాబ్‌పై తనకు పూర్తి విశ్వాసం ఉందని, దర్యాప్తు నివేదికలోని అంశాలను జాగ్రత్తగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అయితే ఆ నివేదికను ఎప్పుడు బహిర్గతం చేస్తారో అంశాన్ని మాత్రం ఆయన వెల్లడించేందుకు నిరాకరించారు. రాబ్‌పై వచ్చిన ఆరోపణలు ఈ నివేదికలో నిజమని రుజువైతే, ఆయనపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఆయనే తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రధానికి లేఖ రాయడం విశేషం.



# గోద్రారైలు దహనం కేసులో 8 మందికి బెయిల్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 21:** గుజరాత్‌లో 2002నాటి గోద్రా రైలు దహనం కేసులో 8మంది దోషులకు సుప్రీంకోర్టు శుక్రవారం బెయిల్ మంజూరు చేసింది. 17 ఏళ్లకుపైగా జైలు జీవితం గడిపారన్న కారణంతో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం వారికి బెయిల్ మంజూరు చేసింది. ప్రస్తుతం ఈ 8మంది యావజ్జీవ కారాగార శిక్ష అనుభవిస్తున్నారు. నేరంలో కీలక పాత్ర దృష్ట్యా మరో నలుగురు బెయిల్ పిటిషన్‌ని సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఆ నలుగురికి ట్రయల్ కోర్టు తొలుత మరణశిక్ష విధించగా..గుజరాత్ హైకోర్టు శిక్షను యావజ్జీవ శిక్షగా మార్చింది. 2002 ఫిబ్రవరి 27న గుజరాత్‌లోని గోద్రా రైల్వేస్టేషన్‌లో ఓ రైలుకు నిప్పంటించిన ఘటనలో దాదాపు 58మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో అధికభాగం అయోధ్యలోని రామాలయ నిర్మాణం కోసం ఆనాడు జరిగిన ఉద్యమంలో పాల్గొన్న కరసేవకులన్నది గమనార్హం. ఈ ఘటన అనంతరం గుజరాత్‌లో పెద్ద ఎత్తున మతకలహాలు జరిగాయి. ఆ అల్లర్లలో దాదాపు 2000మంది చనిపోయారు. ఆ సమయంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రస్తుత ప్రధాని మోడీ ఉన్నారన్నది గమనార్హం. గోద్రా రైలు దహనం కేసులో విచారణ జరిపిన ట్రయల్ కోర్టు 2011లో 11మందికి మరణశిక్ష, మరో 20మందికి జీవిత ఖైదు విధించింది. ట్రయల్ కోర్టు తీర్పును గుజరాత్ హైకోర్టు సమర్థించింది. అయితే, 11మంది మరణశిక్షను యావజ్జీవ శిక్షగా మార్చింది. హైకోర్టు తీర్పును దోషులు సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. 2018 నుంచి ఈ కేసు విచారణ పెండింగ్ పడుతూ వచ్చింది. దోషులు తీవ్రమైన నేరాలకు పాల్పడినందున బెయిల్ ఇవ్వరాదని గుజరాత్ ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. అయితే, పిటిషనర్లు ఇప్పటికే 17 ఏళ్ల జైలుశిక్ష అనుభవించారని, వారి తరపు న్యాయవాదులు వాదించారు. దాంతో, సుప్రీంకోర్టు వారికి బెయిల్ మంజూరు చేసింది.



# జాతి నిర్మాణంలో ఐఎఎస్‌ల పాత్ర కీలకం

## ప్రధాని నరేంద్ర మోడీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 21:** డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచదేశాల్లో నంబర్‌వన్‌గా భారత్‌నిలిచిందని ప్రధానమంత్ర ఇనరేంద్రమోడీ వ్యాఖ్యానించారు. రానున్న 25 ఏళ్లలో మరిన్ని భారీ లక్ష్యాలే సాధించేందుకు మరింత వడివడిగా అడుగులు వేయాల్సిన సమయం వచ్చిందని ప్రధానమంత్రి చెప్పారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ఈ ఏడాది సివిల్ సర్వీస్‌డే ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న నరేంద్రమోడీ మాట్లాడుతూ జాతినిర్మాణంలో సివిల్ సర్వీసెస్ ఉద్యోగుల పాత్ర ఎంతో ఉన్నతమైనదని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లడంలో వీరిదే కీలకపాత్ర అని పేర్కొన్నారు. డిజిటల్ చెల్లింపుల్లో మనం అగ్రస్థానంలో ఉన్నామని, దేశ గ్రామీణ ఆర్థికవ్యవస్థ పుంజుకుంటోందని వ్యాఖ్యానించారు. ఈరోజు తాను భారత్‌లోని ప్రతి పౌరసేవా అధికారికి ఒక్కటే చెప్పదలుచుకున్నానని, మీరు ఎంతో అదృష్ట వంతులని ఈ కాలంలో దేశానికి సేవచేసే అవకాశం మీకు లభించిందన్నారు. మనకు ఎంతో తక్కువ సమయం ఉందని కానీ ఎక్కువ సామర్థ్యం ఉందని మన లక్ష్యాలు ఎంతో కష్టమైనవని కానీ మన ధైర్యం ఎవరికి తీసిపోనిదని అన్నారు. మన ప్రణాళికలు ఎంత గొప్పగా ఉన్నా అవి కాగితంపై ఎంతో బాగుంటున్నా క్షేత్రస్థాయికి చేరుకోవడమే కీలకమని సివిల్‌సర్వీస్ అధికారులు జాతినిర్మాణానికి ఎంతో కృషిచేస్తున్నారని, గడచిన తొమ్మిదేళ్లలో దేశం ఎంతో అభివృద్ధిచెందిందని, దానివెనుక వారి కృషి ఉందని, తొమ్మిదేళ్లలో దేశంలోని నిరుపేదలు సుపరిపాలనపై నమ్మకం పెంచుకున్నారన్నారు. కొవిడ్ సంక్షోభం ఉన్నప్పటికీ నేడు భారత దేశం ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ అని మోడీ వివరించారు.

# కెనడా ఎయిర్‌పోర్ట్‌లో భారీ చోరీ

## బంగారంతో నిండిన కంటైనర్ మాయం

**అట్టావా, ఏప్రిల్ 21:** కెనడాలోని టొరొంటో అంతర్జాతీయ విమానా శ్రయంలో భారీ చోరీ జరిగింది. రూ.కోట్ల విలువైన బంగారం, ఇతర వస్తువులతో నిండిన కార్గో కంటైనర్‌ను దుండగులు అపహరించారు. ఏప్రిల్ 17న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. టొరంటో ఎయిర్‌పోర్టులో ఓ విమానం నుంచి దాదాపు ఆరు చదరపు అడుగులున్న ఓ కంటైనర్‌ను సోమవారం కిందకు దించారు. దానిలో సుమారు 20 మిలియన్ కెనడియన్ డాలర్ల విలువైన బంగారం, ఇతర వస్తువులు ఉన్నట్లు సమాచారం. దీంతో ఆ కంటైనర్‌ను



సురక్షిత ప్రాంతానికి తరలించే క్రమలో అదృశ్యం కావడం విశేషం. ఈ చోరీ వివరాలను పోలీసులు వెల్లడించారు. అయితే ఈ కంటైనర్ ఎక్కడ నుంచి వచ్చిందో, ఎవరు రవాణా చేశారో వంటి వివరాలేవీ వెల్లడించలేదు. ఘటన జరిగి మూడు రోజులు గడచినా ఇప్పటి వరకు అనుమానితులను పేర్కొనలేదు. కెనడా ఎయిర్‌పోర్టులో ఇంత భారీ చోరీ జరగడం ఇదే తొలిసారి కాదు. 1952లో టొరంటో ఎయిర్‌పోర్టులో అప్పట్లోనే 2.15 లక్షల డాలర్లు విలువైన బంగారం అపహరణకు గురైంది. ఇప్పుడు దాని విలువ 23 లక్షల డాలర్లకు సమానం. ఈ కేసు ఇప్పటికీ పరిష్కారం కాలేదు. అలాగే 1974లో అట్టావా విమానాశ్రయంలో సురక్షిత ప్రదేశంలో ఉంచిన బంగారాన్ని ఒక గార్డు తుపాకీతో బెదిరించ దొంగిలించాడు. దాని విలువ నేడు 4.6 మిలియన్ కెనడియన్ డాలర్లకు సమానం.

# కలరవపెడుతున్న కరోనా ఉప వేరియంట్లు

## ప్రపంచ దేశాల్లో 68.62 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

## 68.58 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, ఏప్రిల్ 21:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. కరోనా ఉప వేరియంట్లు ఉధృతి ఎక్కువగా ఉండటంతో ఆందోళన మరింతపెరిగింది. శుక్రవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.62కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.58 లక్షలమందిచనిపోయారు. మరో 39,535 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ప్రతి పదిలక్షలజనాభాలో 88,038 మందికి వైరస్‌సోకి వారిలో 880 మంది చనిపోతుండటం ఆందోళన కలిగిస్తోంది. రికవరీలు 65.87 కోట్లకుపైగా నమోదుకాగామరో 2.06 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.85 కోట్లమందికికరోనాసోకి 20.48 లక్షలమందిచనిపోయారు. మరో 6415 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.42 కోట్లకుపైగా నమోదుకాగా మరో 22.68 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.60 కోట్లమందికికరోనాసోకి వారిలో 16.26 లక్షలమంది చనిపోయారు. మరో 6683 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 26.43 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.61 కోట్లకుపైగా కరోనా బాధితులు నమోదుకాగా వారిలో 15.43 లక్షలమందిచనిపోయారు.మరో 15,637 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 20.02 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.43 కోట్లమందివరకూ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.85 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.53 లక్షలమందిచనిపోయారు. మరో 10,163 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 7.15 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,705 మంది చనిపోయారు.

# గుజరాత్ బిజెపి రాజకీయాల్లోకి మాయా కొడ్నాని

## నరోడాగామ్ కేసు నుంచి ఉపశమనంతో ఆమె మళ్లీ ఎంట్రీ

**అహ్మదాబాద్, ఏప్రిల్ 21:** గుజరాత్ నరోడాగామ్ నరమేధం కేసునుంచి విముక్తిపొందడంతో గుజరాత్ మాజీ మంత్రి మాయా కొడ్నాని రాజకీయ జీవితం పునఃప్రారంభానికి కసరత్తులు చేస్తున్నారు. బిజెపి మంత్రి మాయా కొడ్నాని ఇపుడు గుజరాత్ క్రియాశీలక రాజకీయాల్లోకి రావాలని యోచిస్తున్నారు. దశాబ్దం తర్వాత క్షీణించిన ఆమె రాజకీయ గ్రాఫ్‌ను పునరుద్ధరించుకునేందుకు ఆమె ప్రయత్నిస్తున్నారు. వైద్యవృత్తిలో ఫిజిషియన్‌గా కొనసాగుతూ రాజకీయాల్లోకి వచ్చిన మాయా కొడ్నాని నరేంద్ర మోడీ మంత్రివర్గంలో మంత్రిగాపనిచేసారు. అంతే కాకుండా రాజకీయాల్లో రైజింగ్‌స్టార్‌గా నిలిచారు. 68 ఏళ్ల కొడ్నానిపై నమోదయిన నరోడాగామ్ నరమేధం కేసులో అభియోగాలను గుజరాత్‌కోర్టు కొట్టివేసింది. అంతకుముందు నరోడా పాటియాకేసులో కూడా ఈ బిజెపి మంత్రిపేరు నమోదు చేసినా తర్వాత ఆమెపేరును కొట్టివేసారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనే కొడ్నాని బిజెపిలో క్రియాశీలకంగాపనిచేస్తుంటారు. ఆమెక్రియాశీలకంగా కొనసాగాలనుకుంటే పార్టీ అమెకు ఖచ్చితంగా ముఖ్యబాధ్యతలే అప్పగిస్తుందని బిజెపినేతలు చెపుతున్నారు. నరోడాగామ్, నరోడా పాటియా రెండు ప్రాంతాలు కూడా ఆమెప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గపరిధిలోనే ఉన్నాయి. 2022 డిసెంబరు అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే కొన్ని బిజెపి కార్యక్రమాల్లోకనిపించారు. టాప్ నాయకులతో కలిసి వేదికపై కూడా కనిపించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేస్తూనే ఆమెపై ఈ రెండుకేసులతో మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఆ తర్వాత గుజరాత్ హైకోర్టు ఆమెకు ఇచ్చిన ముందస్తు బెయిల్‌ను కూడా తిరస్కరించింది. దీనితో ఆమె సుప్రీంకోర్టు నియమించిన సిట్



టీమ్ ముందు లొంగిపోయారు. నరోడా పాటియా నరమేధం కేసులో 2012లో ఆమెకు యావజ్జీవఖైదు విధిస్తూప్రత్యేక కోర్టు తరీఉ్పచెప్పింది. అహ్మదాబాద్ బిజెపి మహిళా మోర్చానుంచి ఆమె కెరీర్‌ప్రారంభించి మున్సిపాలిటీ కౌన్సిలర్‌గా ఎన్నికయి ఆ తర్వాత మున్సిపల్ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్‌గాకూడా పనిచేసారు. వృత్తిపరంగా గైనకాలిజిస్టు అయిన కొడ్నాని అహ్మదాబాద్‌లోని నరోడా నియోజకవర్గం నుంచి ఆమె 1998లో మొదటిసారి ఎన్నికయ్యారు. 74,500 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించారు. 2002 దాడుల కేసు తర్వాత ఆమె లక్ష ఓట్లకుపైగా మెజార్టీతో గెలిచారు. పార్టీ అహ్మదాబాద్‌యూనిట్ అధ్యక్షురాలిగా ఆమె 2003లో నియమితులయ్యారు. మూడోసారి నరోడానుంచి 2007లో పోటీచేసారు. ఆ ఎన్నికల్లో ఆమె 1.80 లక్షల ఓట్లతో గెలిచారు. మూడోసారి ఎన్నికయిన తర్వాతనే ఆమె మోడీ ప్రభుత్వంలో మంత్రిగా నియమితులయ్యారు. మహిళా శిశుసంక్షేమశాఖ, ఉన్నత విద్యాశాఖల మంత్రిగా పనిచేసారు. నరోడాగామ్, నరోడా పాటియా అల్లర్లకేసుల్లో ఆమె నిందితురాలిగా నమోదు కావడంతో సుప్రీం నియమించిన సిట్‌ముందు ఆమె లొంగిపోయారు. తర్వాత 2009లో ఆమె మంత్రిపదవికి రాజీనామాచేసారు. ఇపుడు ఆమెపై నమోదయిన కేసు కొట్టివేయడంతో ఆమె మళ్లీక్రియాశీల రాజకీయాల్లో ముమ్మరంగా పాల్గొనేందుకు కసరత్తులు చేస్తున్నారు.

# ఐఐటి మద్రాస్‌లో మహారాష్ట్ర విద్యార్థి ఆత్మహత్య

## యేడాదిలో నాలుగో ఆత్మహత్యకేసుగా నమోదు

**చెన్నై, ఏప్రిల్ 21:** మద్రాసు నగరంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో మరో విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. మహారాష్ట్రకు చెందిన విద్యార్థి కెమికల్ ఇంజనీరింగ్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. పోలీసులు తొలుత ఈ విద్యార్థి మృతిని ఆత్మహత్యగా నమోదుచేసి తర్వాత సమగ్ర దర్యాప్తునిర్వహిస్తామని వెల్లడించారు. ఐఐటి మద్రాసులో ఈఏడాది వరుసగా నాలుగో వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడినట్లు అధికారులు చెపుతున్నారు. అంతకుముందు ఇదేనెలలో 32 ఏళ్ల పిహెచ్‌డి విద్యార్థి కూడా ఒకరు తన గదిలోనే ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

ఆ విద్యార్థి పశ్చిమబెంగాల్‌కు చెందినవాడుగా నిర్ధారించారు. అంతకుముందు ఇంజనీరింగ్ మూడోసంవత్సరం చదువుతున్న విద్యార్థి ఆత్మహత్యచేసుకున్నాడు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 20 ఏళ్ల యువకుడని వర్సిటీ అధికారులు తెలిపారు. అలాగే ఈ ఏడాది ఫిబ్రవరిలోకూడా మహారాష్ట్రకు చెందిన ఒక రీసెర్చి స్కాలర్ ఐఐటి మద్రాసు క్యాంపస్‌లోనే చదువుతూ ఆత్మహత్యచేసుకున్నాడు.



# పెన్షన్ కోసం వృద్ధురాలి అవస్థ

## స్పందించిన కేంద్ర మంత్రి సీతారామన్

**భువనేశ్వర్, ఏప్రిల్ 21:** ఒడిశాలో 70యేళ్ల వృద్ధురాలు సూర్య హరిజన్ పింఛన్ కోసం స్టిక్ చైర్‌ను ఆధారంగా చేసుకుని మైళ్ల కొద్దీ నడిచి వచ్చిన ఘటన కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ను కదిలించింది. దీనిపై ఆమె బ్యాంకు అధికారుల వివరణ కోరారు. మానవతా కోణంలో స్పందించాలని ఆదేశించారు. జారిగోన్‌లోని ఎస్‌బిఐ శాఖ నుంచి పింఛన్ తెచ్చుకునేందుకు ఆమె ఇంత కష్ట పడాల్సి వచ్చింది. ఇందుకు సంబంధించిన విడియో సామాజిక మాధ్యమాల్లోకి చేరడంతో అది వైరల్‌గా మారింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ విడియోని చూసి ట్విట్టర్‌లో స్పందించారు. దీన్ని చూసి మానవీయంగా స్పందించాలని ఆమె ఎస్‌బిఐ అధికారులను కోరారు. ఆమె నివసించే ప్రాంతంలో బ్యాంకు మిత్ర లేరా? అని ప్రశ్నించారు. మంత్రి ఆదేశాలతో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా అధికారులు ఆగమేఘాల మీద స్పందించారు.‘‘మేడమ్ మేము కూడా ఈ విడియోని చూసి అంతే బాధపడ్డాం. ఈ విడియోలోని శ్రీమతి సూర్య హరిజన్ ప్రతి నెల తన గ్రామంలోని సిఎస్‌పి పాయింట్ వద్ద వృద్ధాప్య పింఛన్ తీసుకునే వారు. వయసు పెద్దది కావడంతో ఆమె వేలిముద్రలు సిఎస్‌పి పాయింట్ డేటాతో సరిపోలడం లేదు. దీంతో ఆమె తన బంధువును వెంటబెట్టుకుని జారిగోన్‌లోని బ్రాంచ్‌ను సంప్రదించారు. బ్రాంచ్ మేనేజర్ వెంటనే ఆమె ఖాతా నుంచి డెబిట్ చేసి ఆమెకు చెల్లింపులు చేశారు. ఇకనుంచి ఇంటివద్దేపింఛన్ ఇస్తామన్నారు.

# పొరపాటున సొంత నగరంపైనే భారీ బాంబును జారవిడిచిన రష్యా సైన్యం

**మాస్కో, ఏప్రిల్ 21:** ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్న రష్యా..తాజాగా సొంత నగరంపైనే ఓ శక్తివంతమైన బాంబును పొరపాటున జారవిడిచింది. 4 లక్షల జనాభా ఉన్న బెల్గొరాడ్ అనే నగరంపై ఈ బాంబు జారి పడింది. సుఖోయ్ యుద్ధ విమానం నుంచి జారిపడిన బాంబు పేలడంతో..ఆ నగరంలోని ఓ కూడలి వద్ద దాదాపు 40 మీటర్ల వ్యాసంతో పెద్ద గొయ్యి పడింది. పేలుడు ధాటికి పలు భవనాలు దెబ్బతిన్నాయి. పలు వాహనాలు ఎగిరిపడ్డాయి. ఓ కారు ఎగిరి సమీపంలోని ఓ ఇంటి పైకప్పు మీద పడినట్లు



రష్యా వార్తా సంస్థ ఆర్ఐఎ వెల్లడించింది. గురువారం రాత్రి ఈ ఘటన జరిగింది. ఈ ఘటనలో ఇద్దరు స్థానికులకు గాయాలైనట్లు ఆ నగర మేయర్ వాలెంటిన్ దెమిదోవ్ వెల్లడించారు. ఘటన జరిగిన నగరం ఉక్రెయిన్ సరిహద్దుకు 40 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఉక్రెయిన్‌పై యుద్ధానికి తాజాగా రష్యా సైన్యానికి సుఖోయ్ 34 రకం యుద్ధ విమానాలను అందించారు. విభిన్న ఆయుధాలను మోసుకువెళ్లగల సామర్థ్యం ఈ విమానాలకు ఉంది. తాజా ఘటనలో ఏ రకమైన బాంబు జారి పడిందన్నది రష్యా రక్షణశాఖ వెల్లడించలేదు. ప్రమాదం జరిగిన బెల్గొరాడ్ నగరంలోనే రష్యా ఆయుధ కేంద్రం కూడా ఉంది.

# ప్రముఖులకు షాకిచ్చిన ట్విట్టర్ - బ్లూ టిక్ తొలగింపు

**వాషింగ్టన్, ఏప్రిల్ 21:** ట్విట్టర్ పలువురు ప్రముఖులకు షాకిచ్చింది. కొందరి రాజకీయ ప్రముఖుల ఖాతాల ట్విటర్ బ్లూ టిక్ తొలగించింది. బ్లూ టిక్ కోల్పోయిన వారిలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీతో పాటు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ కూడా ఉన్నారు. ట్విట్టర్ బ్లూ టిక్ సబ్‌స్క్రిప్షన్ చేసుకోవాలంటే, వెబ్‌లో అయితే నెలకు రూ.650, మొబైల్ యాప్‌లో అయితే రూ.900 చెల్లించాలి. భారతీయ జనతా పార్టీ, ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ వంటి రాజకీయ పార్టీల అధికారిక ట్విట్టర్ హ్యాండిల్స్ కూడా వారి ధృవీకరణ బ్యాడ్జ్‌లను కోల్పోయాయి. ట్విట్టర్‌ను ఎలాన్ మస్క్ స్వాధీనం చేసుకున్నప్పటి నుంచి చాలా మార్పులు తీసుకొచ్చాడు. ఇంతకుముందు బ్లూ టిక్‌లు ఉన్నతస్థాయి వ్యక్తులు, పాత్రికేయులు, కార్యనిర్వాహకులు, రాజకీయ నాయకులు, సంస్థలకు వారి గుర్తింపులను ధృవీకరించిన తర్వాత ఇచ్చేవారు. ఇప్పుడు డబ్బులు పే చేస్తే బ్లూ టిక్ ఇచ్చేస్తున్నారు. బ్లూ టిక్ కోల్పోయిన వారిలో పోప్ ఫ్రాన్సిస్, అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, మైక్రోసాఫ్ట్ కార్ప్ కోఫౌండర్ బిల్ గేట్స్ ఉన్నారు. ట్విట్టర్ బ్లూ టిక్‌లను కోల్పోయిన వారిలో బాలీవుడ్ తారలు షారుఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్, దీపికా పదుకొనే, అమితాబ్ బచ్చన్, అలియా భట్ కూడా ఉన్నారు. అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ ట్విట్టర్ ఖాతా ధృవీకరించింది. పేటిఎం వ్యవస్థాపకుడు విజయ్ శేఖర్ శర్మ, ఆపిల్ సిఇఒ టిమ్‌కుక్ సబ్‌స్క్రిప్షన్ కోసం డబ్బు చెల్లించారు. దీంతో వారి బ్లూ టిక్ కొనసాగుతోంది. సెలబ్రిటీలు, రాజకీయ నాయకులు, కంపెనీలు, బ్రాండ్‌లు, వార్తా సంస్థలు మరియు ఇతర ప్రజా ప్రయోజనాల ఖాతాలు నిజమైనవని గుర్తించడానికి కంపెనీ 2009లో బ్లూ టిక్




మార్క్ విధానాన్ని ప్రవేశపెట్టింది. ధృవీకరణ కోసం కంపెనీ ఇంతకుముందు ఎలాంటి డబ్బులు వసూలు చేయలేదు. ఎలాన్ మస్క్ ట్విట్టర్ సొంతం చేసుకున్న తర్వాత బ్లూ టిక్, గోల్డ్ టిక్, గ్రే టిక్ తీసుకొన్నారు. ప్రభుత్వ సంబంధిత ఖాతాల కోసం గ్రే టిక్ వెరిఫికేషన్ కేటాయిస్తున్నారు. కంపెనీలకు గోల్డెన్ టిక్ మార్క్‌ను ఇస్తున్నారు. మొదటగా టిక్ మార్కులను యుఎస్, కెనడా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, యుకెలలో సబ్‌స్క్రిప్షన్ అందుబాటులోకి తీసుకొచ్చారు. తాజాగా అంతట ప్రవేశపెట్టారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 11,683, మృతులు 19

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,48,69,684

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్21:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 11,683కేసులు నమోదయ్యాయి. మృతి 19 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,48,69,684కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,42,72,256మంది కోలుకోగా 66,170మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,258కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.67 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,59,506కి చేరగా,80,04,835మంది వరకు కోలుకున్నారు.1,48,492మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,78,140కి చేరింది.అందులో 67,87,656మంది కోలుకున్నారు.

# కర్ణాటక మాజీ డిప్యూటి సిఎంకు ప్రధాని మోడీ ఫోన్




**బెంగళూరు, ఏప్రిల్ 21:** కర్ణాటక ఎన్నికల రాజకీయాలనుంచి నిష్క్రమించిన బిజెపి సీనియర్ నాయకుడు, మాజీ ఉపముఖ్యమంత్రి కెఇ ఈశ్వరప్పతో ప్రధానిమోడీ ఫోన్‌లో మాట్లాడారు. పార్టీనిర్ణయానికి బద్దుడనయి ఉంటానని అందువల్లనే తాను క్రియాశీల రాజకీయాలనుంచి నిష్క్రమిస్తానని, పార్టీపరంగాపనిచేస్తానని ఈశ్వరప్ప వెల్లడించారు. ఐదుసార్లు శివమొగ్గనియోజకవర్గంనుంచి పోటీచేసి భారీ మెజార్టీతో గెలిచిన ఈశ్వరప్పకు టికెట్ కేటాయించకపోవడంపై ఆయన తీవ్ర నిరాశకు గురయి రాజీనామాచేసారు. దీనితో ఆయన స్థానంలో పార్టీకి చెన్నబసప్పకు టికెట్‌కేటాయించింది. ప్రధానిమోడీ ఫోన్‌లో ఈశ్వరప్ప ఆరోగ్యంపై వాకబుచేస్తూ మీరు తీసుకున్న నిర్ణయం భావితరానికి స్ఫూర్తినిస్తుందనిపార్టీ నిర్ణయాన్ని గౌరవించిన గొప్పనేతగా నిలిచారన్నారు. కర్ణాటక తన తదుపరి పర్యటనలో తప్పకుండా మిమ్మల్ని కలుసుకుంటానని మోడీ చెప్పారు. మీనిర్ణయం నన్ను ప్రభావితుడిని చేసిందని అందువల్లనే నేను మీకు ఫోన్‌చేసానని చెప్పడంతో ఈశ్వరప్ప చలించిపోయారు. తప్పకుండా పార్టీ విజయానికి పనిచేస్తానని, శివమొగ్గలో పార్టీ అభ్యర్థి విజయానికి శక్తివంచనలేకుండా కృషిచేస్తానంటూ ప్రధాని మోడీకి వివరించారు. పార్టీ ఏబాధ్యతలను అప్పగించినా శిరసు వంచి పనిచేస్తానని ప్రధానిమోడీకి శివమొగ్గ మాజీ ఎమ్మెల్యే మాజీ డిప్యూటిసిఎం స్పష్టంచేసారు. కర్ణాటకలో వచ్చేనెల పదవ తేదీ జరిగే అసెంబ్లీఎన్నికలకు సంబంధించి పలువురు ముఖ్య నేతలకు టికెట్లు నిరాకరించడంతో వారంతా తిరుగుబాటుకు దిగిన సంగతి తెలిసిందే.

# సోనియా బంధువు ఆస్తులు కూడా లాగేసుకున్న అతిక్ అహ్మద్



**లక్నో, ఏప్రిల్ 21:** గ్యాంగ్‌స్టర్, రాజకీయ నేతగా ఎదిగిన అతిక్ అహ్మద్ పేరుమోసిన వ్యక్తుల ఆస్తులపై కన్నేస్తే చాలు ఆక్రమించుకున్నట్లు విచారణలో తేలింది.కండబలం అధికార ంఉపయోగించుకని అక్రమంగా భూములు లాగేసుకున్నట్లు అధికారులు చెపుతున్నారు. యుపిఎ అధికారంలో ఉన్న కాలంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ బంధువు ఆస్తులు కూడా ఆతిక్ లాగేసుకున్నాడు. సోనియా మామ ఫిరోజ్‌గాంధీ బంధువులు ప్రయాగరాజ్‌లో ఎక్కువ మంది ఉన్నారు. వీరాగాంధీ అనే మహిళ కూడా ఫిరోజ్‌ఖాన్ బంధువే. ఆమెకు ప్రయాగరాజ్‌లోని సివిల్‌లైన్స్‌ప్రాంతంలో ఒక ఇల్లు ఉంది. 2007లో ఆతిక్ ఆక్రమించాడు. సమాజ్‌వాది యుపిలో అధికారంలో ఉండగా ఆతిక్ పార్టీ తరపున ఫుల్‌పుర్‌నుంచి ఎంపిగా ఉన్నాడు. అధికారం కండబలంతో వీరాగాంధీ ఆస్తిని ఆక్రమించి ఇంటికి తాళం వేసాడు. వీరాగాంధీ ఎవరిని కలిసినా ఫలితం లేకపోయింది. దీనితో ఆమె సోనియా సాయంకోరారు. దీనితో ఆతిక్ వెనక్కి తగ్గాడు. వీరాగాంధీకి ఆ ఇంటి తాళం చెవి తిరిగి ఇచ్చాడు. ఆస్తానాకుటుంబనుంచి కొంతభూమిని ఆతిక్ కొనుగోలుచేసాడు. ఆసమయంలోనే వీరాగాంధీ ఆస్తులగురించి తెలిసిందే. బలప్రయోగంతో ఇంటిని సొంతంచేసుకునితాళం వేసాడు. పోలీసులను ఆశ్రయించినా ఫలితం లేకపోవడంతో చివరి వంతుగా సోనియాను ఆశ్రయించారు. అప్పటియుపి అధ్యక్షురాలు రీటా బహుగణకు ఫోన్‌చేయడంతో ఆమె వెంటనే జిల్లాయంత్రాంగాన్ని సంప్రదించి చర్యలు తీసుకోవాలని పట్టుబట్టారు. దీనితో ఆమె సమస్య పరిష్కారం అయింది. వీరాగాంధీకూడా కేసునమోదుచేయలేదు.



# స్పేస్‌ఎక్స్ స్టార్‌షిప్ ప్రయోగం విఫలం

## ఈ ప్రయోగం నుంచి పాఠాలు నేర్చుకున్నామన్న ఎలాన్ మస్క్

**వాషింగ్టన్, ఏప్రిల్ 21:** ఎలాన్ మస్క్ నేతృత్వంలోని స్పేస్ ఎక్స్ సంస్థ ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ప్రపంచంలోనే అతిపెద్ద రాకెట్ స్టార్‌షిప్ ప్రయోగం విఫలమైంది. గురువారం అమెరికా దక్షిణ టెక్సాస్‌లోని బోకాచికా తీరం నుంచి నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి దూసుకెళ్లిన ఈ భారీ రాకెట్..కొద్ది సేపటికే పేలిపోయింది. కేవలం 4 నిమిషాలలోనే గల్ఫ్ ఆఫ్ మెక్సికోలో కూలిపోయింది. 120 మీటర్ల పొడవున్న ఈ స్టార్‌షిప్‌లో 33 ఇంజిన్లు ఉంటాయి. ప్రపంచంలోకెల్లా అతిపెద్ద రాకెట్‌గా ఇది పేరుగాంచింది. గురువారం ఈ రాకెట్‌ను భూ ఉపరితలం నుంచి ప్రయోగించారు.

# సూడాన్‌లో భారత పౌరుల భద్రతపై - ప్రధాని ఉన్నతస్థాయి సమీక్ష


## తరలింపునకు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచన



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 21:** సూడాన్‌లో సైన్యానికీ..పారామిలిటరీ దళమైన ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్(ఆర్‌ఎస్‌ఎఫ్)కు మధ్య జరుగుతున్న సాయుధ పోరులో ఇప్పటికే దాదాపు 300మంది చనిపోయారు. మృతుల్లో ఓ భారతీయుడు కూడా ఉన్నారు. ఇరు పక్షాల మధ్య రాజీకి ప్రయత్నాలు జరుగుతున్నా ఓ కొలిక్కి రాలేదు. దాంతో, అక్కడున్న భారతీయుల భద్రతపై ప్రధాని మోడీ ఉన్నతస్థాయి సమీక్ష జరిపారు. వర్చువల్‌గా జరిగిన ఈ సమావేశంలో విదేశాంగమంత్రి ఎస్.జైశంకర్, ఎయిర్‌ఫోర్స్, నేవీ అధికారులతోపాటు రక్షణశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సూడాన్‌లో మొత్తం 4వేలమంది భారతీయులుండగా..వారిలో 1500మంది అక్కడే స్థిరపడినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో అక్కడ చిక్కుకుపోయిన భారతీయులను యుద్ధ ప్రాతిపదికన తరలించే ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులకు ప్రధాని ప్రతిపాదించారు. అక్కడి పరిస్థితులను ఎప్పటికపుడు గమనించాలని ప్రధాని సూచించారు. ‘‘సూడాన్‌లో పరిస్థితులు అత్యంత ఆందోళనకరంగా ఉన్నాయి. భారతీయుల రక్షణ, వారి భద్రతపై దృష్టి సారించాం. అక్కడి నుంచి వారిని తరలించే సాధ్యాసాధ్యాలపై ఆలోచిస్తున్నాం అని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. మరోవైపు ఇదే అంశంపై న్యూయార్క్‌లో ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్‌తోనూ జైశంకర్ భేటీ అయ్యారు.కాల్పుల విరమణకు దౌత్యాన్ని కొనసాగించాలన్నారు.

# ప్రజల కన్నీళ్లు తుడిచేది, కష్టాలు తీర్చేది జగనన్నే

## - గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్



**పామూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త** ఎంతో మహిమ గల గంగమ్మ సాక్షిగా చెప్తున్న 2024లో భారీ ఆధిక్యంతో తిరిగి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తారని, పేదల కష్టాలు, కన్నీళ్లను తుడిచేది ఆయనేనని, మీ జీవితాలకు భరోసా కల్పించేంది వైసీపీ ప్రభుత్వమేనని టీటీడీ పాలక మండలి సభ్యులు,క నిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మోపాడు రిజర్వాయర్ వద్ద గల గంగదేవాలయంలో జడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, సర్పంచ్ చప్పిడి వరలక్ష్మీ, యువ నాయకులు అజయ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైసీపీ శ్రేణులందరిని సన్మానించి అనంతరం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. పేదల కష్టాలను 2019 ఎన్నికల ముందు స్వయంగా తెలుసుకున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పదవి చేపట్టిన తక్షణమే రాష్ట్ర ప్రజల జీవితాలకు భరోసా కల్పించారని అన్నారు. ప్రజాసేవే పరమావధిగా ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి సాధించిననాడే రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తుందన్న నమ్మకంతో అనేక పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. తెలుగుదేశం నాయకులు పచ్చచొక్కాల కార్యకర్తలకే లబ్ది చేకూరే విధంగా జన్మభూమి కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నేడు సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హులందరికి అభివృద్ధి ఫలాలను అందజేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రోజులు తరబడి కార్యాలయాల చుట్టు కాళ్ల అరిగేలా తిరిగినా దళారులు, రాజకీయ నాయకుల ప్రమేయం లేనిదే ఒక్క పని కూడా జరిగేది కాదని, ఆ విషయం అందరికి తెలుసునని అన్నారు. నేడు ఆరోగ్య శ్రీని ఏపీతో పాటు తెలంగాణ, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల్లో సైతం ప్రవేశపెట్టి కార్పొరేట్ వైద్యాన్ని పేదలకు ఉచితంగా అందించారని అన్నారు. పెద్దదిక్కును కోల్పోయిన వారికి అన్ని తానై ఉన్నానంటూ జగన్‌మోహన్‌రెడ్డి వారు కుటుంబం అవసరాలను తీరుస్తున్న ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని అన్నారు. ప్రజలు క్షేత్రస్థాయిలో అనుభవిస్తున్న బాధలను తెలుసుకునేందుకు గృహసారధులు, కన్వీనర్లను ఏర్పాటు చేసి వారి ద్వారా పార్టీలకు అతీతంగా నేరుగా ప్రభుత్వ పథకాలను ఇంటిముంగిటకే చేరుస్తుండటం ప్రజలు గమనించాలని అన్నారు. చెప్పింది చేశాడు కాబట్టే తిరిగి గడపగడపకు రాగలుగుతున్నామని, మీరు చూపిస్తున్న ఆదరణ అభిమానాన్ని మరువలేమని అన్నారు. ఎంపీపీ గంగసాని హుస్సేన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి, సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, మాజీ వైస్‌ఎంపీపీ పువ్వాడి రాంబాబు, మండల గృహసారథులు, సచివాలయ కన్వీనర్ షేక్ ఖాదర్‌భాషా, మండల బూత్ కమిటీ అధ్యక్షులు గట్ల విజయభాస్కర్‌రెడ్డి, మన్నేపల్లి విజయ్‌శేఖర్, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు నీలం వెంకటేశ్వర్లు, మూలా కోటిరెడ్డి, వగ్గంపల్లి సర్పంచ్ దేవనబోయిన సుబ్బయ్య తదితరులు మాట్లాడుతూ టీడీపీ నాయకులను మీరు ఏమి చేశారు మా వద్దకు వస్తున్నారంటూ నిలదీయాలన్నారు.

# నిర్వాసితుల కాలనీలను సందర్శించిన కలెక్టర్

## ముఖ్యమంత్రి సభాస్థలి పరిశీలన

**విజయనగరం/భోగాపురం, ఏప్రిల్21 ప్రభాతవార్త:** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్వాసితుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆర్ అండ్ ఆర్ కాలనీలను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి.ఎస్ శుక్రవారం సందర్శించారు. నిర్వాసితులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. తక్షణమే వాటిని పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కలెక్టర్ నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ ముందుగా పోలిపల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీని సందర్శించారు. కాలనీలో పర్యటించి, నిర్వాసితులు, స్థానిక గ్రామ పెద్దలతో మాట్లాడారు. పోలిపల్లి నిర్వాసిత కాలనీని పంచాయితీగా ఏర్పాటు చేయాలని, యువతకు ఉపాధి కల్పించాలని, పోలిపల్లి జంక్షన్‌ను అభివృద్ధి చేసి ఆర్చ్‌ను ఏర్పాటు చేయాలని, అప్రోచ్ రోడ్డుకు కాలనీ రోడ్లను అనుసంధానించాలని గ్రామ పెద్దలు కోరారు. పంచాయితీగా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. యువతకు ఉద్యోగాలతోపాటు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు. అనంతరం గూడెపు వలస నిర్వాసిత కాలనీలో పర్యటించారు. నిర్మాణంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రం, పాఠశాల భవనాలను పరిశీలించారు. ఈ భవనాలను త్వరగా పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

**ముఖ్యమంత్రి సభాస్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ :** మే 3న భోగాపురం విమానాశ్రయానికి శంకుస్థాపన చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రానున్న నేపథ్యంలో, బహిరంగ సభను నిర్వహించే ప్రాంతాన్ని కలెక్టర్ నాగలక్ష్మి, జెసి మయూర్ అశోక్ పరిశీలించారు. సభా వేదిక, హెలీపేడ్, పార్కింగ్, అప్రోచ్ రోడ్లు, ట్రాఫిక్ క్రమబద్దీకరణ తదితర అంశాలపై వివిధ శాఖల అధికారులతో చర్చించారు. బహిరంగ సభకు వచ్చే ప్రజలకు, విఐపిలకు, అతిధులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయా లని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా పంచాయితీ అధికారి శ్రీధర్ రాజా, ట్రాన్స్‌కో ఎస్ఈ నాగేశ్వరరావు, పిఆర్ ఎస్ఈ గుప్త, ఆర్ అండ్‌బి ఎస్ఈ జయశ్రీ, ఇఇ రమణ, తహశీల్దార్ కోరాడ శ్రీనివాసరావు, ఎంపిడిఓ బంగారయ్య, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఇళ్లకు, బడికి వెళ్లి తనిఖీలు నిర్వహించిన విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి - పలువురు సస్పెన్షన్

**వీరఘట్టం (పార్వతీపురం మన్యం జిల్లా), ఏప్రిల్ 21 ప్రభాతవార్త** పార్వతీపురం మన్యం జిల్లాలో రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ శుక్రవారం సీతంపేట, భామిని మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. సీతంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలను పరిశీలించిన ముఖ్య కార్యదర్శి 8వ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థుల నోట్ పుస్తకాలను తనిఖీ చేశారు. లెక్కలు సిలబస్ పూర్తి చేయడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ల్యాబ్‌లు ఉపయోగిస్తున్నారా? అని అడిగారు. ఉపాధ్యాయులు బాగా బోధిస్తున్నారా? అని



అడిగారు. పాఠశాలలో నాడు నేడు పనులు పూర్తి కాకపోవడంపై ఇంజనీరింగ్ అధికారులను ప్రశ్నించారు. మర్రిపాడు ఎంపీపీ పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో సగం మంది విద్యార్థులు బెంచీల మీద, సగం మంది విద్యార్థులు నేల మీద కూర్చోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల పుస్తకాలను పరిశీలించారు. వర్క్‌బుక్ రాయకపోవడం, సిలబస్ పూర్తి చేయకపోవడం వంటి అంశాలను గమనించారు. విద్యాబోధనలో లోపాలు ఉండరాదని ఆయన స్పష్టం చేశారు. విద్యాబోధన సక్రమంగా ఉండాలని ఆయన అన్నారు. జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా పంపిణీ చేయాల్సిన చెక్కీల గడువు తేదీ ముగియడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షల్లో జీతాలు తీసుకుంటూ పర్యవేక్షణ ఎందుకు చేయట్లేదని ఎంఈఓను ప్రశ్నించారు. ఇంత వరకు ఎన్ని పాఠశాలలు తనిఖీ చేశారు? డీఈఓకి ఎన్ని నివేదికలు సమర్పించారో చూపించాలని అడిగారు. పాఠశాలలో త్రాగునీరు ప్లాంట్ పని చేయకపోవడంపై సచివాలయం వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లను ప్రశ్నించారు. త్రాగునీరు ప్లాంట్ పని చేయకపోతే కంపెనీ యాజమాన్యానికి ఎందుకు ఫిర్యాదు చేయలేదని ప్రశ్నించారు. మరల 15 రోజుల్లో జిల్లాకు వస్తానని, అప్పటికి అన్ని సమస్యలు పరిష్కారం కావాలని అందుకు సంబంధించిన చర్యలు తీసుకోవాలని ఆర్‌జెడి జ్యోతికుమారికి ఆదేశించారు. భామిని జూనియర్ కళాశాలలో నాడునేడు పనులను పరిశీలించారు. అన్ని తరగతి గదులను పరిశీలించారు. తరగతి గదుల్లో పనులు ఎందుకు ప్రారంభం చేయలేదని ఇంజనీరింగ్ అధికారులను ప్రశ్నించారు. కళాశాల ప్రహారీగోడ కాకుండా తరగతి గదుల్లో పనులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జూన్ 1వ తేదీ నాటికి కళాశాలలో అన్ని పనులు పూర్తి కావాలని ఇంటర్మీడియెట్ ఆర్జేడీ శారదాకు ఆదేశించారు. భామిని జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల ఇళ్లకు వెళ్లి విద్యార్థుల పుస్తకాలను పరిశీలించారు. విద్యార్థులు వర్క్‌బుక్‌లు పూర్తిస్థాయిలో రాయించకపోవడంపై ఉపాధ్యాయులను ప్రశ్నించారు. భామిని కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థుల తరగతి గదులను పరిశీలించి వారితో మాట్లాడారు. వీరఘట్టం మండలంలోని రేగులపాడు కేజీబీవీ పాఠశాలను గురువారం రాత్రి సందర్శించిన సమయంలో అక్కడ విద్యా సంవత్సరం ఆఖరి వరకు పుస్తకాలు ఇవ్వకపోవడంపై డీఈఓ ఎస్.డి.వి.రమణ, కెజీబీవీ ప్రిన్సిపాల్ రోహిణి, వీరఘట్టం ఎంఈఓ పి.కృష్ణమూర్తి, అసిస్టెంట్ జిసిడిఓ రోజా రమణిలను సస్పెన్షన్ చేస్తున్నట్లు తెలిపారు. సీతంపేట మండల ఎంఈఓ ఆనందరావు, మర్రిపాడు ఎంపీపీ పాఠశాల హెచ్ఎం రామినాయుడు, భామిని జెడ్పీ ఉన్నత పాఠశాలలో గతంలో పని చేసిన ఉపాధ్యాయుడు రాంబాబులను సస్పెన్షన్ చేస్తున్నట్లు తెలిపారు.

మర్రిపాడు పాఠశాలలో సగం మంది విద్యార్థులు బెంచీలమీద, సగం మందివిద్యార్థులు నేల మీద కూర్చోవడం, అదే విధంగా విద్యాబోధన సక్రమంగా లేకపోవడం, వర్క్ బుక్స్ విద్యార్థుల చేత రాయించకపోవడం, పాఠశాలలో త్రాగునీటి ప్లాంట్ పని చేయకపోవడం, గడువు తేదీ ముగిసినా చెక్కీలు పాఠశాలలో ఉండడం వంటి కారణాలతో మండల ఎంఈఓ, హెచ్ఎంలను సస్పెన్షన్ చేస్తున్నట్లు తెలిపారు. భామిని జెడ్పీ ఉన్నత పాఠశాలలో గతంలో పని చేసిన ఉపాధ్యాయుడు సిలబస్ పూర్తి చేయకపోవడం, విద్యార్థులతో వర్క్‌బుక్ రాయించకపోవడం వంటి కారణాలతో ఆయనను సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, ఐటీడీఏ పీఓ కల్పనకుమారి, సబ్ కలెక్టర్ నూరుల్‌కమర్, ఇంటర్మీడియెట్ ఆర్జేడీ శారద, డీవిఈఓ మంజులవీణ, శ్రీకాకుళం డీఈఓ తిరుమలచైతన్య, గిరిజనసంక్షేమ శాఖ ఈఈ మురళి, డీడీ నగేష్, ఓఎస్‌డి ఎడ్యుకేషన్ యుగంధర్, పార్వతీపురం మన్యం డీడీ సూర్యనారాయణ, పి.ఆర్ డీఈ కిషోర్, ఎటీడబ్ల్యుఓలు, ఎంఆర్‌సి బృందం తదితరులు పాల్గొన్నారు.

# జగన్ ప్రభుత్వానికి ఇక కొద్ది రోజులే

## మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు



శుక్రవారం లోకేష్ పాదయాత్ర 2వేల కిలోమీటర్లు చేరిన సందర్భంగా విశాఖలో కేక్‌కట్ చేస్తున్న గంటా, తదితరులు

**విశాఖపట్నం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** జగన్‌ప్రభుత్వానికి రోజులు మాత్రమే ఉన్నాయి అని మాజీ మంత్రి, ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ యువనాయకుడు ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 2వేల కిలోమీటర్లు పూర్తయిన సం దర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి హర్షాతిరేకాలు తెలియజేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ నాలుగువేల కిలోమీటర్లు పాదయాత్ర చేయాలను కోవడం మహోన్నత లక్ష్యమని పేర్కొన్నారు. మండుటెండలు వడగాల్పులు లెక్క చేయకుండా ప్రజల కోసం లోకేష్ పాదయాత్ర చేయడం ఆనందదాయకం అని అన్నారు. పాదయాత్రను ఆపటానికి ప్రభుత్వం ఎన్నో అడ్డంకులు సృష్టించిందని అన్నారు. ప్రజలు పాదయాత్రకి బ్రహ్మరథం పడుతుండటంతో ప్రభుత్వం వెనక్కి తగ్గిందని అన్నారు. పాదయాత్రతో లోకేష్ పరిపూర్ణ నాయకుడుగా ప్రజల్లో తిరుగుతున్నారని అన్నారు. మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభుత్వానికి సౌండ్ లేకుండా రౌండ్ వేశారని అన్నారు. జగన్ ఇంటికి వెళ్లిపోవడానికి 350 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయని చెప్పారు. ఏ ముఖ్యమంత్రి అయిన ఢిల్లీ వెళ్లి వస్తే తప్పనిసరిగా విలేకరుల సమావేశం పెట్టి ఆ వివరాలు వెల్లడించేవారు కానీ జగన్మోహన్‌రెడ్డి ఇప్పటి వరకు చాలాసార్లు ఢిల్లీ వెళ్లి వచ్చారు గాని ఇంతవరకు ఎటువంటి ప్రశ్నలు పెట్టకపోవడం గమనించవలసిన విషయమని పేర్కొన్నారు.

సీత కొండకు ఎస్సార్ వ్యూపాయింట్‌గా పేరు మార్చడం దురదృష్టకరం ఈ ప్రాంత మనోభావాలు దెబ్బతీసేలా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. పేరు మార్పు వెనక్కి తీసుకోవాలి పేరు పెట్టాలనుకుంటే జాతీయ స్థాయి ప్రముఖుల పేర్లు పెట్టాలి కాని ఈ విధంగా దిగజారిపోకుడదు అని అన్నారు. లోకేష్ పాదయాత్ర జగన్ పాదయాత్ర లాంటిది కాదు అని ఎద్దేవా చేశారు. కోర్టుకు వెళ్ళినప్పుడు పాదయాత్రకు విరామం ఇచ్చేవారు లోకేష్ పాదయాత్ర మాత్రం ఎటువంటి విరామం లేకుండా పాదయాత్ర చేస్తున్నారని అన్నారు. జిల్లా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ బీజేపీతో పొత్తునకు టీడీపీ వెంపర్లాడుతుందని జివిఎల్ అనడం సరికాదు అని చెప్పారు. అసలు మీ ఓట్ శాతం ఎంతో తెలుసుకుని మాట్లాడండి ముందు స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు కృషి చెయ్యండి అని హితవు పలికారు. స్టేట్ గవర్నమెంట్ వాటాని ఒక్కరోజులా అమ్మేశారు. గంగవరం పోర్టు అలానే అమ్మేశారు. అవగాహన లేకుండా వ్యాఖ్యలు చేయొద్దు అని ఘాటుగా చెప్పారు. మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ సెప్టెంబర్‌లో విశాఖ కాపురం పెడతా అని జగన్ అనడం విడ్డూరంగా ఉంది ఎన్ని కాపురాలైనా పెట్టుకో ఎక్కడైనా పెట్టుకో మాకు అభ్యంతరం లేదు అని వ్యంగ్యంగా అన్నారు. సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి నజీర్ ఉత్తర నియోజకవర్గం ఇంచార్జ్ చిక్కాల విజయబాబు తదితరులు పాల్గొన్నారు.

# రబి ధాన్యం కొనుగోలుకు సర్వత్రా చర్యలు

## ఉమ్మడి జిల్లాలో 9.69 మెట్రిక్ టన్నుల ధాన్యం లక్ష్యం

**నరసాపురం - ప్రభాతవార్త :** ఉమ్మడి పశ్చిమజిల్లాలో రబికోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఫిబ్రవరి మార్చి నెలల్లో వాతావరణం కలసిరాకపోయినా కోతలు పట్టే సమయానికి ఎండలు దండిగా పట్టి నేల ఆరడంతో రబీ కోతలు కూడా వేగం పుంజుకున్నాయి. దీంతో అధికారులు కూడా చర్యలు ముమ్మరంచేసారు. పశ్చిమ, ఏలూరు జిల్లాల్లో 11 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించేందుకు లక్ష్యంగా నిర్ణయించారు. పశ్చిమగోదావరిలో 6.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించేందుకు 270 పిపిసి సెంటర్లు తెరవాలని తలపెట్టారు. ఇప్పటికే 144 సెంటర్లను ప్రారంభించారు. అలాగే బాయిల్డ్‌రైస్ కొనుగోలుకు కూడా అనుమతించారు. ధాన్యం కొనుగోలులో ఎలాంటి జాప్యంలేకుండా ఉండాలని పశ్చిమజాయింట్ కలెక్టర్ రామసుందర్‌రెడ్డి ఆదేశాలు జారీచేసారు. అలాగే ఏలూరు జిల్లాలో రబీ సీజన్‌లో 3.29 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని భావించారు. ఈ మేరకు 72 ఏజెన్సీలను గుర్తించారు. 136 ధాన్యం కొనుగోలు కేంద్రాలను తెరుస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ వి. లావణ్యవేణి తెలిపారు. రెండు జిల్లాల కలక్టర్లు రబీ ధాన్యం విషయంలో అవసరమైన సమీక్షా సమావేశాలను నిర్వహించారు. ఏలూరు కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, పశ్చిమ కలెక్టర్ ప్రశాంతి ఇప్పటికే రెవెన్యూ సివిల్ సప్లయిస్ అధికారులతో మాటాన్లడారు. ఆర్ ఓ బిల ద్వారా తీసుకోవల్సిన చర్యలపై మాట్లాడారు. పౌరసరఫరాల శాఖామంత్రి కారుమూరి నాగేశ్వరరావు రైస్ మిల్లర్స్‌తో సమావేశమయ్యారు. రైతులకిచ్చినట్లుగానే 21 రోజుల్లో మిల్లర్లకు కూడా నగదును జమచేసేలా చర్యలు చేపడతామన్నారు. అటు రైతులకు ఇటు మిల్లర్లకు కూడా ఇబ్బందులు లేకుండా గన్నీబ్యాగ్ సరఫరాలకు అంతరాయం లేకుండా చూడాలన్నారు. ధాన్యం సేకరణకు సంబందించి వ్యవసాయ శాఖ సలహా మండలి అధ్యక్షులు వి. వెంకటేశ్వరరావు, ఉంగుటూరి ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు మాట్లాడుతూ రవాణా చేయడంలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఇప్పటికే పలుచోట్ల ధాన్యం సేకరణ ప్రారంభమైంది. కైకలూరులో ఖరీఫ్‌పంటకు సంబందించిన ధాన్యం మిగిలివున్నందున ఆ ధాన్యం కొనుగోలుకు కూడా ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. సివిల్ సప్లయిస్ నుండి మంజుభార్గవి, దాసి రాజు, వ్యసాయశాఖ జెడి రామకృష్ణ తదితర అధికారులు ధాన్యం మద్దత్తు ధర గోనె సంచులు రవాణా వ్యవస్థపై రైతుల అనుమానాలను నివృత్తిచేసారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ జాతీయ కార్యదర్శి డా॥కె.నారాయణ

# దేశ సంపదను దొంగలకు పంచి పెడుతున్న మోడీ!

## -కేసుల భయంతోనే జగన్ ఢిల్లీ యాత్ర

## -సిపిఐ జాతీయ కార్యదర్శి డా॥కె.నారాయణ

**తిరుపతి ప్రెస్‌క్లబ్,ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** ఆలీబాబా అరడజను దొంగలు అన్న చందంగా దేశంలోని సంపదను కొల్లగొట్టి 30 మంది బడా కార్పొరేట్ దొంగలకు మోడీ బాబా పంచి పెడుతున్నారని సిపిఐ జాతీయ కార్యదర్శి డా॥కె.నారాయణ మండిపడ్డారు.శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ 30 మంది దొంగల్లో ఇప్పటికే 29 మంది విదేశాలకు పారిపోయారని,ఒక్క అదానీ మాత్రమే ఇండియాలో ఉంటే అతనికి ప్రభుత్వ ఆస్తులు మొత్తం కట్టబెడుతున్నారని దుయ్యబట్టారు.రాహుల్‌పై అనర్హత వేటు వేయడం కేవలం కక్ష పూరిత చర్య అని,గాడ్సే నోటి నుండి ఊడిపడిన వ్యక్తి మోడీ అని ఆయన మండిపడ్డారు.విశాఖ స్టీల్ ప్లాంట్‌ను అదానీకి అప్పగిస్తే దానిని డంపింగ్ యార్డుగా మార్చేస్తారని ఆరోపించారు.విశాఖ స్టీల్ ప్లాంట్‌ను బిఆర్ఎస్ టేకోవర్ చేస్తామని చెప్పినా జగన్ స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు.రాష్ట్రానికి రావాల్సిన నిధులను అడగకుండా కేంద్రం వద్ద దేహీ అంటూ మోకరిల్లడం..ఆయన కేసులకు భయపడి మాత్రమే అని ఛీత్కరించారు.రాష్ట్రం మొత్తం అవినీతిలో కూరుకు పోయిందని,దేశంలో ఇంతకంటే దిగజారుడు ముఖ్యంత్రి ఇంకొక్కరు లేరని ధ్వజమెత్తారు.చంద్రబాబు ప్రారంభించిన పథకాలను ఆపివేయడం శోచనీయమన్నారు.ఆర్థిక నేరగాళ్లకు ప్రతినిధిగా సజ్జల రామకృష్ణారెడ్డి వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో సిపిఐ నేతలు మురళి,చిన్నం పెంచలయ్య,కుమార్‌రెడ్డి,విశ్వనాథ్ పాల్గొన్నారు.

# రైల్వే కార్మిక నాయకుడికి జిఎం ఘన సన్మానం

**గుంతకల్లు రైల్వే, ఏప్రిల్ 21 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్, మజ్దూర్ యూనియన్ గుంతకల్లు డివిజనల్ సహాయ కార్యదర్శి యస్.మస్తాన్ వలీని ఘనంగా సత్కరించారు. గత రెండు రోజులుగా సికింద్రాబాద్‌లో రైల్వే యాజమాన్యం, మజ్దూర్ యూనియన్‌ల మధ్య జరుగుతున్న 142వ శాశ్వత సంప్రదింపులు సమావేశ: (జిఎం పిఎన్ఎం) జరుగుతుంది. కార్మికుల బిడ్డ చేకూర్చే అనేక సమస్యల్ని ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించి కార్మికులకు ప్రయోజనం చేకూర్చే అనేక నిర్ణయాలపై ఈ సందర్భంగా తుది నిర్ణయం తీసుకున్నారు. అనంతరం గత నాలుగు దశాబ్దాలుగా రైల్వే కార్మిక సమస్యలపై తనదైన శైలిలో, సమయ స్ఫూర్తితో వ్యవహరించి కార్మిక సమస్యల పరిష్కారం కోసం అవిశ్రాంతంగా కృషిచేస్తున్న గుంతకల్లు డివిజనల్ సహాయ కార్యదర్శి యస్.మస్తాన్ వలిని జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్, అదనపు జనరల్ మేనేజర్ ఆర్.ధనుంజయులు ప్రిన్సిపల్ సిపిఓ రాజీవ్ కిశోర్, సిపిఓ పి.కిశోర్‌బాబు తదితరులు ఘనంగా సన్మానించారు. సమావేశంలో అఃల భారత రైల్వే కార్మిక సమాఖ్య జాతీయ కోశాధికారి




శంకర్రావు, మజ్దూర్ యూనియన్ జోనల్ అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ శంకర్‌రావు, సహాయ కార్యదర్శి ఉదయ్‌భాస్కర్, సెంట్రల్ వర్కింగ్ కమిటీ సభ్యులు, జోన్ పరిధిలోని అన్ని డివిజన్లకు చెందిన అధ్యక్ష, కార్యదర్శిలు, కోశాధికారులు తదితరులు మాట్లాడుతూ.. రైల్వే కార్మికుల సమస్యల పరిష్కారంపై మస్తాన్ వలి రాజీలేనిపోరాటం చేసేవారన్నారు. ఆయన వచ్చే నెలలో ఉద్యోగ విరమణ గావించనున్న నేపథ్యంలో రైల్వే యాజమాన్యం ఆయన సేవలను గుర్తింపుగా విశిష్ట పౌర సన్మానాన్ని నిర్వహించి ఘనంగా సత్కరించి, ఆయన సేవలను కొనియాడింది.

# ఓంకారం విద్యుత్ బోర్డు మరమ్మతులు

## - 5 రోజుల పాటు బోర్డు విద్యుత్ నిలుపుదల

## - 23న అక్షయ తృతీయ శ్రీ మహాలక్ష్మి యాగం

**ఇంద్రకీలాద్రి, ఏప్రియల్ 21, ప్రభాతువార్త' :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో ఘాట్‌రోడ్డులోని ఓంకారం విద్యుత్ బోర్డునకు శుక్రవారం నుండి 5 రోజుల వరకు మరమత్తుల నిమిత్తం నిలుపుదల చేయడమైనదని ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు తెలియచేయడమైనది. - 23న అక్షయ తృతీయ శ్రీ మహాలక్ష్మి యాగం : ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో ఆదివారం శోభకృతు నామ సంవత్సరం అక్షయ తృతీయ సందర్భంగా చిన్న రాజగోపురం వద్ద శ్రీ వినాయకస్వామి ఆలయం ఎదుట ఆర్జిత సేవగా శ్రీ మహాలక్ష్మి యాగం ఉదయం 9 గంటల నుండి నిర్వహించుటకు నిర్ణయించడమైనది. ఈ యాగమునకు దంపతులకు రూ.1,000/-లు టికెట్ ధర నిర్ణయించడమైనది. ఈ ఆర్జిత సేవలో పాల్గొన్న ఉభయదాతలకు ప్రసాదముగా శేషవస్త్రము-1, రవిక-1, పెద్ద లడ్డు-1, చక్ర పొంగలి-250 గ్రా, పులిహోరం-250 గ్రా అందజేయబడుతుందన్నారు. - శంకర జయంతిన నగరోత్సవం : శంకర జయంతి (మంగళవారం)న సాయంత్రం 5 గంటలకు లోక కల్యాణార్థం, హిందూ ధర్మ ప్రచార నిమిత్తం నగరోత్సవం నిర్వహించుటకు నిర్ణయమైనది. ఈ నగరోత్సవం మల్లిఖార్జున మహామండపము నుండి బయలుదేరి కనకదుర్గానగర్, రథం సెంటర్, బ్రాహ్మణవీధి, కోమలవిలాస్ సెంటర్, సామారంగం చౌక్, రథంసెంటర్ మీదుగా తిరిగి మహా మండపమునకు చేరుకుంటుందని, ఈ నగరోత్సవంలో విరివిగా పాల్గొనవలసినదిగా భక్తులు ఆహ్వానిస్తూ, ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు. - నిత్యన్నదాన పథక విరాళం : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో నిత్యము నిర్వహించే నిరతాన్నదాన పథకమునకు విజయవాడ ఏపిసిపిడిసిఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ డి.సుబ్బారావు రూ.50,000/-లు విరాళమును ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబకు అందచేశారు. వారికి అమ్మవారి దర్శనానంతరం వేద పండితులు వేదాశీర్వచనం చేసి ప్రసాదము, శేష వస్త్రం అందచేశారు.



ఆలయ అధికారులకు విరాళమందిస్తున్న దాతలు

# నారా లోకేష్ పాదయాత్రలో ఉద్రిక్తత

## - ఇరువర్గాలకు నచ్చజెప్పి పంపించిన డియస్పీ వినోద్‌కుమార్

**ఆదోనిటౌన్, ఏప్రిల్21, ప్రభాతవార్త ;** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర శుక్రవారం ఆదోని నియోజకవర్గంలో ఆ పార్టీ ఇన్‌చార్జి మీనాక్షినాయుడు ఆధ్వర్యంలో రెండోరోజు జరిగింది. ఆదోని ఆర్ట్స్ అర్‌సైన్స్ కళాశాల మీదుగా పట్టణంలోని భీమాస్ సర్కిల్‌లోకి లోకేష్ యువగళం పాదయాత్ర రాగానే గో బ్యాక్ నారా లోకేష్ అంటూ వైఎస్సార్సీపీ కార్యకర్తలు, నాయకులు నినాదాలు చేశారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అంతకముందు వైఎస్సార్సీపీ నాయకులు దేవా, సురేష్, కిషోర్, దుర్గప్ప, లక్ష్మినారాయణ, తాయన్న, కౌన్సిలర్ అశోక్, వసీం ఆధ్వర్యంలో ఫ్లకార్డులు ప్రదర్శిస్తూ మూడు రాజధానులకు మద్దతుగా నినాదాలు చేస్తూ రైల్వేస్టేషన్ రోడ్డులోని కోట్ల విగ్రహం వద్ద నిరసన చేశారు. అక్కడికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి పోటాపోటీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి వ్యతిరేకంగా ఐ టీడీపీ కన్వీనర్ సజ్జత్‌హుసేన్, ఇతరులు భారీ ఎత్తున నినాదాలు చేశారు. ఈ నేపథ్యంలోనే తోపులాట జరిగింది. అప్రమత్తమైన పోలీసులు ఇరువురిని చెదరగొట్టేందుకు అతి కష్టం మీద యత్నించారు. ఏమాత్రం ఆదమరిచినా పరిస్థితి చేయిదాటి తీవ్ర ఘర్షణకు అవకాశం ఉండేది. టీడీపీ వైసీపీ వర్గాల మధ్య తీవ్ర పదజాలం మాట్లాడుతూ ఒకరినొకరు దూషించుకున్నారు. డీయస్పీ వినోద్‌కుమార్, సీఐలు శ్రీరామ్, శ్రీనివాసనాయక్, ఈశ్వరయ్య, ఎస్ఐలు విజయలక్ష్మి వారిని చెదరగొట్టారు. వైసీపీ వర్గీయులను రాజశ్రీ హోటల్ వద్ద ఉంచారు. ఈ సందర్భంలోనే లోకేష్ పాదయాత్ర కోట్ల కూడలి మీదుగా మున్సిపల్ రోడ్డులో సాగుతుండగా వైసీపీ నాయకుడు పెద్దరెడ్డి శ్రీనివాసరెడ్డి లోకేష్ గో బ్యాక్ అంటూ నినాదాలు చేయడంతో అందరూ ఉలిక్కిపడ్డారు. ఒక్కసారిగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు కేకలు వేయడంతో భయానక వాతావరణం నెలకొంది. గుర్తు తెలియని వ్యక్తులు పెద్దరెడ్డిశ్రీనివాస్‌రెడ్డిపై భౌతిక దాడికి దిగారు. శ్రీనివాస్‌రెడ్డి తప్పించుకునే ప్రయత్నంలో ఓ దుకాణంలోకి దాక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి చెదరగొట్టి పరిస్థితిని చక్క దిద్దారు. వేలాది మంది కార్యకర్తలు, నాయకులు హాజరవుతున్న సందర్భంగా అధికార పార్టీ నాయకులు ఇలా నిరసన చేపట్టడం ఏమిటని పలువురు నిందించారు. నినాదాలు చేసుకుంటూ నారా లోకేష్ పాదయాత్ర ముందుకు సాగింది.



# ఇసుక, మట్టి అక్రమ రవాణా దందాల్లో ఎవరి వాటాలు ఎంతో చెప్పగలరా?

## - రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బొల్లా రామకృష్ణ



**జగ్గయ్యపేట, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి, అక్రమాలకు అంతులేకుండా పోయిందని, వాటాలు పొందుతూ అధికార దుర్వినియోగంచేస్తున్న వారికి ప్రభుత్వ యంత్రాంగం కూడా తోడైందని రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బొల్లా రామకృష్ణ ధ్వజమెత్తారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో గ్రావెల్ తవ్వకాల మర్మం ఏమిటో, అక్రమ మైనింగ్‌పై అధికార యంత్రాంగం స్పందన ఏమిటో, కొండలు లోయలుగా మారుతుంటే ఎందుకు చోద్యం చూస్తున్నారంటూ ఆరోపణల శరపరంపర చేశారు. అక్రమ మైనింగ్ జరుగుతున్నట్లు గుర్తించిన మైనింగ్ అధికారులు ఈ కుంభకోణానికి సూత్రదారులు, పాత్రదారులు ఎవరో, వారిపై ఏవిధమైన చర్యలు తీసుకుంటారో చెప్పగలరా అంటూ సవాల్‌చేశారు. ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్న బినామీలకు అధికారులు వంతపాడుతున్నారని, ఉన్నతాధికారులు సైతం ఎందుకు స్పందించటం లేదని ఆయన ప్రశ్నించారు. అక్రమాలను వెలికితీస్తున్న విలేకరులు నేరంచేస్తున్నారా, నీచ రాజకీయాలతో జర్నలిస్టుల స్వేచ్ఛను హరించటం ప్రజాస్వామ్యంపై దాడిచెయ్యటమేని దుయ్యబట్టారు. కోట్లాది రూపాలయ ఇసుక అక్రమంగా నిత్యం రాష్ట్రం దాటి పోతుంటే, మట్టి-గ్రావెల్ దందాలు జరుగుతుంటే వాటి ముడుపులు అధికారులకు, అక్రమార్జనలు పాలకులకు పరిపాటిగా మారటం వాంఛనీయమా అంటూ నిగ్గదీశారు. ప్రజాక్షేత్రంలో ప్రజల కోసం రాష్ట్ర భవిష్యత్తుకోసం తెలుగుదేశం పార్టీ నిర్విరామంగా పోరాడుతుందన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతంలో అక్రమంగా గ్రావెల్ మైనింగ్ జరుగుతున్నట్లు నిర్ధారించిన అధికారులు చప్పుడు కాకుండా సర్దుకుంటున్నారు. మూడు రోజుల క్రితం నందిగామ మైనింగ్ అధికారిణి, రాయల్ టీ ఇన్‌స్పెక్టర్ శివపార్వతి, శాఖ సాంకేతిక సహాయకులు శ్రీనివాస ప్రసాద్ జగ్గయ్యపేటకు విచ్చేసి మైనింగ్ జరుగుతున్న ప్రాంతాన్ని పరిశీలించారు. ఆమె తనిఖీ చేసే సమయానికి మైనింగ్ జరిగేచోట ఒక ఎక్స్‌కవేటర్ గమనించారు. ఈయంత్రాన్ని రెవిన్యూశాఖలోని విఆర్‌ఓలకు అప్పగించారు. అక్రమ మైనింగ్ జరుగుతన్నట్లు గుర్తించిన అధికారిణి ఇంకా విచారణ జరుగుతుందని, గురు సర్వే నిర్వహిస్తామని, మైన్స్ ఏడి కూడా వస్తారని ఆమె తెలిపిన్పటకీ అనంతరం అధికారులెవ్వరూ ఈఛాయలకు రాలేదు.

# నేడు రంజాన్ - అల్లాహ్ వరాల జల్లులకు సుదినం - మసీదుల్లో లైలతుల్‌జాయిజా



అరబ్‌దేశాలలో ఈదుల్ పితర్ ఆచరిస్తున్న దృశ్యం

**(శ్రీకాళహస్తి-ప్రభాతవార్త)** నెల రోజుల పాటు కఠోర నియమనిష్టలతో ఉపవాసదీక్షలు పాటించిన వారికి నేడు రంజాన్ ఈదుల్ ఫితర్ ప్రార్థనల సందర్భంగా వారి భక్తి ప్రవర్తులకు భగవంతుడు వరాలిచ్చే సుదినం. ఏడాదిలో వచ్చే ఈ సుదినం కోసం ఎంతో నిరీక్షించిన వారికి వరాలిచ్చే సుదినం ప్రార్థనల కోసం ఈదాగాహ్‌లు ముస్తాబు చేస్తున్నారు. శుక్రవారం రాత్రి మసీదుల్లో ముస్లిం సోదరులు లైల్‌తుల్ జాయిజా ఆచరించారు. రాత్రంతా అల్లాహ్ ధ్యానంలో గడిపారు. శనివారం ఉదయం ఈదుల్ ఫితర్ ప్రార్థనలు జరుపుటకు సిద్ధమౌతున్నారు. కొత్త బట్టలు లేదా శుభ్రం చేసిన బట్టల్ని ధరించి కళ్ళకు సుర్‌మాను అలంకరించి, చక్కగా సుగంధ ద్రవ్యాల్ని పూసుకొని, ఒక దారి వెంట వెళుతూ మరో దారి వెంట ఇంటికి చేరటానికి ముస్లిం సోదరులు సిద్ధమౌతున్నారు. శ్రీకాళహస్తిలో ఈదుల గుంట, రాజీవ్ నగర్ అయ్యలనాడు చెరువుల్లో ఈద్‌గాహ్‌లు, ఈదుల్ పితర్ ప్రార్థనలు జరుపుకోనున్నారు. భారతదేశంలోని మూల మూలల్లో నేడు ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో రంజాన్ సందర్భంగా ఈదులు ఫితర్ నమాజ్‌ను అచరించనున్నారు. ఇందుకు ముస్లిం సోదరులు సమాయత్తమౌతున్నారు. రంజాన్ సందర్భంగా బక్రీద్ మాసంలో హజ్‌యాత్రకు వెళ్ళలేని వారు మక్కా, మదీనాకు ఉమ్రా' చేయటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో పలువురు ఇక్కడ నుంచి మక్కా, మదీనాకు పయనమయ్యారు. భారత దేశం నలుమూలల నుంచే కాక ప్రపంచదేశాల నుంచి విశేష సంఖ్యలో ఉమ్రా చేయటానికి ఇటీవల కాలంలో కదలి వస్తున్నారు. షాబాన్ మాసం ముగిసిన తరువాతో నెలవంక దర్శనంతో' రంజాన్ నెల రాత్రి వేళల్లో తరావీహ్ నమాజుల్లో దివ్యఖుర్‌ఆన్‌ను పఠించటం మొదలు పెడతారు. రంజాన్ మాసం పూర్తి అయిన తరువాత నెలవంకను చూసి తరావీహ్ నమాజుల్ని ఆపివేస్తారు. ఉదయం పండగను జరుపుకుంటారు.

# సిఎం జగన్ పన్నులతో ప్రజలపై విరుచుకుపడుతుంటే

## క్యాష్ ప్రసాద్‌రెడ్డి కుటుంబం కలిసి దోచుకుంటున్నారు!

## టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా లోకేష్ ధ్వజం



**ఆదోని,ఏప్రిల్ 21,ప్రభాతవార్త:** పైన జగన్‌రెడ్డి పన్నులతో ప్రజల నడ్డి విరగొడుతుంటే..కింద ఆదోనిలో క్యాష్ ప్రసాద్‌రెడ్డి కుటుంబం కలిసి ఆదోనిలో కబ్జాలు,దందాలు,సెటిల్‌మెంట్‌లతో,సబ్ రిజిస్టర్ కార్యాలయంలో వాటాలు,ఇసుక,కర్ణాటక మద్యంతో ఆదోనిని దోచుకుంటున్నారని యువగళం బహిరంగ సభలో నారా లోకేష్ ఘాటుగా విమర్శించారు. తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా లోకేష్ యువగళం పాదయాత్రలో భాగంగా 77వ రోజు తెదేపా మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు,మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్లు సూరం భాస్కర్‌రెడ్డి,మాన్వి దేవేంద్రప్ప,మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మల ఆద్వర్యంలో నెట్టెకల్ క్రాస్ నుండి ఆదోని పట్టణం మీదుగా ప్రజలు, విద్యార్థులు,ఎస్‌సి,ఎస్‌టి,బిసి,మైనార్టీ,ఓసిల సమస్యలను తెలుసుకుంటూ వారి నుండి అర్జీలను తీసుకుంటూ ఇస్వి గ్రామం వద్ద వెయ్యి కిలోమీటర్ల మైలురాయి శిలాఫలకాన్ని శంకుస్థాపన చేసి కడితోట క్రాస్ వద్ద బహిరంగ సభకు చేరుకుంది. ఈ బహిరంగ సభలో నారా లోకేష్ రాష్ట్రవ్యాప్తంగా పాలక పక్షంపై,ఆదోని శాసనసభ్యుడిపై ఘాటుగా వ్యాఖ్యానిస్తూ ఈ మద్య రాష్ట్ర ప్రభుత్వం స్టిక్కర్ కార్యక్రమం మొదలు పెట్టిందని మా నమ్మకం నువ్వే అంటూ ప్రజలు మాత్ర అడుగడుగునా మాకు నమ్మకం లేదు అంటూ చెబుతున్నారన్నారు. మీ ప్రభుత్వం స్టిక్కర్లు వేయాలసింది దేనికో తెలుసా..కరెంటు బిల్లులపై మీ స్టిక్కర్ వేయండి..చెత్త పన్నుపై స్టిక్కర్ పెట్టడం,పెట్రోలుపై మీ స్టిక్కర్ పెట్టడం,దఫాలుగా మద్యపాన నిషేదం అని చెప్పి మద్యం విషయంలో మహిళల తాళిబొట్లు తాకట్టు పెట్టి బూమ్ బూమ్,ప్రెసిడెంట్ మెడల్,ఆంధ్రగోల్డ్ అంటూ మద్యమంతా అతనే సృష్టించి పిచ్చి పిచ్చి మద్యంతో రాష్ట్ర ప్రజలను పిచ్చివారిని చేస్తున్నాడన్నారు. ఆదోనిలో నా యువగళం పాదయాత్రను అడ్డుకునేందుకు కొందరు వైసిపి మూకలు గోబ్యాక్ లోకేష్ అంటూ ప్రయత్నించారన్నారు. కర్నూలు జిల్లాకు ఎన్నో పరిశ్రమలు తెచ్చాము..మీరు సహకరిస్తే ఇది పాదయాత్ర,అడ్డుకుంటే దండయాత్ర..మేము ఎన్‌టి రామారావు వారసులం ఆయన శాంతియుతంగా ఉండొచ్చు..కానీ మేము అలా కాదు అడ్డొస్తే తాటతీస్తామన్నారు. ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డిపై ఘాటుగా విమర్శిస్తూ తనయుడు మనోజ్‌రెడ్డి భూకబ్జాలు, సెటిల్‌మెంట్లు చేస్తున్నాడని స.నం 352లో రూ.50కోట్ల విలువైన 5ఎకరాల భూమి పదేళ్ల క్రితమే శ్రీ లక్ష్మీ వెంచర్లు వేశారని 72మంది ప్లాట్లను కొన్నారు ఆ భూమిని ఇప్పుడు క్యాష్ ప్రసాద్ కొని ప్లాట్లు వేసి దందాలో అమ్ముతున్నారన్నారు. ఇంత తనయుడు మనోజ్‌రెడ్డి విషయానికి వస్తే ఎక్కడ ఎర్రమట్టి దొరికితే స్వాహా,మండిగిరి,కొండాపురం కొండ ఎర్రమట్టి తవ్వేసి అమ్ముతున్నాడన్నారు. కర్ణాటక మద్యం తెచ్చి ఆదోనిలో లోడు దింపుతాడు, కాంట్రాక్టు మరియు ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని అమాయకుల దగ్గర కోట్ల రూపాయలు వసూలు చేశాడన్నారు. ఇక ధణాపురం ఒడ్డున 172ఎకరాలు,అరెకల్ మెడికల్ కాలేజ్ దగ్గర 42ఎకరాలు రైతులతో ఎకరా రూ.6లక్షలకి పొలం తీసుకున్నారన్నారు.

# నేటి నుంచి ఎస్ఆర్ఎం సాంస్కృతిక కళా ఉత్సవం

### - 2రోజుల పాటు నృత్య, సంగీత కార్యక్రమాలు

### - 23న ప్రఖ్యాత ప్లేబ్యాక్ సింగర్ ఆర్మాన్ మాలిక్ రాక

**మంగళగిరి (గుంటూరుజిల్లా), ఏప్రిల్ 21,** ప్రభాతవార్త : ఏపి ఎస్ఆర్ఎం యూనవర్సిటీలో జాతీయ స్థాయి సాంస్కృతిక కళా ఉత్సవం-2023 నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈనెల 22,23తేదీల్లో విద్యారు ్థలు హోరెత్తించే సంగీత,నృత్య,కళాప్రదర్శన కార్య క్రమాలను నిర్వహించనున్నారు. ఈ కల్చరల్ ఫెస్ట్‌ను ఈ ఏడాది ఇన్ఫినిటస్ పేరిట ఘనంగా నిర్వహించేందుకు స్టూడెంట్ కౌన్సిల్ ఏర్పాట్లు చేసింది. శనివారం ఉదయం 9.30గంటలకు వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్ కె.ఆరోరా ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ ఉత ్సవాల్లో భాగంగా విద్యార్థులకు సింగింగ్,డ్యాన్స్, ఫోటోగ్రఫీ, పెయింటింగ్,స్టోరీ,రైటింగ్,క్విజ్ పోటీలను నిర్వహించనున్నారు. ఇందుకోసం స్టూడెంట్ ్స ఆఫైర్స్ కమిటీ ప్రత్యేకంగా ఆర్గనైజింగ్ కమిటీని ఏర్పాటుచేసింది. అంతేకాకుండా సందేశాత్మక షార్ట్‌ఫిల్మ్‌లను ఎంపిక చేసి విద్యార్థులను ప్రోత్సహించనున్నారు. 23న ఉదయం మిస్టర్ అండ్ మిస్ యూనివర్సిటీ పోటీలను కూడా నిర్వహించనున్నారు. మొత్తం 2000 మందికి పైగా విద్యారు ్థలు ఈ వేడుకల్లో పాలొ ్గనేందుకు తమ పేర్లను రిజిస్టర్ చేసుకున్నారు. 23వ తేది సాయంత్రం ప్రఖ్యాత ప్లేబ్యాక్ సింగర్ అర్మాన్ మాలిక్ (బుట్ట బొమ్మా...బుట్టబొమ్మా సింగర్) వేడుకలకు హాజరై హోరెతి ్తంచే పాటలతో మ్యూజికల్ నైట్ నిర్వహించనున్నారు. యూనివరి ్సటీ వైస్ చాన్సలర్ మనోజ్ కె.ఆరోరా,స్టూడెంట్స్ అఫైర్స్ డైరెక్టర్ అనిల్ నిగమ్,రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమకుమార్,సీఎల్ఎం డైరెక్టర్ అనూప్ సింగ్ సూర్యవంశీ ఉత్సవ ఏరా ్పట్లను పర్యవేక్షిస్తున్నారు.

# ఉపాధ్యాయుని ఇంటి వద్ద విద్యార్థితో వెట్టిచాకిరి

**జగ్గంపేట, ఏప్రిల్ 21, (ప్రభాతవార్త ): జగ్గంపేట** మండలం జగ్గంపేట పంచాయతీ పరిధిలో ఉన్న సీతానగరం గ్రామంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు విద్యార్థులతో వెట్టి ్ట చాకిరీ చేయించుకుంటున్న సంఘటన వెలుగులోకి వచ్చింది. సీతానగరం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిసు ్తన్న ఆనంద్‌బాబు పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులను కాట్రావులపల్లి గ్రామంలో తన నివాసానికి తీసుకువెళ్లి ఇంటి వద్ద పనులు చేయించు కుంటున్నాడు. విషయం తెల్సుకున్న తల్లిదండ్రులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాఠశాల వద్దకు చేరుకుని ఉపాధ్యాయున్ని నిలదీశారు. దీంతో ఉపాధ్యాయుడు తప్పయ్యింది అంటూ ఒప్పుకున్నాడు. అయినప్పటికీ గ్రామస్థులు ఊరుకోలేదు. వారు అధికారులకు ఫిర్యాదు చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎపిజిఎన్ఎ అధ్యక్షురాలు మంజులాదేవి

# ప్రభుత్వం ఎపిజిఎన్ఎ ఎలక్షన్‌లు జరపాలి

## ఎపిజిఎన్ఎ అధ్యక్షురాలు మంజులాదేవి

**విజయవాడ, ఏప్రియల్ 21, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెంటనే ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ నర్సెస్ ఎలక్షన్లు జరపాలని నర్సెస్ అసోసియేషన్ అధ్యక్షురాలు మంజులాదేవి కోరారు. గవర్నర్‌పేటలో శుక్రవారం ఎపిజిఎన్ఎ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఎపిజిఎన్ఎ అధ్యక్షురాలు మంజులాదేవి మాట్లాడుతూ ప్రభుత్వం నర్సులకు గ్రూప్‌వన్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఎలక్షన్ జరపాలని కమీషనర్‌కి విన్నవించడం జరిగి రెండు నెలలు గడచిన, ఇంతవరకు ఎలక్షన్ నిర్వహించలేదని, తమ సమస్యలను చెప్పాలని అనుకున్న ఎటువంటి అవకాశం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తూ, వెంటనే రెగ్యులర్ నర్సులకు ఎలక్షన్ జరిపించాలన్నారు. ప్రజలందరికి న్యాయం చేస్తున్న జగనన్న నర్సుల సమస్యలను కూడా పట్టించుకోవాలని కోరారు. ఉద్యోగ రీత్యా కరోనా సోకి చాలామంది చనిపోవడమే కాకుండా, కొంతమంది కరోనా సోకినవారు పలు వ్యాధులకు గురయ్యారని అన్నారు. అనంతరం రోజ్‌మేరి మాట్లాడుతూ నర్సులను ప్రభుత్వంతో జరిపే చర్చలలో పాలుపంచుకునే అవకాశమిచ్చి మా సమస్యలు వినిపించే అవకాశం కల్పించాలని కోరారు. స్టాఫ్ నర్సులకు పదోన్నతి కల్పించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ నుండి త్వరగా రిలీజ్ చేసి డిఎమ్ఈ'కి సరెండర్ చేయాలన్నారు. కార్యక్రమంలో హెడ్ నర్సులు ఎల్.రోజ్ కుమారి, లిల్లిగ్రేస్, వై.రాణి, కె.సుమతి, అరుణ, వెంకటలక్ష్మి, స్టాఫ్ నర్సులు దుర్గా, తులసి, అంజలి, అనుషా, కల్పన, హేమ, కళ్యాణి, వనిత, షబాన పెద్ద ఎత్తున వివిధ జిల్లాల నుండి హెడ్ నర్సులు, స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు సిసి కెమెరాల పాత్ర కీలమైంది - ఎస్పీ వకుల్ జిందాల్

**మార్టూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త** నేరాల నియంత్రణకు, నేర పరిశోధనలకు సిసి కెమెరాల పాత్ర ఎంతో కీలమైందని బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. శుక్రవారం పర్చూరు పోలీస్ స్టేషన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన 32 సిసి కెమెరాలను ఆయన ప్రారంభించారు. పర్చూరు బొమ్మల సెంటర్, వై.జంక్షన్, ఆర్టీసి బస్టాండ్, ఉప్పు టూరు బ్రిడ్జి, జాగర్లమూడి రోడ్డు, నాగులపాలెం తదితర ప్రదేశాలలో



30రోజుల బ్యాక్‌ఆప్ కలిగిన 5 మెగా పిక్సెల్ హెడ్‌డి కా ్యలిటీ ఉన్న32 నైట్ విజన్ సిసి కెమెరాలను దాతలు సహకారంతో ఎస్సై ఎన్.సి.ప్రసాద్ ఏర్పాటు చేశారు. ఈ కెమెరాలను పోలీస్ స్టేషన్‌కు అనుసందానం చేశారు. ఇక నుండి పర్చూరు మండలం పూర్తిగా సిసి కెమెరాల నిఘాలో ఉందన్నారు. అనంతరం సిసి కెమెరాలు అందించిన దాతలను ఎస్పీ వకుల్ జిందాల్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో నేరాలు జరుగుతున్న తీరు. నేరం చేసే విధానాలు పలు విధాలుగా ఉంటున్నాయన్నారు. వాటిని చేధించడం పోలీస్‌శాఖకు సవాల్‌గా మారుతుందన్నారు. నేరాలు జరగకుండా ముందుగానే నియం త్రించాలన్న లేదా నేరం జరిగిన తరువాత నిందితులను గుర్తించేందుకు సిసి కెమెరాలు ఎంతో ఉపయోగపడ తాయ న్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ముఖ్యమైన కూడళ్ళు, రద్దీ ప్రదేశాలలో నేరాల జరగకుండా ఉండాలంటే ఆ ప్రాంతంలో సిసి కెమెరాలు ఎంతో ఉపయోగమన్నారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో సిసి కెమెరాలుఏర్పాటు చేసుకొని పరిశీలించడం ద్వారా ముందస్తుగా నేరాలు జరగకుండా నియం త్రించవచ్చాన్నారు. పర్చూరు మండల కేంద్రం పూర్తిస్థాయిలో సిసి కెమెరాలు నిఘాలో ఉన్నందున నేరస్తులు నేరాలు చేయడానికి భయపడతారని, మహిళలకు, వ్యాపారస్తులకు భద్రత పెరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో బాపట్ల డిఎస్పీ ఎ.శ్రీనివాసరావు, మార్టూరు సి.ఐ షేక్.టి.ఫిరోజ్, ఎస్.బి ఇన్స్‌స్పెక్టర్ ఎ.శ్రీనివాస్, పర్చూరు ఎస్సై ఎన్.సి ప్రసాద్, మార్టూరు ఎస్సై కమలాకర్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, దాతలు పాల్గొన్నారు.

# పరీక్షల కారణంగా రాగిజావకు బదులు చిక్కీలు

**సచివాలయం. ఏప్రిల్ 21. ప్రభాతవార్త.** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలకు ఒంటిపూట బడులు, పరీక్షల నిర్వహణ నేపథ్యంలో స్కూళ్లు ఉదయం 11.15 గంటల వరకు మా త్రమే ఉంటున్న కారణంగా విద్యార్థులకు రాగి జావకు బదులు చిక్కీలు అందించాలని విద్యాశాఖ నిర్ణయించిందని పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ తెలిపారు. ఇళ్లకు వెళ్లే ముందు విద్యా ర్థులకు మధ్యాహ్న భోజనం పెడుతున్న నేపథ్యంలో ప్రత్యేకంగా రాగిజావను అందించే బదులు వారికి చిక్కీ లేని రోజుల్లో కూడా చిక్కీని అందించే నిబంధనను తెచ్చి ప్రతిరోజూ చిక్కీలను ఇవా ్వలని నిర్ణయించినట్లు తెలిపారు. విద్యార్థులు పరీక్షలు రాస్తున ్న నేపథ్యంలో రాగిజావను అందించడం ఆచరణ సాధ్యం కాదు కాబట్టి ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. అంతేకాక పాఠశాల ముగిసే సమయానికి మధ్యాహ్న భోజనం మరియు రాగి జావా రెండు ఒకే సారి తినడం కష్టమన్నారు. అదే విధంగా పరీక్షలు పూర్తయిన తర్వాత విద్యా ర్థులు ఇంటికి తిరిగి వెళ్లడానికి తొందరపడతారని, ఆ సమయంలో ప్యాక్ చేయబడిన చిక్కీని విద్యార్థులు ఇంటికి తీసుకెళ్లే అవకాశం ఉండటం కారణంగా రాగాజావకు బదులు చిక్కీని అందించనున్నామన్నారు. రాగిజావ తక్కువ తీపి ఉందన్న వాదనలు వినిపిస్తున్న నేపథ్యంలో ఆచార్య ఎన్జీ రంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీ, ఫుడ్ క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, పోషకాహార నిపుణులతో విస్తృత చర్చలు జరిపి వారి సలహాల మేరకే ఇప్పుడున్న రాగి పిండి, బెల్లం నిష్పత్తి నిర్ణయించడం జరిగిందని, ఆ తర్వాతే ఈ నిర్ణయానికి వచ్చినట్లు వివరించారు. పాఠశాలల నుండి వచ్చే తదుపరి ఫీడ్ బ్యాక్ ఆధారంగా సవరణలు పరిశీలించడతాయన్నారు. ముందుగా నిర్ణయించిన మేరకు వారంలో మూడు రోజులు రాగిజావను, మూడు రోజులు చిక్కీని ఇస్తుండగా, ఇప్పుడు ఈ విద్యా సంవత్సరం ముగిసే వరకు ప్రతి రోజూ (6 రోజులు) చిక్కీని పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. జగనన్న గోరుముద్దలో బాగంగా ప్రభుత్వం విడుదల చేసిన సర్క్యులర్‌లో పేర్కొన్న విధంగా వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నుండే మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా రాగిజావ పంపిణీ పున: ప్రారంభిస్తామన్నారు. పాఠశాలల్లో ఐఎంఎంఎస్ యాప్ ద్వారా పొందిన డేటా ప్రకారం 21-03-2023 నుండి 18-04-2023 వరకు 97.67 శాతం విద్యా ర్థులు రాగిజావను స్వీకరించినట్లు పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# చిలకలూరిపేటలో ఘనంగా ఇఫ్తార్ విందు: పాల్గొన్న మంత్రి రజనీ

**చిలకలూరిపేట (పల్నాడుజిల్లా), ఏప్రిల్21,ప్రభాతవార్త:** పట్టణంలోని అబ్బాస్ నగర్‌లో శుక్రవారం సాయంత్రం వైసిపి పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, వైసిపి నాయకులు బషీర్ మేస్త్రీల ఆధ ్వర్యంలో జరిగిన ఇఫ్తార్ విందులో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని పాలొ ్గన్నారు. ఈ సందర్భంగా ముస్లిం నాయకులు విడదల రజినిని సత్కరించారు. అనంతరం ముస్లిం పెద్దలు, నాయకులతో కలిసి మంత్రి విడదల రజని ప్రార్దనలో పాల్గొన్నారు. అనంతరం ముస్లిం మైనారిటి నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు ఇఫ్తార్‌లో భోజనం వడ్డించి ప్రారంభించారు.


Ref: C1/573/17, date: 18-04-2023

స్పెషల్ కలెక్టర్ ( భూసేకణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

ఫారం నెం. VI (ఎ)

(2013 వ సంవత్సరం 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 19, సబ్ రూల్ (1) ననుసరించి)

ప్రాథమిక ప్రకటన

ఈ దిగువనుదహరించిన షెడ్యూల్ దాఖలు భూములను ఏలూరు జిల్లా టి. నరసాపురం మండల బండివారిగూడెం గ్రామం నందు ప్రజా ప్రయోజనమునకై అనగా చింతలపూడి ఎత్తిపోతల పథకం కొరకు నిర్మాణము కొరకు భూమి కావలయునని స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, 2013 వ సంవత్సరము, 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారము పొందే హక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) నిబంధనమనుసరించి ఇందుకు సంబంధించిన యావన్మందికి ఇందుములముగా నోటిసు జారీ చేయబడినది.

చింతలపూడి ఎత్తిపోతల పథకంకు సంబంధించి అధ్యయనం చేయబడినది. ఈ భూసేకరణ వలన నిర్వాసితులైన కుటుంబాలు ఏమియు లేవు.

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా వారు పైన పేర్కొనిన చట్టంలో సెక్షన్ -12 క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించి ప్రత్యేక ఉపకలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్-2, ఏలూరు వార్కి, వారి సిబ్బందికి మరియు పనివారలకు ఆ భూముల భూసేకరణ కై పై సెక్షన్ క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించుటకు అధికారము ఇవ్వబడింది.

పై చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి, ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేది నుంచి ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం / ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్ -%××%, ఏలూరు వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ప్రకటనలో తెలిపిన భూమిని ఏ విధమైన అమ్మకం/ కొనుగోలు (క్రయ విక్రయములు ) లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియచేయడమైనది.

పై చట్టంలో సెక్షన్ 15 ననుసరించి భూసేకరణ పై ఏమైనా అభ్యంతరములు/ఆక్షేపణలు ఉన్న యెడల సంబంధించిన వ్యక్తి /వ్యక్తులు ఈ ప్రకటనలు ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది దినములలోగా ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం /ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్ -2, ఏలూరు వారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకొనవచ్చును.

మండలం: టినరసాపురం — షెడ్యూలు — గ్రామం : బండివారిగూడెం

| క్రమ సంఖ్య | సర్వే నెం సబ్ డివిజన్ నెం | భూసేకరణకు సేకరించిన విస్తీర్ణం ఎకరాలు | భూ స్వభావం | యజమాని/పట్టదారుని పేరు లేదా అనుభవదారుని పేరు | దిక్కులు వివరములు | | | | భూమి పై ఉన్న భవనములు లేదా మొక్కలు లేదా ఇతరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | ఉత్తరం | తూర్పు | దక్షిణం | పడమర | |
| 1 | 227/4A2 | 0.23 | గయ్యాలు | మొగుల్లచెర్ల జగదీశ్వర రావు తండ్రి సరవయ్య | 226 | 227/4B | 210 | 227/4A1 | పొగాకు, నిమ్మ మొక్కలు |
| 2 | 248/1B | 0.09 | గయ్యాలు | కస్నేడ్డి విజ్ఞేశ్వరమ్మ భర్త తాతారావు | 250 | 248/2 | 268 | 227/1A | ఖాళీ భూమి |
| 3 | 248/1C | 0.21 | గయ్యాలు | తమ్మిశెట్టి చిరంజి (0.05) | 268 | 248/3 | 343 | 248/1A | మొక్కజొన్న పొగాకు |
| 4 | | | | దాసరి ధర్మారావు తండ్రి సింగరయ్య (0.16) | | | | | |
| 5 | 250/1A2 | 0.17 | గయ్యాలు | దాసరి గంగరాజు తండ్రి సింగరయ్య | 192 | 250/3 | 250/2,5 | 250/1A1 | ఖాళీ భూమి |
| 6 | 250/1A3 | 0.11 | గయ్యాలు | దాసరి గంగాజు తండ్రి సింగరయ్య | 250 | 250/3 | 248 | 250/1A1,2 | ఖాళీ భూమి |
| | మొత్తం | | | 0.81 | | | | | |

సం//- పి.వి. ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.యస్
స్పెషల్ కలెక్టర్, ( భూసేకరణ) (FAC), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

Ref: C1/613/17, date: 18-04-2023

స్పెషల్ కలెక్టర్ ( భూసేకణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

ఫారం నెం. VI (ఎ)

(2013 వ సంవత్సరం 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 19, సబ్ రూల్ (1) ననుసరించి)

ప్రాథమిక ప్రకటన

ఈ దిగువనుదహరించిన షెడ్యూల్ దాఖలు భూములను ఏలూరు జిల్లా చింతలపూడి మండల ఎర్రగుంటపల్లి గ్రామం నందు ప్రజా ప్రయోజనమునకై అనగా చింతలపూడి ఎత్తిపోతల పథకం కొరకు నిర్మాణము కొరకు భూమి కావలయునని స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, 2013 వ సంవత్సరము, 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారము పొందే హక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) నిబంధనమనుసరించి ఇందుకు సంబంధించిన యావన్మందికి ఇందుములముగా నోటిసు జారి చేయుబడినది.

చింతలపూడి ఎత్తిపోతల పథకంకు సంబంధించి అధ్యయనం చేయబడినది. ఈ భూసేకరణ వలన నిర్వాసితులైన కుటుంబాలు ఏమియు లేవు.

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా వారు పైన పేర్కొనిన చట్టంలో సెక్షన్ -12 క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించి ప్రత్యేక ఉపకలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్-2, ఏలూరు వార్కి, వారి సిబ్బందికి మరియు పనివారలకు ఆ భూముల భూసేకరణ కై పై సెక్షన్ క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించుటకు అధికారము ఇవ్వబడింది.

పై చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి, ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేది నుంచి ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం / ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్ -%××%, ఏలూరు వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ప్రకటనలో తెలిపిన భూమిని ఏ విధమైన అమ్మకం/ కొనుగోలు (క్రయ విక్రయములు ) లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియచేయడమైనది.

పై చట్టంలో సెక్షన్ 15 ననుసరించి భూసేకరణ పై ఏమైనా అభ్యంతరములు/ఆక్షేపణలు ఉన్న యెడల సంబంధించిన వ్యక్తి /వ్యక్తులు ఈ ప్రకటనలు ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములలోగా ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం /ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్ -2, ఏలూరు వారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకొనవచ్చును.

మండలం: చింతలపూడి — షెడ్యూలు — గ్రామం : ఎర్రగుంటపల్లి

| క్రమ సంఖ్య | సర్వే నెం సబ్ డివిజన్ నెం | భూసేకరణకు సేకరించిన విస్తీర్ణం ఎకరాలు | భూ స్వభావం | యజమాని/పట్టదారుని పేరు లేదా అనుభవదారుని పేరు | దిక్కులు వివరములు | | | | భూమి పై ఉన్న భవనములు లేదా మొక్కలు లేదా ఇతరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | ఉత్తరం | తూర్పు | దక్షిణం | పడమర | |
| 1 | 402/3A | 0.08 | గయ్యాలు | హసవతు మోహనరావు (0.06) | 402/2A1, 2A2 | 402/7B | 402/2B | 402/2A 2 | వరి |
| | | | గయ్యాలు | మిరియాల సత్యనారాయణ (0.02) | | | | | వరి, బోర్ |
| 2 | 402/3C1 | 0.17 | గయ్యాలు | మిరియాల ఇశ్రాయేలు తండ్రి ఆశీర్వాదం | 402/2B | 402/6C | 402/3C 2 | 401 | మొక్కజొన్న, కొబ్బరి -3 |
| 3 | 402/6A2 | 0.10 | గయ్యాలు | హసవతు మోహన్ రావు | 402/6A1 | 402/4A 2 | 402/2B | 402/7B | ఖాళీ స్థలం |
| 4 | 402/6C | 0.04 | గయ్యాలు | వేగి ప్రమీల రాణి | 402/2B | 402/5D 1, 5D2 | 591 | 402/3C 1, 3C2 | మొక్కజొన్న |
| 5 | 402/7B | 0.06 | గయ్యాలు | హసవతు మోహన్ రావు | 402/7A | 402/6A 2 | 402/2B | 402/3A | వరి, టేకు చెట్లు - 5, కొబ్బరి చెట్లు - 2 |
| 6 | 424/1B1 | 0.11 | గయ్యాలు | పెనబాక దేవి భర్త శ్రీను (0.03) | 424/1A | 424/5C 1 | 424/1B | 398 | జాదు గడ్డి |
| | | | గయ్యాలు | పెనుబాక వెంకన్న (0.08) | | | | | జాదు గడ్డి |
| 7 | 424/4B | 0.06 | గయ్యాలు | కనిగంటి నిర్మల భర్త (లేటు) సాంబ శివరావు | 424/4A | 424/5A | 424/5A | 398 | మొక్కజొన్న |
| 8 | 424/5A | 0.09 | గయ్యాలు | సుంకర శివయ్య తండ్రి తిరుపతాచారి | 424/4B | 424/6A | 424/1A | 398 | మొక్కజొన్న |
| 9 | 424/5C1 | 0.11 | గయ్యాలు | సుంకర శివయ్య తండ్రి తిరుపతాచారి | 424/1A | 424/6C 1 | 424/5C 2 | 424/1B 1 | మొక్కజొన్న |
| 10 | 581/1B1 | 0.04 | గయ్యాలు | కనపర్తి సుగుణమ్మ భర్త వెంకట ముత్యం | 581/1A | 581/3B 1 | 581/1B 2 | 577 | మొక్కజొన్న |
| 11 | 424/6A | 0.05 | గయ్యాలు | సుంకర శివయ్య తండ్రి తిరుపతాచారి | 424/6B | 400 | 424/1A | 424/5A | వరి |
| 12 | 424/6C1 | 0.01 | గయ్యాలు | సుంకర శివయ్య తండ్రి తిరుపతాచారి | 424/1A | 400 | 424/6C 2 | 424/5C 1 | మొక్కజొన్న |
| 13 | 580/3B1 | 0.06 | గయ్యాలు | పెనబాక లక్ష్మి భర్త (లేటు) వెంకటేశ్వరావు | 580/1 | 398 | 580/3B 2 | 582 | మొక్కజొన్న |
| 14 | 581/3B1 | 0.08 | గయ్యాలు | కనపర్తి సుగుణమ్మ భర్త వెంకట ముత్యం | 581/1A | 581/7B 1 | 581/3B 2 | 581/1B 1 | మొక్కజొన్న |
| 15 | 581/4B1 | 0.05 | గయ్యాలు | బొంతు వెంకటేశు తండ్రి వెంకయ్య | 581/1A | 582 | 581/4B 2 | 581/7B 1 | వరి |
| 16 | 581/7B1 | 0.04 | గయ్యాలు | బొంతు వెంకటేశు తండ్రి వెంకయ్య | 581/1A | 581/4B 1 | 581/7B 2 | 581/3B 1 | వరి |
| 17 | 577/2A | 0.28 | గయ్యాలు | మోటకళ్ల మర్తమ్మ (0.16) | 577/1 | 581 | 577/2B | 576 | ఖాళీ భూమి గొయ్య |
| | | | గయ్యాలు | వేలుపు లక్ష్మి భర్త శ్రీనివాసు (0.12) | | | | | మొక్కజొన్న, బోరు |
| 18 | 579/3A2 | 0.57 | గయ్యాలు | తుంపాటి నాగేశ్వరావు (0.10) | 579/3A1 | 579/2A 2 | 579/2B | 578 | మొక్కజొన్న |
| | | | గయ్యాలు | కనపర్తి ముత్యం తండ్రి లక్ష్మయ్య (0.05) | | | | | మొక్కజొన్న |
| | | | గయ్యాలు | పోతురాజు నాగేషు (0.42) | | | | | మొక్కజొన్న |
| 19 | 422 | 0.15 | గయ్యాలు | ఈడి వెంకటేశ్వరావు తండ్రి సాకలమ్మ | 422 | 398 | 422/Part | 580 | మొక్కజొన్న |
| | | మొత్తం | | 2.15 | | | | | |

సం//- పి.వి. ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.యస్
స్పెషల్ కలెక్టర్, ( భూసేకరణ) (FAC), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

# చైనా ఏసియన్ గేమ్స్‌కు భారత్ క్రికెటర్లు నో!




**న్యూఢిల్లీ:** చైనాలోజరిగే ఏసియన్‌గేమ్స్‌కు భారత క్రికెట్ జట్లను పంపించలేమని బిసిసిఐ స్పష్టంచేసింది. మహిళలు, పురుషుల టీమ్‌లను కూడా పంపించలేమని, ఫ్యూచర్‌టూర్‌ప్రోగ్రాహాలోభాగంగా కొన్ని కమిట్‌మెంట్స్ ఉన్నందవల్ల ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఈ ఏడాదిసెప్టెంబరు 23నుంచి అక్టోబరు 8వవరకూ చైనాలోని హాంగ్జౌవేదికగా ఏసియన్‌గేమ్స్ జరగనున్నాయి.

గత ఏడాది బర్మింగ్‌హామ్ కామన్‌వెల్త్‌గేమ్స్‌కు బిసిసిఐ మహిళల క్రికెట్‌జట్టును పంపిన సంగతి తెలిసిందే. ఫైనల్‌లో ఆస్ట్రేలియా చేతిలో ఓడిన హర్మన్‌సేన సిల్వర్‌మెడల్ గెలిచింది. కామెన్వెల్త్‌లాగే ఏసియన్ గేమ్స్‌లోనూ ఈ సారి క్రికెట్‌ను ప్రవేశపెట్టారు. భారత ఏసియన్‌గేమ్స్ చీఫ్ భూపేందర్ భజ్వామమాట్లాడుతూ చైనాలో జరిగే ఏసియన్ గేమ్స్‌లో అన్నివిభాగాల్లో ఎంట్రీపేర్లు ఇచ్చాం. ఒక్క క్రికెట్‌పేరు ఇవ్వలేదు. క్రికెట్‌జట్లను అక్కడికి పంపించకూడదని బిసిసిఐ నిర్ణయించిందని చెప్పారు. డెడ్‌లైన్‌కు ఒక్కరోజు ముందు మాకు ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్‌నుంచి మెయిల్ వచ్చింది. అప్పటికే బిసిసిఐ పురుషులు, మహిళల క్రికెట్ షెడ్యూలను ప్లాన్‌చేసింది. ఏసియన్‌గేమ్స్ సమయంలో ముఖ్యమైన మ్యాచ్‌లు ఉన్నాయి. అందుకే భారత క్రికెట్‌జట్లను చైనాకు పంపించకూడదని నిర్ణయించినట్లు తెలిపారు. ఎఫ్‌టిపి ప్రకారం టీమిండియా మెన్స్ జట్టు అక్టోబరు నవంబరునెలల్లో స్వదేశంలో వన్డేప్రపంచకప్ ఆడనుంది. అదేసమయంలో మహిళల జట్టు దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్‌లలో సిరీస్‌లు ఆడనుంది.

అయితే ఏసియన్‌గేమ్స్ కూడా అప్పుడే జరుగుతున్నందున వేరేదారిలేక పోటీల్లో తాము పాల్గొనడంలేదని బిసిసిఐ నిర్ణయం తెలిపింది. మహిళల క్రికెట్‌కు ఛాన్స్‌లేకపోయినా పురుషుల క్రికెట్‌లో ఛాన్స్ ఉంది. వన్డేప్రపంచకప్‌కు సీనియర్‌జట్టు ఉన్నందున ఏసియన్‌గేమ్స్‌కు జూనియర్ జట్టును పంపించవచ్చని సిఫారసులు వస్తున్నాయి. 1998లో కౌలాలంపూర్‌లోజరిగిన కామన్వెల్త్ గేమ్స్‌లో భారత పురుషుల జట్టుపాల్గొంది. అదే సమయంలో పాకిస్తాన్‌తో టొరంటోలో మరో టీమిండియా జట్టు వన్డే సిరీస్‌ను ఆడింది. తాజాగా 2021లో భారత సీనియర్‌జట్టు ఇంగ్లండ్‌లో టెస్టుమ్యాచ్ ఆడేందుకు వెళ్లగా శిఖర్‌ధావన్ సారథ్యంలో జూనియర్ జట్టు శ్రీలంకలో వన్డేసిరీస్ ఆడింది. ఇపుడు అదే సిరీస్‌ను చైనా ఏసియన్‌గేమ్స్‌కు వర్తింపచేయాలని చూస్తున్నారు.



# ఒకే టీమ్‌పై వార్నర్ పరుగుల రికార్డ్!

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్ బోణీకొట్టింది. వెటరన్ ప్లేయర్లు ఇషాంత్‌శర్మ, డేవిడ్ వార్నర్ల మెరుపులతో కోల్‌కత్తాపై తొలివిజయం సాధించింది. డేవిడ్ వార్నర్ సైతం ఈసీజన్‌లో నాలుగో అర్ధసెంచరీ నమోదుచేసాడు. తొలి ఐదు మ్యాచ్‌ల్లో నెమ్మదిగా ఆడిన వార్నర్ ఈమ్యాచ్‌లో తనదైనశైలిలో బ్యాటింగ్‌చేసాడు. కోల్‌కత్తా బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. 33 బంతుల్లోనే అర్ధసెంచరీచేసిన డేవిడ్ ఈక్రమంలో 11 ఫోర్లు బాదేసాడు. లోయర్ ఆర్డర్ విఫలం అయినప్పటికీ వార్నర్ అర్ధసెంచరీ సాధించడంతో ఢిల్లీ లక్ష్యాన్ని చేరుకోగలిగింది. గత సీజన్‌లో 432 పరుగులు చేసిన వార్నర్ ఈసీజన్‌లో ఇప్పటికే 285 పరుగులుచేసారు. ఆరెంజ్ క్యాప్‌రేసులో డుప్లెసిస్ 343 పరుగులు వెనుకే వార్నర్ నిలిచాడు. ఈమ్యాచ్‌లో ఢిల్లీని గెలిపించడమే కాకుండా రోహిత్‌శర్మ, శిఖర్‌ధావన్‌లను వెనక్కినెట్టి వార్నర్ మరో రికార్డుసాధించాడు. కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌పై 1075 పరుగులుచేయడంద్వారా ఐపిఎల్‌లో ఓ జట్టుపై అత్యధికపరుగులుచేసిన క్రికెటర్‌గా వార్నర్ నిలిచాడు. ఈక్రమంలో కోల్‌కత్తాపై రోహిత్‌వర్మ 1040 పరుగులు, చెన్నై సూపర్‌కింగ్స్‌పై శిఖర్‌ధావన్ 1029 పరుగులు చేసిన రికార్డులను వార్నర్ బ్రేక్‌చేసాడు. పంజాబ్‌కింగ్స్‌పైనా వార్నర్ 1005కిపైగా రన్స్ చేయడం గమనార్హం. సిఎస్కేపై 985 పరుగులుచేసిన కోహ్లీ ఈజాబితాలో ఐదోస్థానంలో నిలిచాడు.




## ప్లేఆఫ్స్, ఫైనల్స్‌కు బిసిసిఐ షెడ్యూల్

**ముంబయి:** ఉత్కంఠభరితంగా సాగుతున్నఐపిఎల్ 16వ సీజన్‌లో ప్లేఆఫ్స్ ఫైనల్ మ్యాచ్‌లకు సంబంధించిన షెడ్యూలు, వేదికలను భారత క్రికెట్ నియంత్రణ మండలి ఖరారుచేసింది. చెన్నై, అహ్మదాబాద్ మైదానాలు వేదికలుగా ఈ మ్యాచ్‌లు జరుగుతాయని వెల్లడించింది. మే 23వ తేదీన క్వాలిఫయర్ వన్, 24వతేదీ ఎలిమినేటర్‌మ్యాచ్‌లు చెన్నైలోని చిదంబరం స్టేడియం వేదికగా నిర్వహిస్తారు. ఇక మే 26వ తేదీ క్వాలిఫయర్ రెండు, 28వ తేదీ ఫైనల్‌మ్యాచ్ అహ్మదాబాద్‌లోని నరేంద్రమోడీ స్టేడియం వేదికగాజరుగుతాయని బిసిసిఐ కార్యదర్శి జైషా వెల్లడించారు. ఐపిఎల్ 16వ సీజన్ లీగ్ దశలో మొత్తం 70 మ్యాచ్‌లు జరుగుతాయి. మే 21వ తేదీతో లీగ్‌మ్యాచ్‌లు ముగుస్తాయి. తర్వాత ప్లేఆఫ్ మ్యాచ్‌లు ప్రారంభంఅవుతాయి. ప్రస్తుతం ప్లే ఆఫ్స్ రేసు ఆసక్తికరంగాను, ఉత్కంఠ భరితంగాను సాగుతోంది.

## అయ్యర్‌కు శస్త్ర చికిత్స విజయవంతం



**కోల్‌కత్తా:** టీమిండియా మిడిలార్డర్ బ్యాటర్, కెకెఆర్ ఫుల్‌టైమ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ వెన్నుగాయంపై అప్‌డేట్ వచ్చింది. బ్యాక్‌పెయిన్‌తో బాధపడుతున్న అయ్యర్ ఈసీజన్ మిస్సయ్యాడు. లండన్‌లోని ఓవల్ స్టేడియంలోజరిగే ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు కూడా దూరం అయ్యాడు. లండన్‌లో చికిత్స చేయించుకుంటున్న కెకెఆర్ కెప్టెన్ ఐపిఎల్‌కుముందే లండన్‌కువెళ్లిపోయాడు. తాజాగా శస్త్రచికిత్సను కూడా వైద్యులు పూర్తి చేసారు.

ఆసుపత్రి బెడ్‌పైనుంచి థమ్సప్ సిగ్నల్ ఇస్తూ శ్రేయస్ అయ్యర్ లేటెస్ట్ ఫోటోను విడుదలచేసాడు. బ్యాక్ సర్జరీ ముగిసిన తర్వాత కొద్దిసేపు నడిచినట్లు తెలిసింది. నడుస్తుండగా ఎలాంటి ఇబ్బందులు లేవని మునపటిలా పెయిన్‌కూడా లేదని అయ్యర్‌కు సర్జరీ నిర్వహించిన వైద్యులను ప్రస్తావిస్తూ వార్తలు వచ్చాయి. 28 ఏళ్ల ఈ డ్యాషింగ్ బ్యాటర్ మూడు నెలల విరామం తర్వాత పూర్తిస్థాయిలో క్రికెట్‌లో ఎంట్రీ ఇవ్వవచ్చని అంచనావేసింది. మూడునెలల రెస్ట్‌తర్వాత బెంగళూరులోని నేషనల్‌క్రికెట్ అకాడమీలో రీహ్యాబిలి టేషన్ క్యాంప్‌కు హాజరు కావాలి.

తన ఫిట్‌నెస్ నిరూపించుకోవాలిస ఉంటుంది. పూర్తిఫిట్‌నెస్ సాధిస్తే ఈఏడాది అక్టోబరునవంబరు మధ్య జరిగే ఐసిసి ప్రపంచకప్ 2023కోసం జట్టుకు అందుబాటులోకి రాగలడని అంచనా.

## చోరీ జరిగిన ఢిల్లీ కేపిటల్స్ క్రికెట్ కిట్లు రికవరీ

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ సీజన్‌లో ఢిల్లీ కేపిటల్స్ టీమ్‌లోని కొందరుప్లేయర్ల కిట్‌లు చోరీకి గురయ్యాయి. బెంగళూరు మ్యాచ్ అనంతరం తదుపరి మ్యాచ్ కోసం ఢిల్లీకి చేరింది. ప్రయాణంలో ఢిల్లీ జట్టులోని కెప్టెన్ డేవిడ్ వార్నర్, ఆల్‌రౌండర్ మిచెల్‌మార్ష్, యంగ్ బ్యాటర్‌యశ్‌దూల్ బ్యాట్స్ చోరీకి గురయ్యాయి. దీనితో కోల్‌కత్తా మ్యాచ్‌లో పూర్తిస్థాయి కిట్‌లేకుండానే ముగ్గురూ మ్యాచ్ ఆడారు. బెంగళూరునుంచి ఢిల్లీకి ప్లేయర్లు వెళ్లేక్రమంలో వారి లగేజి తరలింపు బాధ్యతని ఓ ప్రైవేటు ఏజెన్సీకి ఢిల్లీ టీమ్‌మేనేజ్‌మెంట్ అప్పగించింది ఆ ఏజెన్సీలో పనిచేసే వ్యక్తులు ముగ్గురు క్రికెటర్ల కిట్‌లోని బ్యాట్‌లను దొంగిలించారు. పోలీసులు తమ దర్యాప్తులో నిందితుల్ని అదుపులోకి తీసుకుని ప్లేయర్లకు వారి బ్యాట్‌లను అందచేసారు. ఈ మేరకు ఆబ్యాట్‌ల ఫోటోని డేవిడ్ వర్నర్ తన ట్విట్టర్‌ఖాతాలో షేర్‌చేసాడు. ఇంకా కొన్ని బ్యాట్‌లు మిస్ అయ్యాయని వార్నర్ వెల్లడించాడు.

## మా విజయాన్ని ఊర్వశి ఖాతాలో వేయడమేంటి?

### ఢిల్లీకేపిటల్స్ విక్టరీపై ఫ్యాన్స్ కామెంట్స్



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 16వ సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్ ఎట్టకేలకు తొలివిజయం సాధించింది. కెకెఆర్‌తో జరిగిన మ్యాచ్లఓ 128 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. ఈ విజయాన్ని కొందరు మాత్రం బాలివుడ్ నటి ఊర్వశి రౌతేలా క్రెడిట్‌లో వేయడం ఆసక్తి కలిగించింది. ఇక ఢిల్లీకేపిటల్స్ కెకెఆర్‌మ్యాచ్‌లో బాలివుడ్ నటి ఊర్వశిరౌతేలా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పసుపు కలర్ మిడ్డీలో వచ్చిన ఆమె తన అందంతోప్రేక్షకులను కట్టిపడేసింది. ఊర్వశిరౌతేలా ఫోటోలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే ఢిల్లీకేపిటల్స్ విజయాన్ని ఆమెతో ముడిపెట్టడం ఏంటని కొందరు ఫ్యాన్స్ మండి పడుతున్నారు.

ఆమే ఏదో మ్యాచ్‌చూడ్డానికి వచ్చింది. అలా అని ఢిల్లీ కేపిటల్స్ విజయానికి రౌతేలా అనడం కరెక్ట్ కాదు. ఇది వినడానికే విడ్డూరంగా ఉంది. ఇంకెంతకాలం ఊర్వశి రౌతేలా జపంచేస్తారు అని కామెంట్ చేసారు.

# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఏప్రిల్ 21:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం ఫ్లాట్‌గా ముగిసాయి. ఐటి, కన్స్యూమర్ గూడ్స్ రంగ షేర్లలో వచ్చిన అమ్మకాలు హరించాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. సెన్సెక్స్ చివరికి 22.71 పాయింట్లు లాభపడి 59,655.95 వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 0.40 పాయింట్ల స్వల్ప లాభాంతో 17,624.05 మార్కెట్లు ముగిసే సమయానికి డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 18 పైసలు పతనమై రూ.82.22 వద్ద నిలిచింది. ఐటిసి, టిసిఎస్, విప్రో, ఏసియన్ పెయింట్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, హెచ్‌డిఎఫ్‌సి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, ఇన్ఫోసిస్, సన్ ఫార్మా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టెక్ మహీంద్రా, మారుతి సుజుకీ, టాటా స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, టాటా మోటార్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎల్‌అండ్‌టి, భారతీ ఎయిర్‌టెల్, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఐటి కంపెనీ హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ 2022-23 నాలుగో త్రైమాసికంలో రూ.3,983 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని ప్రకటించింది. ఆదాయాలు 18శాతం వృద్ధి చెంది రూ.26,606 కోట్లకు చేరాయి. ఈ నేపథ్యంలో కంపెనీ షేరు 1.03 శాతం పెరిగి రూ.1,048.20 వద్ద నిలిచింది. వొడాఫోన్ ఐడియా బోర్డులోకి కుమార మంగళం బిర్లా తిరిగొచ్చిన నేపథ్యంలో కంపెనీ షేర్లు శుక్రవారం పుంజుకున్నాయి. షేరు విలువ 6.61శాతం పెరిగి రూ.6.40వద్ద నిలిచింది. జెన్‌సోల్ ఇంజినీరింగ్‌కు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ రూ.633 కోట్ల రుణాన్ని మంజూరు చేసింది. దీంతో ఈ షేరు 1.76శాతం పుంజుకొని రూ.1,140 వద్ద నిలిచింది. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ షేరు 2.09 శాతం క్షీణించి రూ.156.65 వద్ద నిలిచింది.



## పసిడిపైనే సంపన్నుల పెట్టుబడులు!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 21:** దేశంలోని అత్యంత సంపన్న వర్గం (యుహెచ్‌ఎన్ డబ్ల్యుఐ) 2022లో తమ మొత్తం పెట్టుబడిలో ఆరుశాతం బంగారంపై పెట్టారని ఓ నివేదిక తెలిపింది. చైనా మొదటి స్థానంలో ఆస్ట్రియా లోని అత్యంత సంపన్న వర్గం తమ సంపదలో 8శాతాన్ని బంగారంపై పెట్టారు. ప్రపంచ ఆసియా-పసిఫిక్ ప్రాంతాల సగటు కంటే భారతీయ అధిక సంపన్నులే ఎక్కువగా బంగారం కోసం కేటాయిస్తున్నారు. గతేడాది ప్రపంచంలోని యుహెచ్‌ఎన్‌డబ్ల్యుఐలు బంగారంపై 3శాతం పెట్టుబడి పెట్టగా, ఆసియా-పసిఫిక్ ప్రాంతం సగటు బంగారంపై పెట్టుబడి 4శాతంగా ఉంది. కొన్నేళ్లుగా పసిడి అందిస్తున్న రాబడి కారణంగానే సంపన్నులు బంగారంపై పెట్టుబడులకు ప్రధాన కారనాలలో ఒకటని కూడా ఆ నివేదిక తెలిపింది. 2019-2023 మధ్య ఐదేళ్లలో బంగారం 69శాతం కంటే ఎక్కువ రాబడిని ఇచ్చింది. కరోనా మహమ్మారి, తక్కువ వడ్డీరేట్లు, ప్రపంచంలోని అనేక సెంట్రల్ బ్యాంకులు అనుసరించిన లిక్విడిటీ చర్యల తో పసిడి ధరలు పెరిగిన విషయం విదితమే. ప్రస్తుత అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో స్థిరంగా, ద్రవ్యోల్బ ణాన్ని అధిగమించి రాబడి, రక్షణను అందించే బంగారం లాంటి పెట్టుబడి మార్గాలను ప్రజలు ఎంచుకుంటున్నారని కూడా నివేదిక వెల్లడించింది.



లోని అధిక సంపన్నులు సైతం బంగారంపై 6శాతం పెట్టుబడితో భారత్‌తో పాటు సంయుక్తంగా రెండో స్థానంలో ఉన్నారని ఒక ప్రకటనలో తెలిపింది.

## కియా, హ్యుండాయ్ కార్ల రీకాల్

**వాషింగ్టన్, ఏప్రిల్ 21:** దక్షిణ కొరియాకు చెందిన దిగ్గజ వాహన తయారీ సంస్థలైన కియా, హ్యుండాయ్ కంపెనీల కార్లను అమెరికా దేశంలో రీకాల్ చేసేయాలని ఆ దేశ ఫెడరల్ ప్రభు త్వానికి అభ్యర్థనలు వచ్చాయి. ఎందుకంటే ఆ కార్లను సులువుగా దొంగిలిస్తున్నారని. అమెరికాలోని 17 రాష్ట్రాల అటార్నీ జనరల్‌లు మిలియన్ల కొద్దీ కియా, హ్యుండాయ్ కార్లను రీకాల్ చేయాలని ఫెడరల్ ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. అమెరికా దేశంలో గత దశాబ్దంలో విక్రయించిన కొన్ని కియా, హ్యుం డాయ్ కార్లలో ఇంజిన్ ఇమ్మొ బిలైజర్‌లు లేవు. వీటిని చాలా కార్లలో ప్రామాణిక ఫీచర్‌గా పరిగణిస్తారు. కీ లేకుండా ఇంజిన్‌ను స్టార్ట్ చేయకుండా ఈ ఇంజిన్ ఇమ్మొబిలైజర్‌లు నిరోధిస్తాయి. కేవలం స్క్రూడైవర్, యుఎస్‌బి కేబుల్‌తో కియా, హ్యుండాయ్ కార్లను ఎలా కొట్టేయొచ్చో చూపించే కొన్ని విడియలో సోషల్ మీడియాలో, టిక్‌టాక్‌లో దర్శన మిస్తున్నారు. లాస్ ఏంజిల్స్‌లో కేవలం హ్యుండాయ్, కియా కార్ల దొంగతనాలు 2022లో దాదాపు 85శాతం పెరిగాయి. నగరంలో జరిగిన మొత్తం కార్ల దొంగతనాలలో హ్యుండాయ్, కియా కార్ల దొంగతనాలు 20శాతంగా ఉన్నాయని కాలిఫోర్నియా అటార్నీ జనరల్ కార్యాలయం తెలిపింది. దొంగిలించిన ఈ కార్లు 14 ప్రమాదాలు, ఎనిమిది మరణాలకు కారణమయ్యాయని పేర్కొంటోంది.




# వాణిజ్యం

## ఇపిఎఫ్ఓలో 13.46 లక్షల మంది చేరిక

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 21:** రిటైర్‌మెంట్ ఫండ్ బాడీ ఇపిఎఫ్ఓ ఈ యేడాది ఫిబ్రవరిలో 13.96 లక్షల మంది కొత్త సబ్‌స్క్రైబర్‌లను నమోదు చేసింది. ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ తాత్కా లిక పేరోల్ డేటాలో ఈ మేరకు హైలైట్ చేసిం ది. కొత్త సభ్యుల్లో దాదాపు 7.38 లక్షల మంది తొలిసారిగా ఇపిఎఫ్ఓ పరిధిలోకి వచ్చారని కార్మిక మంత్రిత్వ శాఖ ప్రకటించింది. కొత్తగా చేరిన సభ్యుల్లో అత్యధికంగా 2.17 లక్షల మంది 16-21యేళ్ల వయస్సు గలవారు కాగా, 1.91 లక్షల మంది 22-25 యేళ్ల మధ్య వయ స్కులని కేంద్రం తెలిపింది. ఫిబ్రవరిలో నమో దైన మొత్తం కొత్త సభ్యుల్లో 18-25 సంవత్సరాలున్న వారు 55.37 శాతం మంది ఉండడం విశేషం. అయితే దేశంలోని సంఘటిత రంగం లోకి అడుగిడిన మెజారిటీ సభ్యులు మొదటి సారి ఉద్యోగార్థులు అని పేర్కొంది. దాదాపు 10.15 లక్షల మంది సభ్యులు ఇపిఎఫ్ఓ సభ్యత్వంలో తిరిగి చేరారని, గతేడాదితో పోలిస్తే ఈ సంఖ్య 8.59 శాతం పెరిగిందని కార్మిక శాఖ విడుదల చేసిన డేటా చెబుతోంది. అయితే వీరు గత కంపెనీలో ఫైనల్ సెటిల్ మెంట్ కోసం దరఖాస్తు చేయడానికి బదులు వారి అకౌంట్లను బదిలీ చేసుకున్న వారని పేర్కొంది. లింగం వారీగా చూస్తే నికర మహిళా సభ్యుల నమోదు 2.78 లక్షలు ఉండగా, ఆ నెలలో మొత్తం చేరిన మెంబర్స్‌లో వారి వాటా 19.93 శాతమని వెల్లడించింది.





వ్యవస్థీకృత వర్క్‌ఫోర్స్‌లో మహిళల భాగస్వామ్య ధోరణిని ఈ డేటా సూచిస్తోందని చెప్పింది. తమిళనాడు, ఆంధ్ర ప్రదేశ్, జార్ఖండ్,పశ్చిమ బెంగాల్ మొదలైన రాష్ట్రాల్లో నికర సభ్యుల చేరికలో ట్రెండ్ నెల వారీగా పెరుగుతోంది. నికర సభ్యుల చేరిక విషయానికి వస్తే మొదటి 5 స్థానాల్లో మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక, గుజరాత్, ఢిల్లీ లు ఉన్నాయి. ఇవి కలిసి ఫిబ్రవరిచేరికల్లో 58.62 శాతాన్ని సూచిస్తున్నట్లు తెలుస్తోంది. మహారాష్ట్ర లో అత్యధికంగా 20.90 శాతం కాగా తమిళ నాడు 11.92 శాతంతో రెండో స్థానంలో ఉంది.

## కోకాకోలా భూమి ప్రభుత్వానికి అప్పగింత

**తిరువనంతపురం, ఏప్రిల్ 21:** శీతల పానీయాల తయారీ సంస్థ కోకాకోలా పాలక్కాడ్ జిల్లాలోని ప్లాచిమడలో తన 35 ఎకరాల భూమిని కేరళ ప్రభుత్వానికి తిరిగి ఇవ్వాలని నిర్ణయించింది. ఇందుకోసం కోకాకోలా కంపెనీ చర్చల ప్రక్రియను ప్రారంభించింది. హిందుస్థాన్ కోకాకోలా బెవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ చీఫ్ ఆఫీసర్ జువాన్ పాబ్లో రోడ్రిగ్జ్ ట్రోవాటో, రాష్ట్రానికి ఆస్తి, భవనాన్ని అప్పగించాలనే కంపెనీ నిర్ణయాన్ని తెలియ చేస్తూ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు లేఖ పంపారు. రైతుల నేతృత్వంలోని ప్రతిపాదిత ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ కోసం భూమిని విడుదల చేయడానికి కోకో కోలా కంపెనీ ఇప్పటికే చర్చలు ప్రారంభించింది. విద్యుత్ శాఖ మంత్రి కెఇ కృష్ణంకుట్టి నేతృత్వంలో జరిగిన చర్చల ప్రారంభంలోనే శీతల పానీయాల తయారీదారుడు భూమిని బదలీ చేసేం దుకు అంగీకరించారు. అక్కడి రైతులకు డెమో ఫామ్ ఏర్పాటు చేసేందుకు సాంకేతిక సహకారం అందించడానికి కంపెనీ ముందు కొచ్చింది.




## బులియన్ మార్కెట్ కళకళ



**ముంబై, ఏప్రిల్ 21:** అక్షయ తృతీయ ముందు పసిడి ప్రియులకు షాక్ ఇస్తూ బంగారం ధరలు ఒక్కసారిగా పెరిగాయి. ఇప్పటికే గత రెండు రోజులుగా పెరుగుతున్న బంగారం ధరలు శుక్రవారం కూడా మళ్లీ పెరిగాయి. 22క్యారెట్ల బంగారం పై రూ.200, 24క్యారెట్లు 10గ్రాముల బంగారంపై రూ.220 చొప్పున పెరిగాయి. హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,050, 10గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.61,150గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,200లుగా ఉండగా, 24 క్యారెట్లు రూ.61,250గా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.60,050గా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.61,150గా ఉంది. బెంగళూరులో 10 గ్రాముల 22క్యారెట్ల బంగారంధర రూ.56,00గా ఉండగా, 10గ్రాముల 24క్యారెట్ల బంగారం ధర రూ.16,180గా ఉంది. విజయవాడ, విశాఖపట్నం, కడప, కర్నూలు, చిత్తూరు, గుంటూరు, రాజమండ్రి, కాకినాడలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,050గా ఉండగా, 24 క్యారెట్లు రూ.61,150గా ఉంది. దేశంలోనే బంగారం ధరలు అత్యధికంగా ఉండే తమిళనాడులోని చెన్నై, మధురై, కోయంబత్తూర్, సేలం, ఈరోడ్, తిరుపూర్, తిరునవ్వేలి, తిరుచ్చిలలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,650గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.61,800లుగా కొనసాగుతోంది.

printed and published by Gireesh sanghi, CMD and Managing Editor on behalf of AGA publications Ltd, and printed at plot nos. 56,58. 9thline Ramnagar, ongole, 523001, ph 2312451, . RNI. No. 648/96, Editor: Damerla Sai baba, postal Licence /AP/Vij/GTR/5708-10 *Responsible fro selection of News under PRB Act, Regd:No.H.SD/337/12-14. Air Sircharge Delhi :40 Ps